ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 12.01.2026 || సంపుటి :12 సంచిక : 174 || పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



# ఇరాన్‌లో ఆందోళనలు హింసాత్మకం

తీవ్రరూపం దాల్చిన ప్రజాగ్రహం
నిరసనల్లో ఇప్పటివరకు
వంద మందికిపైగా ప్రజలు మృతి

- అల్లరి మూకలు మొత్తం సమాజాన్నే నాశనం చేసే ప్రయత్నం చేస్తున్నాయి
- నిరసనకారుల వాదనలు వినేందుకు సిద్ధంగా ఉన్నాం
- దేశాధ్యక్షుడు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు
- మాపై అమెరికా దాడిచేస్తే ఆ దేశంతోపాటు ఇజ్రాయెల్ కూడా మా లక్ష్యాలుగా మారతాయి: ఇరాన్

టెహ్రాన్(జనంసాక్షి):ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ఇరాన్‌లో ప్రజాగ్రహం తీవ్రరూపం దాల్చింది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనల్లో ఇప్పటివరకు వంద మందికిపైగా మృతి చెందారు. ఈ క్రమంలోనే దేశాధ్యక్షుడు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అల్లరి మూకలు మొత్తం సమాజాన్నే నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. నిరసనకారుల వాదనలు వినేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు."ప్రజల్లో ఆందోళన నెలకొన్న విషయం వాస్తవమే. మేం వారితో మాట్లాడాలి. వారి సమస్యలను పరిష్కరించడం మా కర్తవ్యం. కానీ, అంతకంటే ముఖ్యమైన పని ఏంటంటే.. అల్లరి మూకలు మొత్తం సమాజాన్ని నాశనం చేయకుండా చూడటమే" అని అధికారిక మీడియా ఇంటర్వ్యూలో పెజెష్కియాన్ తెలిపారు. అంతకుముందు పార్లమెంటు స్పీకర్ ఖలీబఫ్ మాట్లాడుతూ.. ఆందోళనకారులతో అత్యంత కఠినంగా వ్యవహరిస్తామనే విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. మిగతా 2లో..





## పీఎస్ఎల్‌వీ-సీ62కి కౌంట్‌డౌన్ షురూ..

నేడు నింగిలోకి తొమ్మిదో పూర్తిస్థాయి వాణిజ్య ఉపగ్రహం

తిరుపతి(జనంసాక్షి): శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి నేడు ఉదయం 10.17 గంటలకు పీఎస్ఎల్‌వీ సీ-62 రాకెట్ను ఇస్రో ప్రయోగించనుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. మిగతా 2లో..

# రెండువైపుల నుంచీ తవ్వకాలు జరుపుతాం

## ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులకు ఆధునిక పరిజ్ఞానం వినియోగం



- ప్రాజెక్టు పూర్తిచేసి నల్గొండలో ఫ్లోరోసిస్ లేకుండా చేస్తామని ప్రకటన
- భారాస పాలన వల్లే టన్నెల్ ఆలస్యం
- ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగాన్ని పూర్తిచేయడాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది:మంత్రి ఉత్తమ్

ఎస్ఎల్‌బీసీ పూర్తిచేసి నల్గొండలో ఫ్లోరోసిస్ లేకుండా చేస్తాం.ఎస్ఎల్‌బీసీ నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు కొనసాగుతున్నాయి. సొరంగం తవ్వకాలకు ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. భూగర్భ పరిస్థితుల అంచనాకు సపోర్ట్ సిస్టం ఏర్పాటు చేశాం. సొరంగ మార్గం రెండువైపులా తవ్వకాలకు నిధులు మంజూరు చేశాం. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గంగా ఎస్ఎల్‌బీసీకి గుర్తింపు ఉంది. సొరంగ మార్గం పనుల్లో క్షేత్రస్థాయి సిబ్బందికి 25 శాతం అదనపు జీతాలు ఇస్తున్నాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, ఇంజనీర్లతో మంత్రి సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పునఃప్రారంభ పనులు చేపట్టాలని ఆదేశించారు. సొరంగం తవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు మంత్రి తెలిపారు. తొలగించిన టీబీఎం స్థానంలో అత్యాధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు జరపనున్నారు. మిగతా 2లో..

రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకే..

# అరైవ్ అలైవ్

ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి : డీజీపీ బి. శివధర్ రెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టాలను గణనీయంగా తగ్గించాలనే సంకల్పంతో రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 12 వ తేదీన యూసుఫ్‌గూడాలోని ఇండోర్ స్టేడియంలో పాల్గొననున్నారని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రచారం జనవరి 13 నుంచి 24 వరకు, పండుగ సెలవులు మినహా పది రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిం చనున్నట్లు డిజిపి వెల్లడించారు.ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను గణనీయంగా తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డిజిపి తెలిపారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యత ప్రతి తెలంగాణ పౌరుడి మనసు లో బలంగా నాటిపోవాలన్నదే 'అరైవ్ అలైవ్' ఆశయమని చెప్పారు. ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి సీనియర్ అధికారుల నుంచి చివరి స్థాయి పోలీసు సిబ్బంది వరకు అందరూ పూర్తి స్థాయిలో కృషి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.ఈ ప్రచారం ద్వారా ప్రజల్లో ప్రవర్తనా మార్పు తీసుకువచ్చి ప్రమాదాలను తగ్గించడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ మిగతా 2లో..

## జాతరకు ముందే జనసంద్రం

### మేడారంలో పెరిగిన భక్తుల రద్దీ..

- వనదేవతల వద్ద కిక్కిరిసిన భక్తజనం
- సమ్మక్క-సారలమ్మ దర్శనాలకు భారీగా తరలివస్తున్న భక్తులు
- సంక్రాంతి సెలవులు కావడంతో పెరిగిన రద్దీ

ములుగు (జనంసాక్షి):ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు వన దేవతలను దర్శించుకుంటున్నారు. ఈరోజు ఆదివారం కావడం, స్కూళ్లు, కాలేజీలకు సంక్రాంతి సెలవులు రావడంతో రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. మిగతా 2లో..



సినిమాటోగ్రఫీ మంత్రికి తెలియకుండానే

## ధరల పెంపు జీవో

శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిది: హరీశ్‌రావు



హైదరాబాద్(జనంసాక్షి): సినిమా టికెట్ల ధరల పెంపుపై హైకోర్టు మొట్టికాయలు వేసినా సర్కారు తీరు మారలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. థియేటర్లలో కంటే సచివాలయంలోనే సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా నడుస్తోందని వ్యాఖ్యానించారు. సినిమాటోగ్రఫీ మంత్రికి మిగతా 2లో..

వీబీజీ రామ్‌జీ పథకానికి రాష్ట్రాలు

## నిధులిస్తే తప్పేంటి?:

- వికసిత భారత్ మా లక్ష్యం
- భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



హైదరాబాద్(జనంసాక్షి): వికసిత భారత్ తమ లక్ష్యమని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వీబీజీ రామ్‌జీ చట్టంపై ఆదివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొని మాట్లాడారు. వీబీజీ రామ్‌జీ అనేది తమ స్వప్నమని చెప్పారు."దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని మిగతా 2లో..

# మున్సిపాలిటీల్లోనూ సత్తా చాటుతాం

అర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు • ప్రజల జీవన ప్రమాణాలు పెంపునకు ప్రభుత్వం కృషి

- రూ.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా
- పేదలకు అండగా ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ప్రజలు బలోపేతం చేయాలి
- 96 లక్షల కుటుంబాలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా
- 800 మెగా వాట్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం: డిప్యూటీ సీఎం భట్టి

గోదావరిఖని(జనంసాక్షి):ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ సలహాదారు హర్క వేణు గోపాల్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, జే.అరుణ శ్రీ డి. వేణు, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, లతో కలిసి రామగుండంలో పర్యటించి నగరంలో వివిధ డివిజన్ లలో 80 కోట్ల 52 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు, టి.యూ.ఎఫ్.ఐ.డి ద్వారా 88 కోట్ల 90 లక్షల రూపాయలతో చేపట్టనున్న నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ సరఫరా, ఆర్‌డబీ శాఖ ద్వారా చేపట్ట నున్న 6.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు ,494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రామగుండం జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఢిల్లీలో బడ్జెట్ తయారీ సంబంధిత సమావేశం ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే పట్టుబట్టి ఈ కార్యక్రమానికి తనను రప్పించా రని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజా అవసరా లను దృష్టిలో పెట్టుకుని పని మిగతా 2లో..



## సమ్మక్క సారలమ్మ జాతర తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక

12లో..

- ప్రపంచానికి జాతరను పరిచయం చేస్తాం
- జాతర కోసం రూ.260 కోట్లు వెచ్చిస్తున్నాం
- 15కల్లా జాతర పనులు పూర్తి :డిప్యూటీ సీఎం భట్టి

# క్యూబా ఇకపై ఒంటరే..

- ఆ దేశానికి ఇకపై వెనిజులా నుంచి చమురు, డబ్బు ఆగిపోతాయి
- పరిస్థితి చేయి దాటిపోకముందే ఒక ఒప్పందానికి రావాలి : ట్రంప్



వాషింగ్టన్(జనంసాక్షి):క్యూబా లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అనేక సంవత్సరాలుగా ఆ దేశం డబ్బు, చమురు కోసం వెనెజువెలా పై ఆధారపడిందని పేర్కొన్నారు. ఇకపై ఆ దేశానికి ఎలాంటి చమురు గానీ, డబ్బు గానీ వెళ్లవని.. పరిస్థితి చేయి దాటిపోకముందే ఒక ఒప్పందానికి రావాలన్నారు. ఈమేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. మరోవైపు.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో.. క్యూబా అధ్య క్షుడు అవుతారంటూ ఓ నెటిజన్ పెట్టిన ట్వీట్‌పైనా స్పందించారు. ఇది వినడానికి బాగుందన్నా రు."వెనెజు వెలా నుంచి పెద్దమొత్తంలో అందిన చమురు, డబ్బుపై ఆధారపడి క్యూబా అనేక సంవత్సరాలు గడిపింది. దానికి ప్రతిఫలంగా.. ఇద్దరు వెనెజువెలా నియంతలకు భద్రతా సేవలు అందించింది. కానీ.. ఇకపై అలా జర గదు. ఇటీవల మేం నిర్వహించిన దాడిలో అనేక మం ది క్యూబన్ భద్రతాధికారులు చనిపోయారు. వెనెజువె లాకు ఇకపై గూండాలు, దోపిడీదారుల రక్షణ అవ సరం లేదు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యం వారికి అండగా ఉంది. క్యూబాకు చమురు, డబ్బులు కూడా అందవు. పరిస్థితి చేయి దాటిపోకముందే ఆ దేశం ఒక ఒప్పందానికి రావాలి" అని ట్రంప్ స్పష్టం చేశారు.వెనెజువెలా మాజీ అధ్యక్షు డు మదురోను బంధించి తీసుకొచ్చేందుకు అమెరికా చేపట్టిన ఆపరేషన్ సమయంలో క్యూబాకు చెందిన 32 మంది భద్రతాధికారులు మృతి చెందారు మిగతా 9లో..



## ఇలా వచ్చి.. అలా తీసుకెళ్లారు

- అమెరికా శక్తిముందు మేం నిలవలేకపోయాం
- మేం వందల సంఖ్యలో ఉన్నా ఏమీ చేయలేకపోయాం
- వారు కేవలం పదుల సంఖ్యలో వచ్చి మా అధ్యక్షుడికి తీసుకెళ్లిపోయారు
- వారు అత్యాధునిక ఆయుధం ప్రయోగించారు
- దాంతో మేం నిస్సత్తువగా ఉండిపోయాం
- సంచలన విషయాలు వెల్లడించిన మదురో బాడీ గార్డ్

2లో..

మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

# అవతరించబోతున్నాం

ప్రపంచమంతా అనిశ్చితి ఉన్నా భారత్‌లో మాత్రం స్థిరత్వం
వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సు ప్రారంభించిన ప్రధాని మోదీ



అహ్మదాబాద్ (జనంసాక్షి):ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్న సమయంలో భారత్ రాజకీయ స్థిరత్వం, సుస్థిరతతో ఉందన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని అన్నారు. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తుందని వెల్లడించారు. ప్రస్తుత సమయంలో మౌలిక సదుపాయాలతో పాటు, పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న కార్మిక శక్తి అత్యంత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆదివారం గుజరాత్ కచ్‌లో ఏర్పాటు చేసిన వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు."ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పుడు ఉన్న డేటా ప్రకారం భారత ప్రగతిపై ప్రపంచవ్యాప్తంగా ఆశలు పెట్టుకున్నాయని స్పష్టమవుతోంది. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. ద్రవ్యోల్బణం అదుపులో ఉంది. వ్యవసాయ ఉత్పత్తులు కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. పాల ఉత్పత్తిలో మనం ప్రథమ స్థానంలో ఉన్నాం. జనరిక్ మందుల ఉత్పత్తిలో నంబర్ వన్‌గా ఉన్నాం. ప్రపంచంలోనే అత్యధికంగా వ్యాక్సిన్లు ఉత్పత్తి చేస్తున్న దేశం మిగతా 2లో..



## కేరళలోనూ అధికారంలోకి వస్తాం

ఏదో ఓ రోజు అది జరిగి తీరుతుంది:అమిత్ షా

తిరువనంతపురం(జనంసాక్షి):ఏదో ఒక రోజు భాజపాకు చెందిన నేత కేరళకు సీఎం అవుతారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తంచేశారు. భాజపాకు తిరువనంతపురం కీలక మైలురాయని అభివర్ణించారు. ఇటీవల తిరువనంతపురం నగరపాలక ఎన్నికల్లో 50 స్థానాలతో భాజపా విజయభేరి మోగించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అక్కడ ప్రతినిధులను కలిసి.. కేరళ అభివృద్ధికి మిగతా 9లో..

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
12.01.2026

### రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకే

# అరైవ్ అలైవ్

సంస్కృతిని సంస్థాగతంగా నెలకొల్పడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని డిజిపి పేర్కొన్నారు. విద్యార్థులు, యువత, సెలబ్రిటీలు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొ రేట్లు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖలు, న్యాయవ్యవస్థల భాగస్వామ్యంతో తెలంగాణను దేశానికి ఆదర్శ రోడ్డు భద్రతా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ముఖ్యంగా పిల్లియన్ రైడర్లు కూడా హెల్మెట్ పెట్టుకోకపోవడం, ముందు?వెనుక సీట్లలో సీటుబెల్ట్ వినియోగం లేకపోవడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోలు ఓవర్‌లోడింగ్, మీటర్?యూనిఫాం నిబంధనలు ఉల్లంఘించడం, హైబీమ్ లైట్లు, ఎడమవైపు నుంచి ఓవర్‌టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నామని డిజిపి స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో పోలీస్ కమిషనర్ లేదా జిల్లా ఎస్పీ నేతృత్వంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారుల సహకారంతో ఈ ప్రచారం అమలవుతుందని, డివిజన్ స్థాయిలో ఎస్డీపీఓలు, మండల స్థాయిలో సీఐలు, ఎస్సైలు, గ్రామాల్లో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ ట్రాఫిక్ సేఫ్టీ కమిటీల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, యువత, ఎన్‌సీసీ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ యజమానులు తదితరులను ఈ ఉద్యమంలో భాగస్వాములుగా చేస్తామని చెప్పారు. ఈ పది రోజుల ప్రచారంలో డిఫెన్సివ్ డ్రైవింగ్, విద్యార్థులు యువత, గ్రామీణ రోడ్డు భద్రత, మహిళలుకుటుంబ భద్రత, మద్యం సేవించి వాహనం నడపేవారిపై జీరో టాలరెన్స్, సెలబ్రిటీలు మీడియా, కార్పొరేట్ రవాణా రంగం, స్వచ్ఛంద సంస్థలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని డిజిపి తెలియజేశారు. ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని డిజిపి తెలియజేశారు. గ్రామ సభలు, విద్యాసంస్థలు, ఆటోలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్, క్యాబ్ సేవలు, కైట్ ఫెస్టివల్స్, రంగోలీలు, రోడ్ క్యాంపెయిన్లు, బ్లాక్ స్పాట్ల వద్ద ప్రత్యేక చర్యలు, మాల్స్, మార్కెట్లు, రైతు బజార్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, కంపెనీలు, కర్మాగారాలు, మత సంస్థలు, ఎస్ఈఆర్‌పీ, ఎంఈపీఎంఏ గ్రూపులతో కలిసి విస్తృత ప్రచారం చేపడతామని తెలిపారు. ఈ 'అరైవ్ అలైవ్' ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతిగా, పూర్తి స్థాయిలో అమలు చేయాలని పోలీస్ కమిషనర్లను, ఎస్పీలను ఆదేశించినట్లు డిజిపి శ్రీ బి. శివధర్ రెడ్డి వెల్లడించారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టి, తెలంగాణను రోడ్డు భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేయాలని డిజిపి పిలుపునిచ్చారు.

## మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నాం

భారత్ . గత 11 ఏళ్లుగా భారత వృద్ధి గణాంకాలు ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద మొబైల్ డేటా వినియోగదారు భారత్. మన యూపీఐ ప్రపంచంలోనే రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీల్లో మొదటిగా రికార్డ్ సాధించింది. ఇప్పుడు ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ ఉత్పత్తిదారుగా భారత్ నిలిచింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్, మూడో అతిపెద్ద పౌరవిమానయాన మార్కెట్‌గా ఉందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ లక్ష్యాన్ని అందుకోవడంలో సంస్కరణలే కీలక పాత్ర పోషిస్తాయి. అంతర్జాతీయ నిపుణులు, సంస్థలు భారత్? ప్రగతి పథంలో పయనిస్తోందని చెబుతున్నారు. భారత్‌ను ఐఎంఎఫ్ ప్రపంచ వృద్ధికి ఇంజిన్‌గా అభివర్ణించింది. భారత రేటింగ్స్‌ను 18 ఏళ్ల తర్వాత ఎస్అండ్ పీ సవరించింది. ఫిచ్ రేటింగ్స్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని అభినందించింది. మౌలిక సదుపాయాలతో పాటు కార్మిక శక్తి కూడా అవసరం ఉంది." అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ఆత్మనిర్భర్ భారత్ ప్రచారానికి ఊతం ఇవ్వడానికి సౌరాష్ట్ర, కచ్ ప్రాంతం ప్రధాన కేంద్రంగా మారుతున్నాయని మోదీ అన్నారు. భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడంలో సౌరాష్ట్ర, కచ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించే మార్కెట్ ఆధారిత ప్రక్రియ అని అభివర్ణించారు. ఇక్కడి వివిధ పారిశ్రామిక క్లస్టర్లలో, స్క్రూడ్రైవర్ల నుంచి ఆటో విడిభాగాలు, యంత్ర పరికరాలు, లగ్జరీ కార్ లైనర్లు, విమానాల విడిభాగాలు, యుద్ధ విమానాలు, రాకెట్ల వరకు ప్రతిదీ రాజ్‌కోట్‌లో తయారు చేస్తున్నారని మోదీ తెలిపారు. అదేవిధంగా సవాలు ఎంత పెద్దదైనా కృషి, పట్టుదల , నిజాయతీతో ముందుకు సాగితే విజయం అనివార్యమని సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలు మనకు నేర్పుతున్నాయని మోదీ అన్నారు. ఒకప్పుటి తాగునీటి, విద్యుత్ సమస్యలను సౌరాష్ట్ర, కచ్ ప్రజలు తమ కృషితో మార్చుకున్నారని పేర్కొన్నారు. ఈ రెండు ప్రాంతాలు నేడు ఎన్నో అవకాశాలను సృష్టిస్తున్నాయని, అదేవిధంగా భారతదేశ వృద్ధికి అవి ఒక లంగరు ప్రాంతంగా మారాయని అభివర్ణించారు. అదే విధంగా గ్రీన్ డెవలప్‌మెంట్, గ్రీన్ మొబిలిటీ, ఇంధన భద్రతకు సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలు ప్రధాన కేంద్రంగా మారుతున్నాయి. కచ్‌లో 30 గిగావాట్ల సామర్థ్యం గల పునరుత్పాదక ఇంధన పార్క్ నిర్మిస్తున్నారని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన పార్క్ అవుతుందని మోదీ అభిప్రాయపడ్డారు. కచ్, జామ్‌నగర్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రధాన కేంద్రాలుగా మారుతున్నాయని, కచ్‌లో భారీ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నారని మోదీ అన్నారు.

## గత పాలకులు బానిస మనస్తత్వంతో చరిత్రను చెరిపివేయాలని చూశారు

### 1000 ఏళ్ల తర్వాత కూడా సోమనాథ్ ఆలయంపై జెండా ఎగురుతూనే ఉంది: ప్రధాని మోదీ



అహ్మదాబాద్(జనంసాక్షి):సోమనాథ్ ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నించాయని ప్రధాని మోదీ అన్నారు. బానిస మనస్తత్వంతో దాని ప్రాముఖ్యతను విస్మరించారని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సర్దార్ పటేల్ చేసిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకున్నారని విమర్శించారు. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించాలని నిర్ణయించుకున్నప్పుడు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ధ్వజమెత్తారు. మూడు రోజుల గుజరాత్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి) సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. సోమనాథ్‌పై విదేశీ దురాక్రమణదారులు అనేక దండయాత్రలు చేశారని ప్రధాని అన్నారు. ఈ ఆలయం.. ధైర్యం, త్యాగాలు, దృఢసంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వము**
**జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరు కార్యాలయము**
**పీఐయూ డివిజన్,నల్గొండ**

షార్టు టెండరు నోటీసు

Lr.No.D3/Tenders/05/2025-26/DPRENLG Dt:05.01.2026

నల్గొండ జిల్లా నల్గొండ పీఐయూ డివిజన్ నల్గొండ టౌన్‌లో 13 పనులకు దిగువ సంతకందారు టెండర్లు ఆహ్వానిస్తున్నారు. మొత్తం అంచనా విలువ రూ.65లక్షలు. దరఖాస్తు చేయుటకు చివరితేది: 13.01.2026. టెండరు షద్యూల్ జారీ చేయు తేది: 17.01.2026. టెండరు స్వీకరించు మరియు తెరచు తేది: 19.01.2026. మిగతా వివరాలకు డీపీఆర్ఈ పీఐయూ నల్గొండ కార్యాలయము.(జడ్పీపీ కాంప్లెక్స్, రెండో అంతస్తు).మున్సిపల్ కార్యాలయము ఎదురుగా, నల్గొండ టౌన్‌లో సంప్రదించగలరు.

**సం/- జిల్లా పీ.ఆర్.ఇంజినీరు,**
**పి.ఐ.యూ :: నల్గొండ**

DIPR No.13389-PP/CL/ADVT/1/2025-26

# రెండు వైపుల నుంచి తవ్వకాలు జరుపుతాం



మిగిలిన సొరంగ మార్గం 9.8 కిలోమీటర్ల పరిస్థితులపై సమాచారం అందించే ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పూర్తయినట్టు అధికారులు మంత్రికి వివరించారు. భూగర్భ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసే విధంగా సపోర్ట్ సిస్టం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గం ఎస్ఎల్‌బీసీని పూర్తిచేయడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని ఉత్తమ్ వివరించారు. సొరంగ మార్గం పనుల్లో క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి 25శాతం అదనపు జీతాలు ఉంటాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలన వల్లే ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఆలస్యం జరిగిందన్న మంత్రి.. ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ"ను సస్యశ్యామలం చేయడమే కాకుండా, ఫ్లోరోసి స్‌ను శాశ్వతంగా లేకుండా చేస్తామని ప్రకటించారు .ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, ఇంజనీర్లతో మంత్రి సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పునఃప్రారంభ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సొరంగం తవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు తెలిపారు.

## పీఎస్ఎల్‌వీ-సీ62కి కౌంట్‌డౌన్ షురూ..

రాకెట్ ప్రయోగానికి 24 గంటల ముందు ఆదివారం ఉదయం 10.17కు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) రూపొందించిన తొమ్మిదో పూర్తిస్థాయి వాణిజ్య ఉపగ్రహమిది. ఈ ప్రయోగం నేపథ్యంలో ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, శాస్త్రవేత్తలు శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తి ముక్కంటి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయాల్లోనూ పూజలు చేశారు. రాకెట్, ఉపగ్రహ నమూనాలను శ్రీవారి పాదాల వద్ద ఉంచి పూజలు చేయించారు. ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తిరుమలలో మీడియాతో మాట్లాడారు. 'పీఎస్ఎల్‌వీ సీ-62 రాకెట్ ద్వారా ఈఓఎస్-ఎన్1 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపనున్నాం. దేశ రక్షణ రంగానికి ఇది అత్యంత కీలకం. 2026లో ఇస్రో చేపడుతున్న తొలి ప్రయోగమిది. పీఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగాల్లో ఇది 64వది. ఈ మిషన్ ద్వారా 8 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపుతున్నాం. ఇప్పటి వరకు 442 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించామన్నారు

## జాతరకు ముందే జనసంద్రం

అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా నుంచి కూడా భారీగా తరలివచ్చి జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించుకుంటున్నారు. అనంతరం ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివారం నుంచి వరుస సెలవులు రావడంతో భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. రద్దీ కారణంగా సమ్మక్క సారలమ్మ గద్దెల మీదకు భక్తులను పోలీసులు అనుమతించడం లేదు. మేడారంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పర్యటించారు. ఆయనతో పాటు మంత్రులు కొండా సురేఖ, సీతక్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌లు ఈ పర్యటనలో పాల్గొన్నారు. అధికారులతో కలిసి మేడారం జాతర పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మేడారం మహాజాతర తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మహాజాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.



# ఇరాన్‌లో ఆందోళనలు హింసాత్మకం





అరెస్టయిన వారిని శిక్షిస్తామన్నారు. ఇరాన్ కరెన్సీ విలువ పడిపోవడం, జీవన వ్యయాలు పెరగడం వంటి సమస్యలతో రెండు వారాలుగా ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలపై నిషేధం విధించింది. మరోవైపు.. ఇరాన్ స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తోందని, వారికి సాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని ట్రంప్ పోస్టు చేశారు. దీన్ని ఇరాన్ ఖండించింది. ఒకవేళ తమపై అమెరికా దాడి చేస్తే.. ఆ దేశంతోపాటు ఇజ్రాయెల్ తమ లక్ష్యాలుగా మారతాయని హెచ్చరించింది.

**మా దేశంపై అమెరికా దాడిచేస్తే ఆ దేశంతోపాటు ఇజ్రాయెల్‌కు మా లక్ష్యాలుగా మారతాయి: ఇరాన్**

ఇరాన్ లో కొన్ని రోజులుగా జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు చేసిన పోస్టుపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. తమపై అమెరికా దాడి చేస్తే.. ఆ దేశంతో పాటు ఇజ్రాయెల్ తమ లక్ష్యాలుగా మారతాయని హెచ్చరించింది. ఈ పరిణామాల వేళ ఇజ్రాయెల్ ప్రభుత్వం అత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తోంది. ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ దారుణంగా పడిపోవడం, జీవన వ్యయాలు పెరగడం వంటి సమస్యలతో డిసెంబర్ 28 నుంచి ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారు. ఇంటర్నెట్ సేవలపై నిషేధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ట్రంప్.. "ఇంతకుముందు ఎన్నడూ లేనివిధంగా ఇరాన్ స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తోంది. వారికి సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉంది" అని నిరసనకారులకు మద్దతుగా పోస్టు పెట్టి కలకలం రేపారు. తాజా పరిణామాల వేళ ఇరాన్ పార్లమెంట్ సమావేశమైంది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులపై చట్టసభ సభ్యులు చర్చించారు. ఈ క్రమంలోనే ఇరాన్ పార్లమెంట్ స్పీకర్.. అమెరికా, ఇజ్రాయెల్‌కు హెచ్చరికలు చేశారు. సభలో పలువురు సభ్యులు అమెరికాకు వ్యతిరేకంగా, తమ సుప్రీం లీడర్ ఖమేనీకి అనుకూలంగా నినాదాలు చేశారు. మరోవైపు ట్రంప్ పోస్టు నేపథ్యంలో.. ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. ఇరాన్ మద్దతు ఉన్న హమాస్ మిలిటెంట్లు 2023లో ఈ దేశంపై దాడులకు తెగబడ్డారు. అలాగే మరో గ్రూప్ హెజ్‌బొల్లాతోనూ పోరాడిన సంగతి తెలిసిందే.

**ట్రంప్ హింట్‌తో ఇజ్రాయెల్ హైఅలర్ట్..**

ఇరాన్‌లో కొన్ని రోజులుగా జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు చేసిన పోస్టుపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. తమపై అమెరికా దాడి చేస్తే.. ఆ దేశంతో పాటు ఇజ్రాయెల్ తమ లక్ష్యాలుగా మారతాయని హెచ్చరించింది. ఈ పరిణామాల వేళ ఇజ్రాయెల్ ప్రభుత్వం అత్యంత అప్రమత్తతతో వ్యహరిస్తోంది. ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ దారుణంగా పడిపోవడం, జీవన వ్యయాలు పెరగడం వంటి సమస్యలతో డిసెంబర్ 28 నుంచి ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారు. ఇంటర్నెట్ సేవలపై నిషేధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ట్రంప్.. "ఇంతకుముందు ఎన్నడూ లేనివిధంగా ఇరాన్ స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తోంది. వారికి సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉంది" అని నిరసనకారులకు మద్దతుగా పోస్టు పెట్టి కలకలం రేపారు. తాజా పరిణామాల వేళ ఇరాన్ పార్లమెంట్ సమావేశమైంది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులపై చట్టసభ సభ్యులు చర్చించారు. ఈ క్రమంలోనే ఇరాన్ పార్లమెంట్ స్పీకర్.. అమెరికా, ఇజ్రాయెల్‌కు హెచ్చరికలు చేశారు. సభలో పలువురు సభ్యులు అమెరికాకు వ్యతిరేకంగా, తమ సుప్రీం లీడర్ ఖమేనీకి అనుకూలంగా నినాదాలు చేశారు. మరోవైపు ట్రంప్ పోస్టు నేపథ్యంలో.. ఇజ్రాయెల్ అప్రమత్తమైంది.

## ఇలా వచ్చి.. అలా తీసుకెళ్లారు.

కరాకస్(జనంసాక్షి): వెనెజువెలా నాయకుడు నికోలస్ మదురోను అమెరికా నిర్బంధంలోకి తీసుకోవడం ప్రపంచాన్ని నివ్వెరపర్చింది. ఆయన్ను కస్టడీలోకి తీసుకునేందుకు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్ లో యూఎస్ అత్యంత శక్తిమంతమైన ఆయుధాన్ని వాడిందట. అతి తక్కువ సమయంలోనే రక్షణ సిబ్బంది పోరాట సామర్థ్యాన్ని దెబ్బతీసిందని మదురోకు అత్యంత సన్నిహితంగా పనిచేసిన గార్డ్ చెప్పిన వివరాలు ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నాయి."మేం నికోలస్‌కు రక్షణగా విధుల్లో ఉన్నాం. అకస్మాత్తుగా మా రాడార్ వ్యవస్థలు పనిచేయడం ఆగిపోయాయి. ఏం జరిగిందో మాకు అర్థమయ్యేలోపే డ్రోన్ల దండు దూసుకొచ్చింది. మా దగ్గరకు వచ్చేసింది. వాటిపై ఎలా స్పందించాలో అర్థం కాలేదు. తర్వాత 20 మంది సైనికులతో 8 హెలికాప్టర్లు వచ్చాయి. సంఖ్య తక్కువే అయినా.. వెంటనే మొత్తం తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. వారు సాంకేతికంగా ఎంతో ముందున్నారు. ఇంతకుముందు చూడని పోరాట పద్ధతులను ఉపయోగించారు. అమెరికా శక్తి ముందు వెనెజువెలా సైన్యం తేలిపోయింది. మేం వందల సంఖ్యలో ఉన్నా ఉపయోగం లేకపోయింది. ఒకదశలో వారు ఏదో ప్రయోగించారు. దానిని ఎలా వర్ణించాలో తెలియడం లేదు. అది తీవ్రమైన ధ్వని తరంగంలాంటిది. నా తల లోపలినుంచి పేలిపోతున్నట్లు అనిపించింది. మా ముక్కుల నుంచి రక్తం కారడం మొదలైంది. కొందరు వాంతులు చేసుకున్నారు. ఇంకొందరు నేలపై పడిపోయారు. ఆ సోనిక్ ఆయుధం ముందు మేం నిల్చోలేకపోయాం. అగ్రరాజ్యంతో పోరాడగలమని ఎవరైనా అనుకుంటే ఆ సోనిక్ ఆయుధం ముందు మేం నిల్చోలేకపోయాం. అగ్రరాజ్యంతో పోరాడగలమని ఎవరైనా అనుకుంటేఅది భ్రమే అవుతుంది" అని ఆ సెక్యూరిటీ గార్డ్ వెల్లడించిన వివరాలను న్యూయార్క్ పోస్ట్ ప్రచురించింది. గార్డ్ చెప్పిన మాటలను వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ షేర్ చేశారు.కాగా.. గార్డ్ చెప్పినదానిని బట్టి అమెరికా లక్ష్యాలను నిర్వీర్యం చేయడానికి మైక్రోవేవ్స్, లేజర్స్ వంటి వాటిని వాడి ఉండొచ్చని అమెరికా నిఘా విభాగంలో పనిచేసిన అధికారి ఒకరు వెల్లడించారు. అలాంటి వర్షన్లు యూఎస్ సైన్యంలో దశాబ్దాల క్రితంనుంచే ఉన్నాయని పేర్కొన్నారు. వాటిలో కొన్నింటివల్ల రక్తస్రావం, నొప్పి, మంట, నిస్సత్తువ వంటి సమస్యలు ఎదురవుతాయి. 2020లో గల్వాన్ ఘర్షణలో భారత సైనికులపై చైనా మైక్రోవేవ్ వెపన్ వాడిందనే ఆరోపణలు వినిపించాయి. అయితే వాటిని ఆ దేశం తోసిపుచ్చింది.

## సినిమాటోగ్రఫీ మంత్రికి తెలియకుండానే ధరల పెంపు జీవో

తెలియకుండానే ధరల పెంపు జీవో ఇచ్చారని హరీశ్‌రావు విమర్శించారు. శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిదని ఎద్దేవా చేశారు. నచ్చిన వారి సినిమాల టికెట్ల ధరల పెంపునకు అనుమతి ఇస్తారా? అని ప్రశ్నించారు.

# మున్సిపాలిటీల్లోనూ సత్తా చాటుతాం



చేయడం ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన కీలకమైన అంశమని, రాష్ట్ర క్యాబినెట్ లోని మంత్రులందరిపై ఒత్తిడి పెంచుతూ రామగుండం ప్రాంతానికి అవసరమైన పనులు స్థానిక ఎమ్మెల్యే చేయించుకుంటున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. గత పాలకులు పేదలకు వ్యతిరేకంగా పని చేశారని , ప్రజల కష్టాలను చూసి ప్రతిపక్ష నాయకు డిగా ఆ రోజులలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహించి, ఈ ప్రాంత సమస్యలను ఆనాడే గుర్తించడం జరిగిందని అన్నారు. పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరమే 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు. పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసినప్పుడే ప్రభుత్వానికి సంతోషం ఉంటుందని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు ప్రభుత్వం లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతినెల ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు. 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 24 గంటల త్రీ ఫేస్ విద్యుత్తు , 52 లక్షల పైగా నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, 8600 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ ఆర్థిక శక్తిగా తెలంగాణ అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో చేపడతామని అన్నారు. స్థానికంగా రామగుండం ప్రాంత ప్రజలకు థర్మల్ పవర్ ప్రాజెక్ట్ తో భావోద్వేగ సంబంధం ఉందని, ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు కృషి మేరకు రాష్ట్ర క్యాబినెట్ రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ,ఎన్టిపిసి , సింగరేణి, కేశోరాం సిమెంట్స్, ఎరువుల కర్మాగారం వంటి ప్రాజెక్టుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రామగుండం ప్రాంతంలో 10 సంవత్సరాలపాటు ఎటువంటి ప్రాజెక్టులు గత పాలకుల హాయంలో తేలేదని డిప్యూటీ సీఎం విమర్శించారు. సింగరేణి కాలరీస్ సంస్థ కాపాడేందుకు రేర్ ఎర్త్ మేటీరియల్స్ మైనింగ్ లో కూడా భాగస్వామ్యం అయ్యేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. సింగరేణి కార్మికులకు, జెన్ కో, డిస్కంలో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించిందని, అదే రీతిలో రాష్ట్రంలో పనిచేసే ఐదు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కోటి రూపాయల బీమా ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెర వేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకుల హయాంలో పేదల కోసం ఇల్లు నిర్మించ లేదని వారి కోసం మాత్రం పెద్ద పెద్ద భవనాలు కట్టుకున్నారని అన్నారుకలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ 10 నుంచి 15 సంవత్సరాలు పెండింగ్ ఉన్న అంశాలను పరిష్కరించి నేడు 1700 పైగా నిరుపేద కుటుంబాలకు వివిధ పథకాల ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మేడిపల్లి గ్రామంలో దారిద్ర రేఖ దిగివకు ఉన్న 212 నిరుపేద కుటుంబాలకు, జనగామ గ్రామంలో 31 మంది ట్రాన్స్ జెండర్లకు, గోదావరిఖనిలో వరద ప్రభావిత ప్రాంతాలకు చెందిన 129 మంది పేద కుటుంబాలకు, మారేడు పాక గ్రామంలో చాలా కాలంగా పెండింగ్ ఉన్న సింగరేణి భూ సమస్య పరిష్కారం చేసి 162 కుటుంబాలకు, జిఓ 76 పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించి పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేడు పట్టాలు పంపిణీ చేసిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు 2 నెలల లోపు గృహప్రవేశం చేసే విధంగా అవసరమైన డ్రైనేజీ, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. రామగుండం నగర వ్యాప్తంగా 494 మంది నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇళ్ల పట్టాల పంపిణీ మాత్రమే కాకుండా రామగుండం నగర అభివృద్ధి కోసం 169 కోట్ల పైగా నిధులతో చేపట్టిన త్రాగునీటి సరఫరా, సివరేజ్ ప్లాంట్ల నిర్మాణం వంటి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 562 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల పాటు రామగుండం నగరాన్ని అప్పటి పాలకులు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. 800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం గుర్తించి సంస్థ లాభాల్లో వాటా కింద బోనస్ అందించిందని అన్నారు. మేడిపల్లి లో పీపీఏ పద్దతులో విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో వైఎస్ఆర్ 18 వేల నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేశారని, మరో 7 వేల పేదలకు పట్టాల పంపిణీ అవసరం ఉందని అన్నారు. రామగుండం నగరంలో మరో తహసిల్దార్ కార్యాలయం, జూనియర్ కళాశాల భవనం అవసరం ఉందని , వెంటనే మంజూరు చేయాలని కోరారు. ట్రాన్స్ జెండర్ సంక్షేమం కోసం ప్రభుత్వం మొదటి సారి హైదరాబాద్ లో ట్రాఫిక్ పోలీస్ ఉద్యోగం అందించారని, నేడు మన రామగుండం లో మరో 50 మంది ట్రాన్స్ జెండర్ లకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు.రామగుండం జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి మరో 50 కోట్ల మంజూరు చేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. వ్యాపార, వైద్య, పర్యాటక కేంద్రంగా రామగుండం అభివృద్ధి చేస్తామని తెలిపారు. రామగుండం లో దేవాలయాలను పురావస్తు శాఖ ద్వారా 12 కోట్ల అభివృద్ధి చేయాలని కోరారు. నగరంలో నిర్మించిన 700 ఇండ్లకు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, పెండింగ్లో ఉన్న మరో 150 ఇండ్లకు నిదుర మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అంతర్గా లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసామని, అదేవిధంగా ప్రభుత్వం పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు 450 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, డిపిఆర్ తయారీ పనులు వేగవంతం చేయించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, డిసిపి రాంరెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , పిడి హౌసింగ్ రాజేశ్వరరావు,ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీబీజీ రామ్‌జీ పథకానికి రాష్ట్రాలు నిధులిస్తే తప్పేంటి?

మోదీ అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారు. వాటిలో భాగంగానే వీబీజీ రామ్‌జీ పథకాన్ని తీసుకొచ్చారు. అవినీతిని అరికట్టేందుకు పారదర్శకత తీసుకొచ్చేందుకే ఈ కొత్త చట్టం. కానీ, అవినీతి చేసేందుకే కాంగ్రెస్ ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తోంది. భాజపా తీసుకొచ్చే ప్రతి పథకాన్ని వ్యతిరేకించడం రాహుల్ గాంధీకి పరిపాటిగా మారింది. రాష్ట్రాలు భాగస్వామ్యం అయినప్పుడే బాధ్యత పెరుగుతుంది. వీబీజీ రామ్‌జీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇస్తే తప్పేంటి? మోదీకి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతోనే ఈ చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది. గ్రామ గ్రామాన తిరిగి కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి"అని పార్టీ శ్రేణులకు రామ్‌చందర్‌రావు పిలుపునిచ్చారు.

# ప్రపంచానికే తలమానికంగా 'మేడారం జాతర'





- గిరిజన సాంప్రదాయా ఆచారాలకు దిక్సూచిగా నిర్మాణాలు..
- వందల ఏలు నిలిచేలా రాతి కట్టడాలతో శాశ్వత నిర్మాణ పనులు

**ఎస్.ఎస్ తాడ్వాయి, జనవరి 11(జనంసాక్షి) :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా చెప్పుకునేటువంటి తెలంగాణ కుంభమేళ మన సమ్మక్క సారలమ్మల మేడారం జాతర. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 251 కోట్ల రూపాయల నిధులతో ఎంతో ప్రతిష్టాత్మకంగా వందల ఏళు శాశ్వతంగా నిలిచే విధంగా రాతి కట్టడాల నిర్మాణాలతో యావత్ ప్రపంచం తెలంగాణలోని మేడారం వైపు చూసే విధంగా ఆలయ పునరుద్ధరణ పనులను చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. ముందుగా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయానికి హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు వారికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్ , జిల్లా ఫారెస్ట్ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ , ఐటిడిఏ పీఓ చిత్రా మిశ్రా, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా నాయకు యూత్ నాయకులు పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు హరిత హోటల్ ప్రాంగణంలో ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం మీడియాతో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ఆచార సాంప్రదాయాలకు నిలువుటద్దంగా మేడారంలో వందల సంవత్సరాలు నిలిచే విధంగా రాతి శిలలతో నిర్మాణాలను చేపట్టడం జరుగుతుంది అని వారి తెలిపారు. ఈ నెల 18 తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం రానున్నారని అనంతరం అమ్మవార్లను దర్శించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

# పదహారేండ్లకు నోకియా ఫోన్ల డెలివరీ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఓ ఫోన్ షోరూం యజమాని 2010లో పెద్ద మొత్తంలో నోకియా మొబైల్ ఫోన్‌లు ఆర్డర్ చేశాడు. అయితే, డెలివరీ ఆలస్యమైంది. అది మామూలు ఆలస్యం కాదు. ఫోన్లు డెలివరీ అవ్వటానికి ఏకంగా 16 సంవత్సరాలు పట్టింది. 15 ఏళ్ల క్రితం నోకియా ఫోన్లకు విపరీతమైన డిమాండ్ ఉండేది. ఏ కొత్త మోడల్ మార్కెట్‌లోకి వచ్చినా.. ఫోన్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయేవి. కోటీశ్వరుల దగ్గరి నుంచి సాధారణ మధ్య తరగతి వరకు అన్ని వర్గాల్లో నోకియాకు మంచి డిమాండ్ ఉండేది. 2007 నుంచి మెల్ల మెల్లగా నోకియా కంపెనీ పతనం మొదలైంది. యాపిల్, ఆండ్రాయిడ్ ఫోన్ల వాడకం పెరిగిపోయిన తర్వాత నోకియా ఫోన్లకు డిమాండ్ తగ్గిపోయింది. సింబియాన్ ఓఎస్ నుంచి అప్‌డేట్ కాకపోవటం వల్ల నోకియా కంపెనీ పూర్తి స్థాయిలో పతనం అయిపోయింది. భారీ షేర్ లాస్ కారణంగా నొకియా కంపెనీ 2013లో ఫోన్ బిజినెస్‌అబశ్రీశ్రీను మైక్రోసాఫ్ట్ కంపెనీకి అమ్మేసింది. 2010లో పలు దేశాల్లో నోకియా ఫోన్లకు మంచి డిమాండ్ ఉండేది. లిబియాకు చెందిన ఓ ఫోన్ షోరూం యజమాని 2010లో పెద్ద మొత్తంలో నోకియా మొబైల్ ఫోన్లు ఆర్డర్ చేశాడు. అయితే, డెలివరీ ఆలస్యమైంది. అది మామూలు ఆలస్యం కాదు. ఫోన్లు డెలివరీ అవ్వటానికి ఏకంగా 16 సంవత్సరాలు పట్టింది. 2010లో ఆర్డర్ చేస్తే.. 2026లో డెలివరీ అయ్యాయి. ఇంతకీ ఏం జరిగిందంటే.. ట్రిపోలికి చెందిన మొబైల్ ఫోన్ షోరూం యజమాని 2010లో ఫోన్లను ఆర్డర్ పెట్టాడు. ఆ వెంటనే లిబియాలో సివిల్ వార్ మొదలైంది. దీంతో దేశం మొత్తం అతలాకుతలం అయింది. ఈ కారణంగా షిప్‌మెంట్ ఆగిపోయింది. మొబైల్ ఫోన్లు వేర్ హౌస్‌లోనే ఉండిపోయాయి. ప్రస్తుతం దేశంలో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఇలాంటి సమయంలో.. ఆ డెలివరీ కంపెనీ కూడా 16 ఏళ్ల తర్వాత డెలివరీ ప్రాసెస్ మళ్లీ మొదలైంది. రెండు రోజుల క్రితం షోరూం యజమానికి ఫోన్లు డెలివరీ అయ్యాయి. ఆ ఫోన్లను చూసి అతడు షాక్ అయ్యాడు. తన పరిస్థితి తల్చుకుని బాగా నవ్వుకున్నాడు. ప్రస్తుతం ఫోన్లకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో 2010 నాటి టాప్ ఎండ్ నోకియా ఫోన్ మోడల్స్ ఉన్నాయి. వాటిలో ఎక్కువ శాతం ఫ్లిప్ ఫోన్లు కావటం విశేషం. ఆ వీడియోపై స్పందిస్తున్న నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నోకియా ఫోన్లతో ఉన్న చిన్ననాటి అనుభవాలను గుర్తు చేసుకుంటున్నారు.

# గేట్ ఓకే.. ప్రకృతి వనమేదీ?



**బెల్లంపల్లి, జనవరి 11, (జనంసాక్షి) :** పల్లె ప్రకృతి వనం గేట్ ఏర్పాటు చేశారు కానీ పల్లె ప్రకృతి వనమే లేదు. ఇది బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం జంగాల్ పేట గ్రామపంచాయతీ పరిధిలోని ఖర్జీ గ్రామ పల్లె ప్రకృతి వనం దుస్థితి. రోడ్డు ఆనుకొని పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసినప్పటికి చుట్టు కంచె ఏర్పాటు చేయకుండానే కేవలం గేట్ మాత్రమే ఏర్పాటు చేయడంతో ఇక్కడి పల్లె ప్రకృతి వనం విచిత్రంగా కనిపిస్తుంది. ప్రజల సొమ్ము వేలాది రూపాయలు వెచ్చించి అసలుపల్లె ప్రకృతి వనం లేని చోట ఎందుకు గేట్ ఏర్పాటు చేశారో ఏర్పాటు చేసిన సదరు పంచాయతీ అధికారులకే తెలియాలి. రోడ్డు పక్కనే ఉన్న ఈ పల్లె ప్రకృతి వనం దుస్థితి ప్రతి అధికారి చూస్తూ వెళ్లడమే తప్పించి ఎందుకు ఏర్పాటు చేశారో, అక్కడ ప్రకృతి వనం లేదనే అనుకుంటే అన్నేసి రూపాయలు పెట్టి ఎందుకు వృధాగా వదిలేశారో చిక్కువీడని ప్రశ్నగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గేట్ సంగతి తేల్చాలని ప్రజలు కోరుతున్నారు.

# నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన ఉప్పల



**హైదరాబాద్ (జనంసాక్షి) :** బాచుపల్లి డివిజన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ టీం విస్తరించడం జరిగింది. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ చేతుల మీదుగా బాచుపల్లి డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్ సమక్షంలో జరిగిందీ. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్త గారికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి డివిజన్ సభ్యులు సాగర్ రవీందర్ కిరణ్ శ్రవణ్ మహిళా సభ్యురాలు సుష్మ సంధ్య కృష్ణవేణి పాల్గొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ యూత్ మీడియా కమిటీ చైర్మన్ గా లక్ష్మణ్ గుప్తాను నియమించారు. ప్రగతి నగర్ ఇంటర్నేషనల్ వైశ్యా ఫెడరేషన్ అధ్యక్షులుగా అజయ్ కుమార్ నియమించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ యూత్ మీడియా కమిటీ చైర్మన్ గా లక్ష్మణ్ గుప్తా ప్రగతి నగర్ ఇంటర్నేషనల్ వైశ్యా ఫెడరేషన్ అధ్యక్షులుగా అజయ్ కుమార్ బాచుపల్లి డివిజన్ మీడియా కమిటీ చైర్మన్గా కిరణ్, బాచుపల్లి డివిజన్ మహిళ ఉపాధ్యక్షురాలుగా సంధ్య రాణి, జాయింట్ సెక్రటరీగా సుష్మ , ఆర్గనైజింగ్ సెక్రటరీగా స్వాతి, కల్చరల్ కమిటీ చైర్మన్గా కృష్ణవేణి తదితరులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్, సీవీవై ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్త, ఐవీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లోకేష్ గుప్త ,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంభు పాండు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# బండ్రేవు తండా జాతర ప్రారంభం



- అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవ
- ఎస్పీ జానకి షర్మిల
- నిఘా నేత్రాలు ఏర్పాటు

**సారంగాపూర్, జనవరి 11 (జనం సాక్షి) :** ప్రతి సంవత్సరం పొట్యా గ్రామపంచాయతీ పరిధిలోని బండ్రేవు తండాలో నిర్వహించే నాను మహారాజ్ జాతర ఐదు రోజులు ఉత్సాహంగా గిరిజన తండావాసులు జరుపుకుంటారు. సంక్రాంతి సెలవులు ఉండడంతో పట్టణాల్లో చదువుకున్న యువకులు విద్యార్థులు ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల వారు తండోపతండాలుగా వస్తూ చాలా ఆనందంగా గడుపుతారు. కానీ ఈ జాతరలో ఎక్కువగా జూదం, మద్యపానం, బెట్టింగులు, నిర్వహించడంతో 2025 సంవత్సరంలో నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల ఆదేశానుసారం అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సంవత్సరం కూడా ఇలాంటివి పునరావృతం కాకూడదని జాతర నిర్వహించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తండా కమిటీ వారు వీటిని దృష్టిలో ఉంచుకొని జాతర ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

# ఆత్మగౌరవ ప్రతీక వడ్డెర ఓబన్న

- తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్‌సింగ్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** వడ్డెర ఓబన్న గొప్ప వ్యక్తి అని, ఆయన స్వాత్రంత్ర్య పోరాటంలో ఆయనది ఆత్మగౌరవ ప్రతీక అని తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్‌సింగ్ అన్నారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా వడ్డెర ఓబన్న 219వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి జాగృతి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సందర్భంగా రూప్‌సింగ్ మాట్లాడుతూ వడ్డెర ఓబన్న లాంటి గొప్ప వ్యక్తి చరిత్ర మనకు మూడేళ్ల క్రితం ఓ సినిమా ద్వారా తెలిసిందని, స్వాతంత్ర పోరాటంలో వడ్డెరలకు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎంతో గౌరవం తెచ్చిన మహనీయులు ఓబన్న అని అన్నారు. అలాంటి వ్యక్తి గురించి ఎన్నో ఏళ్లుగా తెలియకపోవటాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ సమాజం బాధపడుతోందని, చరిత్రలో ఎన్నో గొప్ప ఘట్టాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలు ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. అగ్రకులాలకే చెందిన చరిత్రకారులు మన వాళ్ల చరిత్రను పుస్తకాలకు ఎక్కించలేదని, ఎంతో మంది గొప్ప నాయకులు మరుగున పడిపోయారని, వారి చరిత్ర తెలియాల్సి ఉందని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ లలో ఉన్న మేధావులు ఆయా వర్గాల్లోని గొప్ప నాయకుల చరిత్రను వెలికితీయాలని, తద్వారానే మన ఐక్యత, ఉనికిని చాటుకోగలమని, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ లు చిన్న కులాలను ఎప్పుడు ఆదరించలేదని అన్నారు. జాగృతి నాయకురాలు కవితమ్మ మాత్రమే కొన్నేళ్లుగా బీసీ, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నారున్నారు. అన్ని కులాల ఆదిమ పురుషులను గౌరవించుకునే అవకాశం కవితమ్మ గారు కల్పిస్తున్నారని, ఆమె ఆధ్వర్యంలో మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి మాట్లాడుతూ ప్రతి వర్గంలో ఉన్న గొప్పవాళ్ల చరిత్రను బయటకు తీసుకురావాల్సిన సందర్భమిది అని, ఎస్సీ, ఎస్టీల్లో ఉన్న మహనీయుల చరిత్ర బయటకు వచ్చిందని, కానీ బీసీల్లో ఉన్న అనేక కులాల్లో త్యాగాలు చేసిన గొప్ప నాయకుల చరిత్ర ఎవరికీ తెలియదని, చరిత్రలో ఏ ఉద్యమం చూసినా సరే ఉరి కొయ్యాల మీది వరకు వెళ్లిన బీసీలు ఉన్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం మొదలయ్యే నాటి వరకు కూడా సర్వాయి పాపన్న చరిత్ర తెలియని పరిస్థితి నెలకొందని, గ్రామ, గ్రామాన ఎంతో మంది గౌడ్స్ ఉన్నప్పటికీ పాపన్న చరిత్ర తెలియలేదని, అందుకే బీసీల్లో ఉన్న మేధావుల్లో ఆయా వర్గాల మేధావుల చరిత్రను బయటకు తేవాలని సూచించారు. వాళ్లందరిపై లోతైన విశ్లేషణ చేసి వారి త్యాగాలను సమాజానికి తెలియజేయాలని అన్నారు.

బీసీ జాగృతి అధ్యక్షుడు ఎత్తరి మారయ్య మాట్లాడుతూ ఓబన్న లాంటి గొప్ప వ్యక్తి చరిత్ర కూడా మనకు తెలియదని, ఇటీవల వచ్చిన ఓ సినిమా చూసే వరకు కూడా ఆయన చరిత్ర మనకు తెలియకపోవటం దురదృష్టకరమని అన్నారు. అప్పట్లోనే ఆయన సైన్యాధిపతిగా ఉండటం విశేషమని, ఆయుధాలు లేని సమయంలో కర్రలతో ఆయుధాలు చేసి దేశాన్ని రక్షించే ప్రయత్నం చేశారని తెలిపారు. ఓబన్న లాంటి ఎంతో మంది గొప్ప వ్యక్తుల చరిత్ర మనకు తెలియాల్సి ఉందన్నారు. వడ్డెర కులబంధువులు, సంచార జాతుల వాళ్లు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని, అదే విధంగా బీసీలకు రాజ్యాధికారం అవకాశాలు కల్పించే వారికి మనం అండగా ఉండాలని, కవిత అండగా ఉంటే...బీసీలకు మంచి అవకాశాలు వస్తాయన్నారు. వడ్డెర కులంలో ఉన్న సంఘాలన్నీ కూడా ఒక్క తాటిపైకి రావాలని కోరారు. కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు వరలక్ష్మి, నాయకులు వీరన్న, వేముల భవాని, ఆనందం, శ్రీకాంత్ గౌడ్, ఎత్తరి గణేష్, వరికుప్పల గంగాధర్, గండికోట కుమార్, కొమ్మరాజుల శేఖర్, రూప మహేశ్వరి, శివరాత్రి వెంకటేష్, బొమ్మిశెట్టి శ్రీనివాస్, అల్లపు శ్రీశైలం, శివరాత్రి లక్పతి తదితరులు పాల్గొన్నారు.



# మాశుక్ రబ్బాని ఉరుసు ఉత్సవాలు ప్రారంభం


**హాజరైన మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ ఈస్ట్, జనవరి 11 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అండర్ రైల్వే గేట్ ఉరుసు ప్రాంతంలో ఉన్న సయ్యద్ మాశుకు రబ్బాని 470 ఉరుసు ఉత్సవాలు ఆదివారం అయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో మొదటి రోజు సంఘాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉరుసు దర్గా పీఠాధిపతి నవీద బాబా ఉబేద్ బాబాతోపాటు ముస్లిం పెద్దలు ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. మతసామరస్యానికి ప్రత్యేక గా నిలుస్తున్న ఉరుసు దర్గా ఉత్సవాలకు జిల్లా జిల్లా నలుమూల ల నుండి మూలల నుండే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉత్సవాలకు వేలాదిమంది ఖాజరవుతారు. ఉత్సవాలకు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. ఈ క్రమంలో దర్గా పీఠాధిపతులు నవీద బాబాలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# వలస పక్షుల కిలకిలలు


- కొత్త శోభను సంతరించుకుంటున్న పక్షుల అందాలు
- వందకు పైగా వలస పక్షుల కనువిందు
- ఫిబ్రవరి మాసాంతం వరకు ఆదిలాబాద్ జిల్లాలోనే

**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి): ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇప్పుడు ఎటు చూసినా అందమైన రంగులు కలబోసుకుని ఎన్నో రకాల వలస పక్షుల కిల కిల రావాల సవ్వడుల ఆహ్లాద కోలాహలం కనువిందు చేస్తున్నది. వలస పక్షులపై జనంసాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం..**









శీతాకాలంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అడవుల్లో ప్రస్తుతం ఎక్కడ చూసినా పక్షుల కిల కిల రావాల సవ్వడులు వినిపిస్తూ ప్రకృతి ప్రేమికుల మనసును దోచుకుంటున్నాయి. అడవి దారి గుండా నడిచేటప్పుడు రా రమ్మని పక్షుల కూతలు ఎంతో ఆకట్టుకుంటున్నాయి. అందమైన రంగుల్లో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ మనసును హతుకుంటున్నాయి. సుమారు వందకు పైగా వలస పక్షులు జిల్లా అంతటా అడవుల్లో, చెరువుల్లో, వాగులు, వంకలు, సెలయేళ్ళు, గడ్డి మైదానాల వద్ద ఉదయం, సాయంత్రం వేళ విహరిస్తున్నాయి. వాటిలో ఎక్కువ భాగం సైబీరియన్, దక్షిణాఫ్రికా దేశాల అడవుల నుంచే ఎక్కువగా ఉంటుండడం విశేషం. ఈ పక్షులు ప్రధానంగా అక్టోబర్ మాసంలో జిల్లా అడవులవైపు ఎక్కువగా వస్తుంటాయి. ఫిబ్రవరి మాసంతం వరకు ఇక్కడే ఉండి సంతానోత్పత్తి చేసి తిరిగి వాటి సొంత ప్రదేశానికి వెళ్లిపోతాయి. ప్రతీ సంవత్సరం కొన్ని వేల కిలో మీటర్ల దూరం నుంచి మన జిల్లాకు వలస పక్షులు వస్తూ కనువిందు చేస్తుంటాయి. వాటిలో అరుదుగా కనిపించేవి బార్ హెడెడ్ గూస్, రెడ్ క్రెస్టడ్ పోచార్డ్స్, గద్వాల్, ఇండియన్ పిట్ట, అమూర్ ఫాల్కన్, కాటన్ పిగ్మీస్ స్వామ్ఫెన్స్, గ్రే హెడేఢ్ ఫిష్ ఈగల్, హారియర్, పలు రకాల కింగ్ ఫిషర్ ల తో పాటు వందకు పైగా వివిధ రకాల పక్షి జాతులు నిత్యం మన అడవుల్లో వాటి ఆవాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నాయి. జిల్లాకు ఇతర దేశాల నుంచి వలస వస్తున్న అరుదైన పక్షి జాతులను గుర్తించి వాటిని కాపాడేందుకు తగు చర్యలు చేపట్టినట్లైతే ఇంకా పెద్ద సంఖ్యలో పక్షులు మన జిల్లా వైపు వచ్చే అవకాశం లేక పోలేదు. పక్షులపై అవగాహన లేకపోవడం గమనార్హం.

జిల్లా అడవుల్లో వందలకు పైగా రకాల పక్షి జాతులు ఉన్నాయి. వాటిలో అత్యంత అరుదుగా కనిపించే పక్షి రాజాలు ఉన్నాయి. విచిత్రం ఏంటంటే కేవలం మన పరిసరాల్లో కనిపించే పక్షులు తప్ప అరుదుగా కనిపించే కొన్ని రకాల పక్షి జాతుల గురించి ఇప్పటికీ జిల్లా ప్రజలకు తెలియకుండా పోవడం బాధాకరం. ఇలా మనకు తెలియని ఎన్నో పక్షులు అడవుల్లో విహారిస్తున్నాయి. అయినప్పటికినీ వాటి గురించి తెలుసుకుందామనే ఆలోచన కూడా ఎవరికీ రాకపోవడంతో ఆ పక్షుల ప్రాముఖ్యత బయటి ప్రపంచానికి తెలియకుండా పోతుంది. కానీ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్లు నిత్యం అడవుల్లో తిరుగుతూ అరుదైన పక్షి జాతుల కోసం అన్వేషణ చేపడుతూ వాటి ఫోటోలను బయటి ప్రపంచానికి పరిచయం చేస్తుండడంతో వాటి ఫోటోలను చూసి ప్రకృతి ప్రేమికులు చూస్తూ మంత్రముగ్ధులు అవుతున్నారు కానీ జిల్లాలో ఉన్న పక్షి జాతుల గురించి ప్రతీ ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉంది. ఇందు కోసం అటవీ శాఖ ఆద్వర్యంలో బర్డ్ వాక్ పేరిట కార్యక్రమాలు చేపట్టాలి. అందుకు ప్రతీ సంవత్సరం విద్యార్థులకు ఇంకా ప్రజలకు అడవుల్లో తీసుకెళ్ళి వన్యప్రాణులు, పక్షుల గురించి వివరిస్తూ వాటి ప్రాముఖ్యతను తెలియపరచాలి అప్పుడే అడవుల్లో ఉండే ప్రతీ జీవ రాశుల గురించి ప్రజలకు తెలిసే అవకాశం ఉంటుంది. లేదంటే మన కళ్ల ముందే ఎన్నో అరుదైన పక్షులు మనకు తెలియకుండా అంతరించి పోయే ప్రమాదం ఉంది.

# వంటింటి మసి నుంచి.. చరిత్ర పుటల్లోకి

మానవ చరిత్ర గమనంలో లిఖిత సాహిత్యం ఒక ఎత్తైతే, అందులో అనుభవాల నిప్పుకణికలైన 'జీవిత కథనాలు' మరొక ఎత్తు. కవిత్వం, నవల వంటి కల్పనా ప్రక్రియలు సమాజపు ఆకాంక్షలకు ప్రతీకలుగా నిలిస్తే.. ఆత్మకథలు ఆ సమాజపు వాస్తవిక స్వరూపాన్ని, అగాధాలను, సంఘర్షణలను నిష్కర్షగా బట్టబయలు చేస్తాయి. 'నేను' అనేది కేవలం ఒక వ్యక్తిగత సర్వనామం కాదు, అదొక సామాజిక వర్గపు అస్తిత్వ పతాకం అని ఆధునిక సాహిత్యం చాటిచెప్తోంది. వంటింటి చీకటి కోణాల నుంచి విశ్వవేదికపైకి స్త్రీల గొంతుకలు ప్రయాణించిన తీరును గమనిస్తే... అవి కేవలం వ్యక్తిగత స్మృతులు మాత్రమే కావనీ, సామాజిక పరిణామ క్రమానికి సజీవ సాక్ష్యాలనీ స్పష్టమవుతుంది. భూస్వామ్య వ్యవస్థపై పిడికిలి బిగించిన ఐలమ్మ స్ఫూర్తితో ఏర్పడిన 'వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం' స్త్రీల అక్షర సమరానికి వేదికగా మారింది. ఇటీవల (జనవరి 6, 7) ఈ విశ్వవిద్యాలయం నిర్వహించిన 'మహిళల ఆత్మకథలు, జీవిత చరిత్రలు – సమాలోచనం' అంతర్జాతీయ సదస్సు.. సావిత్రిబాయి పూలే వంటి సంస్కర్తల నుంచి రేవతి వంటి అస్తిత్వవాద స్వరాల వరకు విభిన్న జీవితాలను స్పృశించింది. తద్వారా తెలుగు సాహిత్యంలో నూతన సమాచారాన్ని ఒకే వేదికపై అందించింది. మరుగున పడిన చరిత్రలను వెలికితీయడమే గాక, భవిష్యత్ పరిశోధనలకు ఇది ఒక బలమైన దిక్సూచిగా నిలిచింది.

ఈ సదస్సు కల్పించిన స్ఫూర్తితో, అసలు జీవిత కథనాల నిర్మాణాన్ని, వాటి వెనుక ఉన్న తాత్వికతను అంతర్జాతీయ విమర్శనా ప్రమాణాలతో బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సిడోనీ స్మిత్, జూలియా వాట్సన్ అనే ప్రముఖ విమర్శకులు 'రీడింగ్ ఆటోబయోగ్రఫీ' అనే ఆంగ్ల గ్రంథంలో 'జీవిత కథనాలంటే ఏమిటి? వాటి తాత్వికత ఏమిటి?' అనే విషయాలను సవివరంగా చర్చించారు. సంప్రదాయంగా మనం సాహిత్యాన్ని వర్గీకరించేటప్పుడు ఆత్మకథ వేరు, జీవిత చరిత్ర వేరు అని భావిస్తుంటాం. ఒక వ్యక్తి తన గురించి తాను రాసుకుంటే అది 'ఆత్మకథ' అనీ, వేరొకరు రాస్తే అది 'జీవిత చరిత్ర' అనీ సరళీకరించుకున్నాం. కానీ 'రీడింగ్ ఆటోబయోగ్రఫీ' గ్రంథంలో ఈ రెండు ప్రక్రియలను కలిపి 'లైఫ్ నెరేటివ్స్' అని వ్యవహరించడం ఒక నూతన కోణాన్ని ఆవిష్కరిస్తోంది. తెలుగులో మనం దీనిని 'జీవిత కథనాలు' అని పిలుచుకోవచ్చు. ఎందుకంటే, ఒక ఆత్మకథలో కేవలం రచయిత 'నేను' మాత్రమే ఉండదు. ఆ 'నేను' నిర్మాణం వెనుక ఎందరో 'ఇతరులు' ఉంటారు. సమాజం, చరిత్ర అందులో మమేకమై ఉంటాయి. ఉదాహరణకు, టి.ఎన్. సదాలక్ష్మి 'నేనే బలాన్ని' అని రాసుకున్నప్పుడు, అది కేవలం సదాలక్ష్మి అనే వ్యక్తి కథ కాదు, అది తెలంగాణ దళిత రాజకీయ చరిత్ర. అలాగే ఒకరు వేరొకరి జీవిత చరిత్ర రాస్తున్నప్పుడు, రాసేవారి దృక్కోణం, వారి విశ్లేషణ ఆ రాతలో అంతర్లీనంగా ఉంటాయి. కాబట్టి ఈ రెండింటినీ వేరువేరు అరల్లో చూడటం కంటే, 'జీవితాన్ని అక్షరబద్ధం చేసే ప్రక్రియలు'గా చూడటం మరింత సమంజసం. ఈ విశాల దృక్పథం వల్ల మనం స్త్రీల రచనలను కేవలం వ్యక్తిగత రోదనలుగా కాకుండా, సామాజిక చరిత్రలో అంతర్భాగంగా అర్థం చేసుకోగలుగుతాం.



**స్త్రీలు తమ మౌనాన్ని బద్దలుకొట్టి, తమ గాయాలను రికార్డు చేసినప్పుడే చరిత్రకు పరిపూర్ణత వస్తుంది. ఈ ప్రక్రియలు సమాజాన్ని మరింత సమానంగా మార్చడానికి దోహదపడతాయి. సాంప్రదాయ సాహిత్య చర్చల పరిధిని దాటి, స్త్రీల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని ఆవిష్కరించే ఇటువంటి సదస్సును నిర్వహించడం ద్వారా... ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఒక నూతన ఆలోచనా ధోరణికి బీజం వేసింది.**

తెలుగులో ఆత్మకథ, స్వీయచరిత్ర, జ్ఞాపకాలు వంటి కొన్ని పరిమిత పదాలకు మాత్రమే మనం అలవాటు పడ్డాం. కానీ సిడోనీ స్మిత్, జూలియా వాట్సన్ తమ గ్రంథంలో జీవిత కథనాలకు సంబంధించి ఏకంగా 52 రకాలను గుర్తించారు. మనిషి తనను తాను ఆవిష్కరించుకోవడానికి ఎన్ని భిన్న మార్గాలున్నాయో ఇది తెలియజేస్తుంది. వాటిలో కొన్నింటిని తెలుగు స్త్రీల రచనలకు అన్వయించి చూడవచ్చు. 'అపాలజీ' అంటే కేవలం క్షమాపణ లేఖ కాదు. సోక్రటీస్ వాదనలను వినిపిస్తూ ప్లేటో రాసిన 'అపాలజీ' తరహాలో... తన వాదనను, సిద్ధాంతాన్ని, జీవన విధానాన్ని సమర్థించుకుంటూ రాసే ఆత్మరక్షణ రచన ఇది. మల్లాది సుబ్బమ్మ వంటి హేతువాదుల రచనల్లో ఈ లక్షణం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. వారు తాము ఎందుకు నాస్తికులుగా మారారో, సంప్రదాయాలను ఎందుకు ధిక్కరించారో ఇందులో తర్కబద్ధంగా వివరిస్తారు. 'ఆటోఎథ్నోగ్రఫీ' అంటే ఒక వ్యక్తి తన వ్యక్తిగత అనుభవాలను, తన జాతి లేదా సమూహ సంస్కృతితో ముడిపెట్టి రాసే విధానం. చిందుల ఎల్లమ్మను దీనికి ఉదాహరణగా చూడవచ్చు. ఆమె ఇందులో తన కథను మాత్రమే చెప్పడం లేదు, సంప్రదాయం ముసుగులో జరిగిన ఒక వర్గపు స్త్రీలందరి సామూహిక జీవితాన్ని, ఆచారాలను, వారిపై జరిగిన అణచివేతను రికార్డు చేశారు. 'బిల్డింగ్స్ రోమన్జ' అనేది సాధారణంగా నవలలకు వాడే పదం అయినప్పటికీ, ఆత్మకథలకు కూడా వర్తిస్తుంది. ఒక బాలిక పరిణితి చెందిన స్త్రీగా ఎదిగే క్రమాన్ని, ఆమె వ్యక్తిత్వ వికాసాన్ని ఇది సూచిస్తుంది. తెలుగులో వచ్చిన చాలా స్త్రీల ఆత్మకథలు బాల్య వివాహాల నుంచి విముక్తి పొంది, చదువుకుని, స్వతంత్రంగా ఎదిగే క్రమాన్ని చూపిస్తాయి కాబట్టి, ఇవి ఈ కోవలోకి వస్తాయి. 'స్క్రిప్టోథెరపీ' అంటే జీవితంలో జరిగిన తీవ్రమైన విషాదాల నుంచి, గాయాల నుంచి కోలుకోవడానికి రాయడాన్ని ఒక చికిత్సగా వాడుకోవడం. చాలా మంది స్త్రీలు తమ గృహహింసను లేదా వివక్షను అక్షరాల్లో పెట్టడం ద్వారా ఉపశమనం పొందుతారు. కొండపల్లి కోటేశ్వరమ్మ రాసిన 'నిర్జన వారధి' రచనను ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఈనాడు దళిత, బహుజన స్త్రీల రచనలకు సరిగ్గా సరిపోయే మరొక రకమైన జీవిత కథనం 'టెస్టిమోనియో'. ఈ పదం లాటిన్ అమెరికా సాహిత్య ఉద్యమం నుంచి వచ్చింది. . రచయిత తన గురించి కాకుండా, తనలాంటి పీడిత సమూహాలందరి తరపున 'సాక్ష్యంగా' నిలబడి రాస్తారు. రేవతి రాసిన 'ఒక హిజ్రా ఆత్మకథ' ఒక మంచి ఉదాహరణ. ఈ రచన కేవలం రేవతి కథ కాదు, అది తనలాంటి ఎంతోమంది సామూహిక ఆవేదనకు సాక్ష్యం. 'కన్ఫెషన్ష' అంటే తన అంతరంగిక మథనాన్ని, తప్పులను, కోరికలను ఏమాత్రం దాచుకోకుండా నిష్కర్షగా బయటపెట్టడం. 'ప్రిజన్ నెరేటివ్స్' అంటే జైలు జీవిత అనుభవాలు. స్వాతంత్ర్యోద్యమ కాలంలోనూ, ఎమర్జెన్సీ సమయంలోనూ జైలుకెళ్ళిన స్త్రీల రచనలు ఈ కోవలోకి వస్తాయి. ఇలా 52 రకాల వైవిధ్యభరితమైన పద్ధతుల్లో మనిషి తన జీవితాన్ని అక్షరబద్ధం చేయవచ్చని పాశ్చాత్య విమర్శకులు నిరూపించారు. ఈ వర్గీకరణ ద్వారా మనం తెలుగు ఆత్మకథలను మరింత లోతుగా విశ్లేషించవచ్చు. ఈ ప్రక్రియలు వ్యక్తిగత అనుభవాలను సామాజిక సందర్భంతో ముడిపెట్టి, సాహిత్య విశ్లేషణకు కొత్త మార్గాలను తెరుస్తాయి. తెలుగు సాహిత్యంలో ఇలాంటి వర్గీకరణలు ఇంకా విస్తరించాల్సిన ఆవశ్యకత ఉంది.

ఆత్మకథల ప్రత్యేకత ఇతర ప్రక్రియలతో పోలిస్తే స్పష్టమవుతుంది. సాహిత్యంలో నవల, కథ వంటి కల్పిత ప్రక్రియలకూ... ఆత్మకథ వంటి వాస్తవిక ప్రక్రియలకూ మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం 'సత్యం'. నవలలో రచయితకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. పాత్రలను సృష్టించవచ్చు, చంపవచ్చు, కథను ఎలాగైనా మలుపు తిప్పవచ్చు. అక్కడ పాఠకుడు కోరుకునేది కేవలం నమ్మశక్యత. కానీ ఆత్మకథలో రచయిత వాస్తవాలకు కట్టుబడి ఉండాలి. అందుకే స్మిత్ అన్నట్లు, ఆత్మకథ అనేది 'సత్య ప్రకటన' అంటారు. తెలుగులో స్త్రీల ఆత్మకథలు ఇతర ప్రక్రియల కంటే భిన్నమైనవి, అత్యంత అవసరమైనవి. ఒక పురుష రచయిత స్త్రీ కష్టాలపై ఎంత వివరంగా నవల రాసినా, అందులో ఉండేది పరిశీలన మాత్రమే. కానీ ఒక స్త్రీ తన కష్టాన్ని తానే రాసుకున్నప్పుడు, అందులో ఉండేది స్వానుభవం. ఆ నొప్పి, ఆ వేదన ప్రత్యక్షం. ఉదాహరణకు, గతంలో ముద్దుపళని 'రాధికా సాంత్వనం' రాసినప్పుడు, అది స్త్రీ సహజమైన భావన అని చూడకుండా, పురుష సమాజం (కందుకూరి వీరేశలింగంతో సహా) దానిని తప్పుబట్టింది. ఆనాటి స్త్రీలు తమ భావాలను వ్యక్తం చేయడానికి ఎంత భయపడేవారో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఆత్మకథలు ఆ భయాన్ని ఛేదించే ఆయుధాలు. ఇవి సామాజిక దస్తావేజులు. హేమలతా లవణం 'ఇది నా జీవితం' చదివితే, జోగిని వ్యవస్థ నిర్మూలన కోసం వారు చేసిన పోరాటం, ఆనాటి సామాజిక పరిస్థితులు అవగతమవుతాయి. ఇవి చరిత్ర పుస్తకాల్లో దొరకని వాస్తవాలు. చరిత్ర పుస్తకాలు రాజుల విజయాలను రాస్తే, ఆత్మకథలు సామాన్యుల బతుకులను రాస్తాయి. ఈ రచనలు నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టడం లక్ష్యంగా చేసుకున్నాయి. తరతరాలుగా స్త్రీలకు గొంతు లేదు, వారు కేవలం వినడమే తప్ప, చెప్పడం లేదు. ఆత్మకథ ద్వారా వారు తమ నిశ్శబ్దాన్ని బద్దలు కొడుతున్నారు. కుటుంబంలోని హింసను, కార్యాలయాల్లోని వివక్షను, సమాజంలోని అసమానతలను ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నలు సమాజాన్ని మార్చడానికి దారి తెరుస్తాయి. ఎందుకంటే అవి వ్యక్తిగత అనుభవాల నుంచి ఉద్భవించినవి, ఇతరులకు స్ఫూర్తినిచ్చేవి. ఆత్మకథలపై తరచుగా వచ్చే విమర్శ– 'ఇవి నిజాలు కావు, రచయితలు తమను తాము గొప్పగా చూపించుకోవడానికి రాసుకునే కట్టుకథలు'. ఈ విమర్శను ఎలా చూడాలి? ఇది చాలా క్లిష్టమైన విషయం. దీనిని ఒక 'మానసిక సత్యం'గా చూడాలి. స్మిత్ చెప్పినట్లు, ఒకవేళ రచయిత అబద్ధం చెప్పినా, ఆ అబద్ధం వెనుక ఒక సత్యం దాగి ఉంటుంది. ఉదాహరణకు, ఒక రచయిత్రి తన కుటుంబం చాలా ధనవంతులని రాసుకుంది అనుకుందాం (వాస్తవానికి కాకపోయినా). ఆమె ఎందుకు అలా రాసింది? పేదరికం పట్ల ఆమెకున్న భయం, లేదా సమాజంలో గౌరవం కోరుకునే తపన... ఇది ఆమె మానసిక స్థితిని తెలియజేసే పరమ సత్యం. అలాగే భావోద్వేగ సత్యం, అంటే కోర్టులో సాక్ష్యానికి, ఆత్మకథలో సాక్ష్యానికి తేడా ఉంది. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన రచయిత్రులు తమ ఆత్మకథల్లో వర్ణించిన అవమానాలు అక్షర సత్యాలు కాకపోవచ్చు (కొన్నిసార్లు అతిశయోక్తి ఉండొచ్చు), కానీ ఆ అవమానం వల్ల వారు పొందిన మానసిక క్షోభ మాత్రం ముమ్మాటికీ నిజం. పాఠకుడు పట్టుకోవాల్సింది ఆ భావోద్వేగాన్ని. 'ఉద్దేశపూర్వక మౌనం' అంటే స్త్రీలు కొన్ని విషయాలు (ముఖ్యంగా లైంగికత, కుటుంబ కలహాలు) రాయకపోవడానికి కారణం వారు అబద్ధాలకోరులు కావడం కాదు, సమాజం వారిపై విధించిన ఆంక్షలు. ఆ మౌనాన్ని కూడా మనం చదవగలగాలి. ఆ మౌనం, అనుభవం నిజం. కాబట్టి, ఆత్మకథల్లో సత్యం తక్కువ అని అనడం సమంజసం కాదు. అది చారిత్రక సత్యం కంటే, అనుభవ సత్యం అని గ్రహించాలి. కాల్పనిక సాహిత్యం ఆధారంగా నిర్మించిన చరిత్రతో పోల్చుకున్నప్పుడు జీవిత కథనాలు చరిత్ర నిర్మాణానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ విమర్శలు ఆత్మకథలను మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి. ఎందుకంటే అవి రచయితల మానసిక ప్రపంచాన్ని వెలికితీస్తాయి.

జీవిత కథనాలను చదివే పద్ధతికి ఒక నూతన దృష్టి అవసరం. ఆత్మకథలను కేవలం కాలక్షేప కథలుగా చదివితే అందేది ఉపరితల సమాచారం మాత్రమే. స్మిత్ సూచించిన 'టూల్ కిట్ట' (విశ్లేషణ పరికరాలు) ఆధారంగా వీటిని ఒక బహుముఖమైన దృష్టితో విశ్లేషించుకోవాలి. ప్రధానంగా రచయిత 'కర్తృత్వాన్ని' గమనించాలి. అంటే ఆ వ్యక్తి పరిస్థితుల ప్రవాహంలో కొట్టుకుపోయాడా? లేక మల్లాది సుబ్బమ్మ, జ్యోతిరెడ్డి (ఐనా, నేను ఓడిపోలేదు) వంటి వారిలా ఎదురీది తన జీవితనౌకను తానే నడిపించుకున్నారా? అన్నది ముఖ్యం. ఈ క్రమంలోనే వారి 'అస్తిత్వం'– ఒక స్త్రీగా, తల్లిగా, లేదా నాయకురాలిగా ఎలా రూపాంతరం చెందిందో చూడాలి. అయితే ఈ వ్యక్తిత్వ నిర్మాణం శూన్యంలో జరగదు కాబట్టి, ఆయా 'చారిత్రక సందర్భాలే' వారి గొంతుకను నిర్ణయిస్తాయి. స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి దుర్గాబాయి దేశ్‌ముఖ్ స్వరానికి, తెలంగాణ ఉద్యమ కాలం నాటి స్త్రీల గొంతుకలకు మధ్య ఉన్న వ్యత్యాసం ఈ నేపథ్యం వల్లనే ఏర్పడింది. వీటన్నింటికీ మించి, రచయిత్రి తన గురించి నిజాయితీగా చెబుతున్నాననే 'ఒప్పందాన్ని' పాఠకుడు గౌరవించాలి. విమర్శన కంటే సానుభూతితో ఆ జీవితాన్ని అర్థం చేసుకోవడమే నిజమైన పఠనం. నిజమైన చరిత్ర ఎక్కడో రాజాస్థానాల్లోనో, శిలాశాసనాల్లోనో లేదు, అది స్త్రీల వంటింటి మసిలో, వారి కన్నీటి తడిలో దాగి ఉంది. ఆ తడిని అక్షరబద్ధం చేసేవే ఈ జీవిత కథనాలు. ఇప్పటిదాకా పురుష దృక్కోణంతో రాసిన సామాజిక చరిత్రను, ఈ స్త్రీల జీవిత కథనాల సాక్షిగా తిరగరాయడం అవసరం. సామాన్యుల బతుకు పుస్తకాన్ని తెరవాలి. స్త్రీలు తమ మౌనాన్ని బద్దలుకొట్టి, తమ గాయాలను రికార్డు చేసినప్పుడే చరిత్రకు పరిపూర్ణత వస్తుంది. ఈ ప్రక్రియలు సమాజాన్ని మరింత సమానంగా మార్చడానికి దోహదపడతాయి. ఎందుకంటే అవి దాచిన సత్యాలను బయటపెడతాయి, భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. సాంప్రదాయ సాహిత్య చర్చల పరిధిని దాటి, స్త్రీల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని ఆవిష్కరించే ఇటువంటి సదస్సును నిర్వహించడం ద్వారా... ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఒక నూతన ఆలోచనా ధోరణికి బీజం వేసింది.



ప్రొఫెసర్ వెంకటరామయ్య గంపా
ఢిల్లీ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
venkat@il.du.ac.in
gvramaiah@gmail.com
ఫోన్ : 9958607789

# ప్రశ్నించే యువత అంటే పాలకులకు భయం!?

## జాతీయ యువజన దినోత్సవ ప్రత్యేక వ్యాసం

*భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని ప్రతి సభలో, ప్రతి ప్రసంగంలో పాలకులు ఘనంగా చెబుతారు. కానీ అదే యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడానికి కారణమవుతున్నది ఎవరు? ఇది ఆత్మ పరిశీలనకు అవసరమైన ప్రశ్న- ప్రత్యేకంగా పాలకులకు? ప్రపంచంలోనే అత్యధిక యువజనాభా ఉన్న దేశం మనది. ఇది గొప్ప అవకాశమా? లేక పాలనా వైఫల్యాల వల్ల పెరిగిపోయిన భారమా? అన్నది నేటి పరిస్థితులు స్పష్టంగా చెబుతున్నాయి. యువశక్తి సరైన దిశలో నడిస్తే దేశం ప్రపంచానికి నాయకత్వం వహిస్తుంది. అదే శక్తిని నిర్లక్ష్యంచేస్తే-నిరుద్యోగం, అసంతృప్తి, అస్థిరత రూపంలో తిరుగుబాటు చేస్తోంది.*



### యువతలో లోపాలా? లేక పాలనలో నిర్లక్ష్యమా!

యువతలో లోపాలున్నాయంటూ నీతులు చెప్పడం పాలకులకు అలవాటు.కానీ యువత దారి తప్పడానికి ప్రధాన కారణం–దిశానిర్దేశం లేని పాలనే కదా. డిగ్రీలు చేతిలో పెట్టుకుని ఉద్యోగాల కోసం తిరుగుతున్న లక్షలాది యువత ఎవరి వైఫల్యానికి ప్రతిబింబం? నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెప్పే ప్రభుత్వాలు..ఫలితాలు మాత్రం శూన్యం.క్రమశిక్షణ, అంకితభావం యువతలో ఉండాలంటూ ఉపదేశాలు చేసే పాలకులు–తమ పాలనలో అవే విలువలు ఎందుకు కనిపించవు?.యువతను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే రాజకీయాలు, ఎన్నికల ముందు హామీలతో మభ్యపెట్టే ధోరణి, ఇవన్నీ ప్రజాస్వామ్యానికి పట్టిన చీడలు.

**సంపన్నుల మీద ఉన్న ప్రేమ, యువతపై లేదు!**

స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్న వేళ– నిరుద్యోగం ఎందుకు తగ్గలేదు? పేదరికం ఎందుకు కొనసాగుతోంది! అవినీతి ఎందుకు పెరుగుతోంది? ఈ ప్రశ్నలకు నిజాయితీగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత పాలకుల పైనే ఉంది.ప్రభుత్వాలు మారుతున్నాయి,పార్టీలు మారుతున్నాయి, నినాదాలు మారుతున్నాయి. కానీ యువత జీవితాల్లో మార్పు ఎందుకు రావడం లేదు?,పాలనలో దీర్ఘకాలిక దృష్టి లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. యువత కోసం తీసుకునే నిర్ణయాలు విధానాలుగా కాకుండా ప్రకటనలుగానే మిగిలి పోతున్నాయి.సంపన్నులకు రాయితీలు, కార్పొరేట్లకు ఊరటలు–ఇవి అభివృద్ధిగా చెప్పుకునే పాలకులు, అదే సమయంలో యువతపై పెట్టుబడి పెట్టడంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతుంటే, యువతకు మాత్రం అవకాశాలు ఎందుకు సంకుచితం వుతున్నాయి?.పాలకుల బాధ్యత కాదా..?

### ప్రశ్నించే యువతంటే పాలకులకు భయం?

పాలకులకు కావలసింది ప్రశ్నలు లేని యువత. నినాదాలకు చప్పట్లు కొట్టే యువత. సోషల్ మీడియాలో భావోద్వేగాలకు లోనయ్యేయువత. కానీ దేశానికి కావలసింది. ఆలోచించే యువత, ప్రశ్నించే యువత, బాధ్యతాయుతంగా స్పందించే యువత.నిరుద్యోగం యువత తప్పు కాదు. వ్యవస్థ వైఫల్యం. పోటీ తీవ్రత యువత సృష్టించినది కాదు. పాలన దూరదృష్టి లేకపోవడం వల్ల వచ్చిన ఫలితం. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి యువతకే నీతులు చెప్పడం అన్యాయం.యువత ప్రశ్నించాలి. బడ్జెట్‌లో యువతకు ఎంత? ఉద్యోగాల భర్తీలో ఎందుకు ఆలస్యం?విద్యను వ్యాపారంగా మార్చిన బాధ్యులు ఎవరు? నైపుణ్యాభివృద్ధి పథకాలు ఎందుకు కాగితాలకే పరిమితం? వీటన్నింటికీ పాలన వైఫల్యమే ప్రధాన కారణం.

**కాలమే యువత ఆయుధం..**

పాలన ఎంత నిర్లక్ష్యంగా ఉన్నా యువత చేతుల్లో ఒక గొప్ప ఆయుధం ఉంది,అదే కాలం.కులం, మతం, ప్రాంతం, పార్టీ ఇవన్నీ తాత్కాలిక గుర్తింపులు మాత్రమే. కాలాన్ని సద్వినియోగం చేసుకున్న యువతను ఏ పాలన కూడా ఆపలేరు."ఎవరైనా వచ్చి నన్ను బాగు చేస్తారు" అన్న ఆలోచన యువతను బానిసల్ని చేస్తుంది. "నేనే నా భవిష్యత్తు నిర్మాణకర్తను" అన్న ఆలోచనే యువతను శక్తివంతులను చేస్తుంది. టైమ్ మేనేజ్‌మెంట్ కాదు–సెల్ఫ్ మేనేజ్‌మెంట్ అవసరం. రోజుకు అందరికీ 24 గంటలే. తేడా ఏమిటంటే– ఎవరు వాటిని తమ భవిష్యత్తుకు ఉపయోగించు కుంటున్నారు, ఎవరు వాటిని వృథ చేస్తున్నారు అన్నదే ముఖ్యం.

### వ్యసనాల నుంచి విముక్తి–వ్యవస్థకూ అవసరం

యువతను నాశనం చేస్తున్న వ్యసనాలపై ప్రభుత్వాలు కేవలం హెచ్చరికలకే పరిమితం అవుతున్నాయి.మద్యం ఆదాయంపైనే ఆధారపడే పాలనలకు,యువత ఆరోగ్యం పాలకులకు ముఖ్యం కాదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యసనాలను నియంత్రించాలంటే?కేవలం యువతను నిందించడం కాదు, వ్యవస్థలోని కుళ్ళును శుభ్రం చేయాలి.ఆరోగ్యం కావాలంటే మంచి అలవాట్లపై పెట్టుబడి పెట్టాలి. మెరుగైన జీవితం కావాలంటే ఆలోచనలు, మాటలు, ప్రవర్తనపై నియంత్రణ అవసరం. కానీ అదే సమయంలో–పాలన కూడా బాధ్యత వహించాలి.

**వివేకానందుడి పిలుపు–నేటికీ సజీవమే..**

"యువతే దేశ నిర్మాత" అన్న స్వామి వివేకానందుడి పిలుపు నేటికీ అంతే సజీవం.ఆయన యువతను నిద్ర పొమ్మనలేదు–లేచిప్రశ్నించమన్నారు. భయపడమనలేదు, ధైర్యంగా నిలబడమన్నారు.పాలకులు వస్తారు–పోతారు.కానీ దేశభవిష్యత్తు మాత్రం యువత చేతుల్లోనే ఉంటుంది.ప్రస్తుత పరిస్థితులను శాశ్వతమని భావించకండి."మేమేం చేయలేం" అన్న అపోహను విడిచిపెట్టండి.యువత ఏకమైతే–పాలన మారుతుంది.పాలన మారితే–దేశం మారుతుంది.సిద్ధమైన వారికే విజయం దక్కుతుంది.

విజయీభవ!



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు,
జిల్లా: వరంగల్,
ఫోన్: 9573666650

## నడిగడ్డ అమ్మ వడికి చావేదీ..?

తన గర్భాన్ని పంచి కదూ
తల్లి బిడ్డకు జన్మనిస్తుంది
ఇప్పుడీ కాలంలైతే
ఒకటీ రెండే కాన్పులు..

ఎనకటికి ఆ కాలం ఎన్నో
ప్రతి ప్రసవం యుద్ధంలో
గెలిసొచ్చే వీరత్వమే
ప్రాణమిడ్సి మరోజన్మెత్తుడే..

తేరు మైదాన మెనుక
లుతూఫన్న ఇర్కుఇల్లు
కట్టమీదెందరో కామ్రేడ్లు
లోక శోక వార్తల హరివిల్లు

వేలాదికి నువు అక్కవై
కరువు వలస జిల్ల కెల్లా
ఎండిన గొంతు లెల్లటికీ
దూపదీర్చిన తల్లివి గదా..

తల పగిలి పోయో
చీలిన చేతులతోనో
విరిగిన కాళ్ళతోనో
ఎదలోని గుండుతోనో..

ఇంటి కొచ్చిన తమ్ముల
చావుబతుకుల చెల్లెల
వొడికెత్తుకొని ఓదార్చి
గుండెల దాసుకున్నవు..

పోరు పురిటి నొప్పులు
ఎన్ని దాస్తివో ఆ గుండెల
సాది పోరుకు గుట్టుగా
ప్రేమనింపెన్ని పంపితివో..

నడిగడ్డ చలనాలకు
ప్రాణాలను పోస్తివి
మిణుగుర్ల కుప్పేసి
కొలిమి రాజేస్తివి..

కిరణాల్ని దట్టించి
రణాలకు చేరిస్తివి
నల్లమలను మల్లా
జంగుసైరనన్నిస్తివి

నీ వేలు పట్టినడిచిన
నడకలు పిడుగులైనై
కట్లుకట్టి మాన్పేసిన
గాయాలు గ్రేనేడ్లైనై..

ఆకులన్నీ రాలిపడ్డా
చిగుళ్ళు మొల్సిన
మోడులు ముద్దాడగ
పొద్దుపొడుస్తున్న వేళ..

వసంత గానాలకు
వళ్లలిసిన కోకిలలు
రెక్క లల్లార్చుకుంటూ
స్వరాలు విప్పే వేళ..

పావెల్ను జన పోరుకు
సంసిద్ధం చేసి నడిపిన
రష్యన్ పౌరుష గాథల
గోర్కీఅమ్మవై..యోధవై..

నెత్తుటి మడుగులు
చుట్టేసిన సంధివేళా
తరాల తెగువకు గుర్తై
మడమ తిప్పని విల్లువై..

పొలాల దాహం తీర్చే
జలాల సాధన సమరం
రాజిలేనిపోరు రెపరెపవై
ఆర్డీఎస్ విజయాకాంక్షవై..

సామ్రాజ్యవాద అంతానికి
చందమామను చూపిస్తూ
గోరుముద్దలు తినిపిస్తూ
బిడ్డల పోరుకు సిద్ధం చేసి..

చావెరుగని చెలిమె నీవు
అంతం కాని అడవి నీవు
నువ్వెప్పుడూ మాతోనే
ఎల్లప్పుడూ మా లోనే..

ఉద్యమాలకు ప్రాణం పోసే
నడిగడ్డ అమ్మవడికి చావేది!
పుట్టుకే కానీ మరణం లేని
అనంత లక్ష్మక్కకు జోహార్లు!!

డాక్టర్. ఇక్బాల్ పాషా
9440775732

# నేటి యువతకు నిత్య స్ఫూర్తి వివేకానంద

జనవరి 12 వస్తే దేశవ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజనుల దినోత్సవం అనే మాటలు వినిపిస్తాయి. కానీ ఈ సందర్భం కేవలం కార్యక్రమాలు, ఉపన్యాసాలు, ఫోటోలకు పరిమితమవుతున్నాయా? లేక నిజంగా వివేకానంద ఆలోచనలను యువత జీవితంలోకి తీసుకెళ్తున్నామా? అనే ప్రశ్న మన ముందుంది. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్న విశ్వాసాన్ని బలంగా వ్యక్తపరిచిన ఆలోచనావేత్త స్వామి వివేకానంద. ఆయన యువతను కేవలం ఉద్యోగ సాధన యంత్రాలుగా చూడలేదు. ఆత్మవిశ్వాసం, ధైర్యం, కార్యదక్షత కలిగిన పౌరులుగా తయారుచేయాలనుకున్నారు. నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం ఎంత ముఖ్యమో ఆయన అప్పుడే గుర్తించారు.

**ఆయన మాటలను పోస్టర్లకు పరిమితం చేయకుండా, జీవితంలో ఆచరించినప్పుడే జాతీయ యువజనుల దినోత్సవానికి నిజమైన అర్థం చేకూరుతుంది. సేవాభావం, సమానత్వం, మత సామరస్యం, మహిళ గౌరవం, వ్యక్తిత్వ వికాసం ఇవే వివేకానంద యువతకు ఇచ్చిన నిజమైన పిలుపు.**

వివేకానంద బోధనల్లో సేవకు ఉన్న స్థానం ప్రత్యేకమైనది. పేదరికం, అజ్ఞానం, అసమానతలే భారతదేశానికి అసలైన శత్రువులని ఆయన భావించారు. దరిద్ర నారాయణ సేవే నిజమైన దైవసేవ అన్న భావనతో సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరాలని కోరుకున్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు యువతలో సేవాభావం పెరిగినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందన్నది ఆయన సందేశం. సమసమాజ నిర్మాణం వివేకానంద కల. కుల, మత, వర్గ భేదాలు దేశాన్ని బలహీనపరుస్తాయని ఆయన హెచ్చరించారు. ప్రతి మనిషిలో దైవత్వం ఉందన్న వేదాంత సత్యం ఆధారంగా సమానత్వ భావనను ప్రచారం చేశారు. నేటి సమాజంలో ఇంకా కొనసాగుతున్న వివక్షలు, అసమానతలు చూస్తే వివేకానంద ఆలోచనలు ఎంత అవసరమో అర్థమవుతుంది. మత సామరస్యం విషయంలో స్వామి వివేకానంద ప్రపంచానికి మార్గదర్శకుడు. 1893లో చికాగో ప్రపంచ మత సభలో ఆయన చేసిన ప్రసంగం ఇప్పటికీ ప్రాసంగికమే. అన్ని మతాల మూల లక్ష్యం మానవత్వమే అన్న ఆయన మాటలు మత ఘర్షణలు పెరుగుతున్న ఈ కాలంలో మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మతం మనిషిని విడగొట్టడానికి కాదు, కలిపేందుకు అన్న భావనను యువత గ్రహించాల్సిన అవసరం ఉంది.



మహిళ ప్రగతిపై వివేకానంద అభిప్రాయాలు నేటి కాలానికి కూడా దిశానిర్దేశం చేస్తాయి. మహిళలను గౌరవించని సమాజం ఎదగదని ఆయన స్పష్టంగా చెప్పారు. మహిళ విద్య, స్వావలంబన, స్వేచ్ఛ లేకుండా దేశాభివృద్ధి అసాధ్యమని ఆయన విశ్వాసం. మహిళలను వెనుకకు నెట్టే ఆలోచనలపై ఆయన బోధనలు ప్రశ్నలు వేస్తున్నాయి. వివేకానంద ఆలోచనలకు మూలం వేదాంత దర్శనం. అద్వైత వేదాంతం ఆధారంగా ఆత్మ ఒకటే అన్న సత్యాన్ని ప్రజలకు చేరువ చేశారు. ప్రతి వ్యక్తిలో అపార శక్తి దాగి ఉందని, దాన్ని గుర్తించి వెలికి తీయడమే నిజమైన ఆధ్యాత్మికత అని ఆయన బోధించారు. ఆత్మవిశ్వాసం లేకుండా వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.

నేటి యువత నిరుద్యోగం, పోటీ, మానసిక ఒత్తిళ్లు వంటి సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితుల్లో వివేకానంద ఆలోచనలు ఒక మార్గదర్శక దీపంలా నిలుస్తాయి. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని, క్రమశిక్షణతో, నిబద్ధతతో ముందుకు సాగితే విజయం సాధ్యమన్న ఆయన సందేశం యువతకు దిశ చూపుతుంది. నేటి యువత పరిస్థితిని పరిశీలిస్తే, చదువు కేవలం ఉద్యోగం కోసం మాత్రమే అన్న భావన పెరుగుతోంది. స్పష్టమైన లక్ష్యం లేకుండా చదవడం, జీవిత విలువలను పక్కన పెట్టడం, సమాజం పట్ల బాధ్యతను మరచిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. ఫలితంగా కొంతమంది యువకులు చెడు అలవాట్లకు బానిసలవుతూ, సమయాన్ని వృథ చేస్తూ, ఆత్మహత్య చేసుకుంటూ, తమ భవిష్యత్తును మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నెట్టుతున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు యువత యొక్క అభిరుచులు తెలుసుకొని వారిని ప్రోత్సహించి, సన్మార్గంలో పెట్టాల్సిన బాధ్యత కూడా ఉంది.

**వివేకానందుని బోధనలను స్ఫూర్తిగా తీసుకుని యువత ఇలా ముందుకు సాగాలి:**

ఆత్మవిశ్వాసంతో స్వయం ఉపాధి: "నీలో దైవం ఉంది" అనే మాటలతో స్కిల్స్ నేర్చుకొని స్టార్టప్‌లు ప్రారంభించాలి. ఉదాహరణకు, AI, రెన్యూవబుల్ ఎనర్జీల్లో ఆవిష్కరణలు చేయాలి. సేవ దృక్పథం : గ్రామీణ ప్రాంతాలలో డిజిటల్ లిటరసీ, ఆరోగ్య సేవలు అందించే స్వచ్ఛంద సంస్థల్లో పాల్గొనాలి. రామకృష్ణ మిషన్ లాంటి సంస్థలు ఇప్పటికే యువతకు మార్గదర్శకులు. దాన్యం, క్రమశిక్షణ: డిజిటల్ డిటాక్స్‌తో మెడిటేషన్ పద్ధతులు అమలు చేసి మానసిక బలాన్ని పెంచుకోవాలి. ఇటీవలి సర్వేల ప్రకారం, భారతదేశంలోని 18–25 సంవత్సరాల యువతలో 65% మంది వివేకానందుని "ధైర్యం, ఆత్మవిశ్వాసం, సేవా మనస్సు" బోధనలను తమ జీవితంలో అమలు చేస్తున్నారని తెలిపారు. స్టార్టప్ సంస్కృతిలో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి కంపెనీల్లో పనిచేసే యువకులు "భయం లేకుండా ముందుకు సాగండి" అనే అతని సందేశాన్ని ప్రతిపాదిస్తున్నారు. అయితే, ఉద్యోగాల కొరత, మానసిక ఒత్తిడి లాంటి సవాళ్ల మధ్య కొందరు ఈ బోధనలను మర్చిపోతున్నారు. ఫలితంగా, స్వయం ఉపార్జనకు బదులు 'ఎదురుచూపు మనస్తత్వం' పెరుగుతోంది. ఈ మార్గంలో యువత సాగితే, భారతదేశం 'వికసిత దేశం' లక్ష్యాన్ని సులభంగా సాధించగలదు. 2047 నాటికి +ఇూలో యువత సహకారంతో 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుంది. స్వచ్ఛ శక్తి, స్పేస్ టెక్నాలజీల్లో ఆవిష్కరణలు, సామాజిక న్యాయం -- ఇవన్నీ వివేకానంద స్ఫూర్తితో సాధ్యమే. ప్రభుత్వం 'వికసిత యువ భారత్' కార్యక్రమాలతో ఈ దిశగా పనిచేస్తోంది. స్వామి వివేకానంద జయంతిని ఒక ఆచారంగా కాకుండా, ఆలోచనగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ఆయన మాటలను పోస్టర్లకు పరిమితం చేయకుండా, జీవితంలో ఆచరించినప్పుడే జాతీయ యువజనుల దినోత్సవానికి నిజమైన అర్థం చేకూరుతుంది. సేవాభావం, సమానత్వం, మత సామరస్యం, మహిళ గౌరవం, వ్యక్తిత్వ వికాసం ఇవే వివేకానంద యువతకు ఇచ్చిన నిజమైన పిలుపు. ఆ పిలుపుకు స్పందించినప్పుడే బలమైన, సమర్థవంతమైన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుంది. నిరంతర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి పాత్రే కీలకం.

స్వామి వివేకానంద మాటల్లో, "ధైర్యంగా ఆలోచించండి ధైర్యంగా మాట్లాడండి ధైర్యంగా కార్యాచరణ చేయండి." "ఒక ఆలోచనను మీ జీవిత లక్ష్యంగా చేసుకోండి." "మనిషిలో దాగి ఉన్న సంపూర్ణతను వెలికి తీయడమే నిజమైన విద్య."జాతీయ యువజన దినోత్సవం ఈ సందేశాన్ని ప్రతి యువకుడిలో చేర్చాలి. మన యువత ఈ బోధనలతో ముందుకు సాగితే, భారతదేశం ప్రపంచ గురువుగా మారుతుంది.



డాక్టర్ కోమల్ల ఇంద్రసేనారెడ్డి
లైబ్రేరియన్ కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్,
వరంగల్, 9849375829

# విదేశాల్లో సైబర్ నేరాలు

- నిందితుల ఖాతాల్లో రూ.547 కోట్ల లావాదేవీలు
- నిరుద్యోగులు,రైతుల ఖాతాల్లోకి సైబర్ సొమ్ములు మళ్లింపు
- 24 మంది నిందితుల్లో 18 మంది అరెస్టు
- ప్రధాన నిందితులంతా కల్లూరు మండల వాసులే
- ఖమ్మం సీపీ సునీల్ దత్ వెల్లడి

**పెనుబల్లి, జనవరి 11 (జనం సాక్షి) :** వందల కోట్ల రూపాయల సైబర్ నేరాలతో సంబంధం ఉన్న 18 మంది నిందితులను ఆదివారం వీ.ఎం. బంజర పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ సైబర్ నేరంలో 547 కోట్ల రూపాయలు దోపిడీ సొమ్మును గుర్తించినట్లు ఖమ్మం సీపీ సునీల్ దత్ వెల్లడి చేశారు. ఆదివారం వీఎం బంజర పోలీస్ స్టేషన్లో ఖమ్మం సీపీ ఈ కేసు వివరాలను మీడియాకు వివరించారు. సత్తుపల్లి మండలం తుమ్మూరు గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకుడు మోదుగు సాయి కిరణ్ ఫిర్యాదుతో అంతర్జాతీయంగా జరిగిన ఈ నేరస్తుల ముఠా గుట్టు రట్టయినట్లు తెలిపారు. ఈ నేరంలో మొత్తం 24 మందిపై కేసు నమోదయింది. కల్లూరు మండలం కు చెందిన ప్రధాన నిందితులు పోట్రు కళ్యాణ్, పోట్రు ప్రవీణ్,ఉడతనేని వికాస్ చౌదరి,మోరంపూడి చెన్నకేశవులు అంతర్జాతీయ ఫైబర్ క్రైమ్ నేరస్థులతో జత కట్టారు. విదేశాల్లో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ వాటి ద్వారా పెట్టుబడి,గేమింగ్, బెట్టింగ్, షేర్ మార్కెట్లు, క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్, మ్యాట్రిమోనీ, రివార్డ్ పాయింట్లు పేరుతో పౌరులను మోసం చేసేవారు. వీరి మాటలకు మోసపోయిన వ్యక్తులను టెలిగ్రామ్ గ్రూపులో సభ్యులుగా చేర్చేవారు. వారికి మోసపూరిత లింకులు పంపి వారి అకౌంట్లో నుంచి డబ్బులు ఖాళీ చేయడం మోసపూరిత వృత్తిగా పెట్టుకున్నారు. ఇటువంటి సైబర్ క్రైమ్ ద్వారా వచ్చిన నేరపూరిత సొమ్మును దాయడం కోసం నిరుద్యోగులకు వలవిసిరారు. ఉద్యోగాలు,వ్యాపారాల్లో వాటా ఇస్తామని మాయ మాటలు చెప్పి నిరుద్యోగులు,రైతులతో ఎకౌంట్లు తెరిపించారు. ఇటువంటి వారితో ఎకౌంట్లు తెరిపించేందుకు కొంతమంది వ్యక్తులను ఏజెంట్లుగా నియమించుకున్నారు. బ్యాంక్ అకౌంట్లు తెరిపించేందుకు కూడా తమ ఏజెంట్ల ద్వారా మూడు నుంచి పదివేల వరకు బాధితులకు ఇచ్చేవారు.బ్యాంక్ అకౌంట్లు తెరిచిన బాధితుల ఏటీఎం కార్డులు, ఇతర కిట్లను తీసుకునేవారు.ఇలా తెరిపించిన ఎకౌంట్లోనే ఈ సైబర్ సొమ్మును బదలాయించేవారు. ఈ సొమ్మును మొదట కరెంట్ అకౌంట్ లోకి,చివరిగా తమ పర్సనల్ అకౌంట్ లోకి చేర్చేవారు. ఈ సొమ్ములను యూఎస్ డాలర్,క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చినట్లుగా తమ విచారణలో తేలినట్లు పోలీసులు వెల్లడించారు. వీరి మోసానికి బలైన మోదుగు సాయి కిరణ్ తన అకౌంట్లో పెద్ద మొత్తంలో సొమ్ములు జమవడంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చాడు.

### నేరపు సొమ్ము వీరి ఖాతాల్లో.....

సైబర్ నేరం ద్వారా సంపాదించిన అక్రమ సొమ్ములను ప్రధాన నిందితులైన ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్ లు వారి ఎకౌంట్లతో పాటు వారి కుటుంబ సభ్యుల, అనుచరుల బ్యాంక్ అకౌంట్ లలో బదలాయించుకున్నారు. పోటు మనోజ్ కళ్యాణ్ ఖాతాలో రూ.114.18 కోట్లు, అతని భార్య మేడా భానుప్రియ కు చెందిన రెండు ఖాతాల్లో రూ.45.62 కోట్లు, మనోజ్ కళ్యాణ్ బామ్మర్ది మేడ సతీష్ ఖాతాలో రూ.135.48 కోట్లు, ఉర్దనేని వికాస్ చౌదరి ఖాతాలో రూ.80.41 కోట్లు,బొమ్మిడాల నాగలక్ష్మి ఖాతాలో రూ.81.72 కోట్లు, తాటికొండ రాజు (కరీంనగర్)కు చెందిన నర్సింహ కిరాణం, డైరీ





ఖాతాలో రూ.92.54 కోట్లు ఇలా మొత్తం రూ.547 కోట్లు లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు.

### అరెస్టు అయిన వారు వీరే.....

ఆదివారం అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితులకు సహకరించిన, ఏజెంట్లుగా వ్యవహరించిన సత్తుపల్లి మండలానికి చెందిన జుంజునూరి శివకృష్ణ, వడ్లమూడి నరేంద్ర కుమార్, మల్లాది శివ, సాదు పవన్ సందీప్, సాదు సంధ్య, సాదు శ్రీలేఖ, జొన్నలగడ్డ తిరుమల సాయి, కందుకూరి మణికంఠ, తన్నీరు మహేష్, గొల్లమూడి నాగ ముఖేష్, కంచ పోగు శ్రీనివాస్, రాయల అజయ్ కుమార్, రాయల గోపి, పల్లా గణేష్, రాయల గోపీచంద్, కందుకూరి జగదీష్, కరీంనగర్ కు చెందిన తాటికొండ రాజు ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిధితుడు పోటు ప్రవీణ్ ను ఇప్పటికే అరెస్టు చేశారు. సమావేశంలో సిపి తోపాటు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్, సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగం తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

- ఆవిష్కరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి, జనవరి 11 (జనంసాక్షి) :** జనసాక్షి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆదివారం తలకొండపల్లి జనంసాక్షి విలేకర్ తూర్పు శ్రీను,కార్యకర్తల సమక్షంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దమ్మున్న వార్తలతో,నిజాలను నిగ్గు తెలుస్తూ,సత్యశోధన నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న పత్రిక జనంసాక్షి అని కొనియాడారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇలాగే నిరంతరం సమస్యలపై గలమెత్తి ప్రజల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కరించేందుకు జనంసాక్షి పత్రిక యజమాన్యం పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో చౌదర్ పల్లి ఉపసర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవంచ నరసింహారెడ్డి,రాంపూర్ కాకి కృష్ణ,సురేందర్ రెడ్డి,రాజు రెడ్డి,రవి గుప్తా,తిక్కల శివ,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ముందుకురావాలి



**తాండూరు, జనవరి 11 (జనంసాక్షి) :** కోటి మొక్కలు నాటిన పర్యావరణ యోధుడు వనజీవి రామయ్య జీవిత కథ ఆధారంగా రూపొందుతున్న బయోపిక్ చిత్రంలో భాగంగా, డైరెక్టర్ వేముగంటి దర్శకత్వంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నటుడు బ్రహ్మాజీ 'మన జీవి' వేషధారణ నాగరాణి జానకమ్మ పాల్గొని మొక్కలు నాటారు.స్వర్ణ భారతి ట్రస్ట్ స్ఫూర్తి ప్రదాత, భారత 13వ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, దంపతులు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, ప్రవచన కిరీటి గరికపాటి నరసింహారావు, నటుడు బ్రహ్మానందం తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ వనజీవి రామయ్య స్ఫూర్తిని తీసుకొని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అనంతరం అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన జీవి రామయ్య టీం, డైరెక్టర్ వేముగంటి,రైటర్ దాసరి రంగ, మ్యూజిక్ డైరెక్టర్ బల్లెపల్లి మోహన్, కేవిఎం వెంకట్, రవీంద్ర తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల నూతన భవనాలు నిర్మించాలి



**చేవెళ్ల, జనవరి 11 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు తక్షణమే పంచాయతీ భవనాలు ప్రభుత్వం మంజూరు చేయాలని తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్స్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జెడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం జిల్లా సర్పంచ్ ల చైతన్య సదస్సు జరిగింది. రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఆధ్వర్యంలో రెండవ రోజు సదస్సు జరిగింది. ఈ సదస్సుకు జిల్లా వ్యాప్తంగా కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా చైతన్య సదస్సులో గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై విస్తృతంగా చర్చ జరిపి ప్రధాన సమస్యలను ఏక గ్రీవంగా తీర్మానించారు. అనంతరం చింపుల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ...గ్రామ పంచాయతీలకు తగిన నిధులు లేకపోవడం వల్ల విద్యుత్ బిల్లులు చెల్లిం చలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే భరిం చాలన్నారు. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు తక్షణమే పంచాయతీ భవనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రకటించిన నిధులను వెంటనే విడుదల చేయాలు కోరారు. ఈ మూడు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధుసూదనుప్తా, ఆయా గ్రామాల సర్పంచ్లు తదితరులు ఉన్నారు. రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్స్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాధేపల్లి సిద్ధార్థ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా సర్పంచ్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు లక్నాపురం శివ శంకర్ రెడ్డి(శివరెడ్డి), జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు తిప్పని మాధవి రాంరెడ్డి చేవెళ్ల మండలం రేగడి ఘనాపూర్, ప్రధాన కార్యదర్శులుగా ఈ.రవి, జే.పద్మకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులుగా గోటికె గోపాల్ రెడ్డి, జక్క రవీందర్ రెడ్డి, బొప్పిడి గోపాల్, కార్య నిర్వాహక కార్యదర్శిగా మూడవత్ శ్రీనుల తోపాటు కార్యవర్గ సభ్యులను నూతన కమిటీలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

## సఫిల్‌గూడాలో తీవ్ర ఉద్రిక్తత

- కట్ట మైసమ్మ ఆలయంలో అపచారం
- నిందితుడి అరెస్ట్
- పోలీస్ బలగాల మోహరింపు

**మల్కాజిగిరి, జనవరి 11 (జనంసాక్షి) :** నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సఫిల్‌గూడలో ఉన్న కట్ట మైసమ్మ దేవాలయంలో మత విశ్వాసాలను అవమానపరిచే విధంగా చోటుచేసుకున్న ఓ ఘటన స్థానికంగా కలకలం రేపింది.ఆలయ ప్రాంగణంలో ఓ వ్యక్తి చొరబడి మలమూత్ర విసర్జన చేస్తుండగా స్థానికులు గమనించి, వెంటనే అతడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకోవడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందిన వెంటనే నేరేడ్ మెట్ పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ పరిసరాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. నిందితుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిని విచారించగా బీదర్ రాష్ట్రానికి చెందిన అల్తాఫ్ (26)గా గుర్తించారు, ఇతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని, గుడి పరిసర ప్రాంతాలలో



ప్రస్తుత పరిస్థితి అదుపులోనే ఉందని భక్తులు సంయమనం పాటించాలని, పుకార్లను నమ్మవద్దని శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఘటనపై సమాచారం అందుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి స్థానిక బిజెపి నాయకులు ఆదివారం ఉదయం ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా రామచంద్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి హిందూ దేవాలయాలపై అగంతకులు దాడులు చేస్తున్నారు.పుణ్యక్షేత్రాల పవిత్రతను దెబ్బతీసే చర్యలను ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, భక్తి భావాలను దెబ్బతీసే వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలని కోరారు.

## ఎట్టకేలకు మిర్యాల రాఘవరావుపై గచ్చిబౌలి పీఎస్‌లో కేసు నమోదు




**శేరిలింగంపల్లి, జనవరి 11 (జనంసాక్షి) :** రాజకీయ ఒత్తిళ్ళు, పరపతికి తలొగ్గిన గచ్చిబౌలి పోలీసులు ఇప్పటివరకు మిరియాల రాఘవరావు పై కేసు నమోదు చేయకుండా తాత్సారం చేయడం తీవ్ర విమర్శలకు తావివ్వడంతో ఎట్టకేలకు దిగివచ్చి కేసు నమోదు చేయడం గమనార్హం. 'జనంకోసం స్వచ్ఛంద' సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం... ఈ మధ్యకాలంలో శేరిలింగంపల్లి, చందానగర్ తదితర ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలకు పాల్పడడంతోపాటు జాతీయ రహదారిపై భారీ అక్రమ వాణిజ్య భవనాలను నిర్మించి నామమాత్రపు ఇంటి పన్ను కట్టడంతో రాజకీయ పలుకుబడి కలిగిన మిర్యాల రాఘవరావు అక్రమాలను ప్రశ్నించడంతోపాటు మీడియా ద్వారా సమాజం దృష్టికి తీసుకువస్తున్న వైనాన్ని భరించలేని సదరు వ్యక్తి గతేడాది నవంబర్ 29న గచ్చిబౌలి ఫైనాన్షియల్ జిల్లా పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్ లో తారసపడిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డిని మద్యం మత్తులో బండబూతులు తిట్టి పది మందిలో అవమానించడంతో మనోభావాలు దెబ్బతిన్న భాస్కర్ రెడ్డి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఇదే విషయమై ఫిర్యాదు చేయగా విషయం తెలుసుకున్న రాఘవరావు తనకున్న పలుకుబడితో గచ్చిబౌలి పోలీసులపై అనేక రకాల వత్తిళ్లనుతెచ్చి ఇన్ని రోజులు కేసు నమోదు కాకుండా నిర్వరించడంలో సఫలీకృతుడవడం జరిగింది. అయితే తాను ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధిగా ఉంటూ సమాజ హితం కోసం పాటుపడుతుంటే తనకు జరిగిన అవమానాన్ని, వ్యక్తిగత దూషణను, బెదిరింపులను ఉటంకిస్తూ గచ్చిబౌలి పోలీసులకు సవివరంగా ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం దిక్కుమాలిన, ఉదాసీన వైఖరికి నిదర్శనమని, ఎప్పటికైనా కేసు నమోదు చేయడం ఒకింత ప్రజాస్వామ్య వ్యవస్థను బ్రతికించే ప్రయత్నం ఏమని ఆయన అభివర్ణించారు. మిరియాల రాఘవరావు పై కఠినమైన చర్యలు చేపట్టడంతో పాటు తనకు ప్రాణహాని జరిగేలా బెదిరింపులకు పాల్పడుతున్న వైనాన్ని పోలీసులు ఎండగట్టి శేరిలింగంపల్లిలో అతడు కొనసాగిస్తున్న అరాచకాలను గచ్చిబౌలి పోలీసులు నిలువరించాలని డిమాండ్ చేశారు.

## మహిళలకు స్వేచ్ఛ, సమానత్వాలు కల్పించిన మహనీయుడు అంబేద్కర్



**బోడుప్పల్, జనవరి 11 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 360వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత యాదవ్, ప్రధాన కార్యదర్శి మన్నే రేవతి, మహిళ నాయకులు సుకన్య, కుమారి తదితరులు పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగానే భారతీయులందరికీ స్వేచ్ఛ, సమానత్వంతో పాటు ఓటు హక్కు లభించాయని, ముఖ్యంగా అంబేద్కర్ త్యాగ ఫలితంగానే మహిళలకు రిజర్వేషన్ లభించిందని, ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానగల యాదగిరి, పాశం మల్లేష్, రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య, చిల్ల అంజయ్య ,బండారి సాయి దాసు, యేసు రాజు, కంచి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కబడ్డీ జట్టు కెప్టెన్‌గా కార్తీక్



**హాలియా, జనవరి 11 (జనం సాక్షి) :** నల్గొండ జిల్లా అనుముల గ్రామానికి చెందిన తగుళ్ల కార్తీక్ జాతీయస్థాయి అండర్- 19 కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ నెల 12 నుండి 16 వరకు హర్యానా రాష్ట్రంలోని పానిపట్ జిల్లాలో జరిగే అండర్- 19 జాతీయ కబడ్డీ పోటీలలో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. గత డిసెంబర్‌లో వరంగల్లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా తరపున ఉత్తమ ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయిలో జట్టు కెప్టెన్‌గా ఎంపిక సాధించినట్లు సమాచారం. కార్తీక్ ఎంపికపై అనుముల క్రీడా క్లబ్ కబడ్డీ కోచ్ కాకునూరి రాము, పిల్లి నరేష్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం సంయుక్త కార్యదర్శి చెన్నుపాటి డొమిని, పిడి వెంకటరామిరెడ్డి, కె. రమేష్ గౌడ్ సహా అనుముల గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## శ్రీవారి రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి టౌన్, జనవరి 11 (జనం సాక్షి) :** సంగారెడ్డి పట్టణంలో వైకుంఠపురం ఆలయ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీవారి రథయాత్రలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి చౌరస్తా నుంచి వైకుంఠపురం ఆలయం వరకు కళాకారుల ఆటపాటలతో, దారి పొడవున రంగుల హరివిల్లులు వేస్తు రథయాత్ర కొనసాగింది. పట్టణమంతా భక్తి వాతావరణం నెలకొంది. శ్రీవారి కృపతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, జలందర్, గొల్ల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# విపత్తుల వేళ జనసేవదళ్ సేవలు వెలకట్టలేనివి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు విఎస్ బోస్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 11 (జనం సాక్షి) :** విపత్తులు, ఆపదలు సంభవించిన ప్రతి సందర్భంలోనూ జనసేవ దళ్ కార్యకర్తలు నిస్వార్థంగా అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు విఎస్ బోస్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం హెచ్ఎంటీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జనసేవ దళ్ శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విఎస్ బోస్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, అశాంతి పరిస్థితుల సమయంలో జనసేవ దళ్ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజాసేవలో వారి బాధ్యత మరింత పెరుగుతుందని, అందుకు తగిన విధంగా కార్యకర్తలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఖమ్మంలో జరగనున్న సిపిఐ భారీ బహిరంగ సభ సందర్భంగా 15 వేల మందితో జనసేవ దళ్ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కవాతును విజయవంతం చేయడంలో మేడ్చల్ జిల్లా నుంచి కార్యకర్తలు



పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఖమ్మం బహిరంగ సభకు 42 దేశాల నుంచి విదేశీ ప్రతినిధులు హాజరవుతుండగా, సుమారు ఐదు లక్షల మంది కార్యకర్తలు తరలివస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సభ ద్వారా కమ్యూనిస్టు పార్టీ బలం దేశానికి, రాష్ట్రానికి స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్య శక్తులను బలోపేతం చేయడంలో ఈ ఉద్యమం కీలకంగా నిలుస్తుందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ కమ్యూనిజం బలహీనపడిందని అనుకునేవారికి ఖమ్మం బహిరంగ సభ గట్టి సమాధానమని అన్నారు. డబ్బు, మద్యం పంపిణీ లేకుండా లక్షలాది మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఖమ్మాన్ని ఎర్రవణంగా మారుస్తారని చెప్పారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, మేడ్చల్ జిల్లా నుంచి వేలాది మంది జనసేవ దళ్ కార్యకర్తలు సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి స్వామి అధ్యక్షత వహించగా, శిక్షణ ఇన్‌స్ట్రక్టర్‌గా అనిల్ కుమార్ వ్యవహరించారు. రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, హరినాథ్ రావు, సత్యప్రసాద్, కౌన్సిల్ సభ్యులు యాదగిరి, బాబు, నరసింహారెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, శాఖా కార్యదర్శులు సహదేవరెడ్డి, కె. వెంకటేష్, గిరిజన సమైక్య కార్యదర్శి స్వరూప, సిపిఐ నాయకులు రాములు, కృష్ణ, మహేందర్, శ్రీనివాస్, బకర మల్లేష్, భీమేష్, రవి, సామెల్, యాదగిరి, అజీజ్‌లతో పాటు సుమారు 70 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశం అభివృద్ధి పథంలో సాగుతోంది

- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్



**వనపర్తి బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) :** నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో సాగుతోందని,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నారు.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వనపర్తి జిల్లా స్థాయి బూత్ నిర్మాణ,అభియాన్ జిల్లా కార్యశాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ,బూత్ అనేది భారతీయ జనతా పార్టీకి మూల బలమని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తేనే ఎన్నికల్లో ఘన విజయం సాధ్యమవుతుందని అన్నారు.ప్రతి కార్యకర్త తనకు కేటాయించిన బూత్‌లో ఓటర్లతో నిరంతరం సంబంధం కలిగి ఉండాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, ఆ అభివృద్ధి ఫలాలు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి చేరేలా బూత్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ కమిటీల నిర్మాణం,ఓటర్ లిస్ట్ పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ జిల్లా కార్యశాల కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, బూత్ ఇంచార్జీలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని బూత్ నిర్మాణ అభియాన్‌ను విజయవంతం చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, సుబ్బిరెడ్డి వెంకట్రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు మెంటం పల్లి పురుషోత్తం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు,కల్పన,కో కన్వీనర్ దాసరాజుల ప్రవీణ్, మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చురాములు, జిల్లా ఉపాధ్యక్షులు శివారెడ్డి, జిల్లా కోశాధికారి, ఆఫీస్ సెక్రటరీ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్,పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ఐటీ సెల్ కన్వీనర్ ఆంజనేయులు,పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి



**కొమురవెల్లి, జనవరి 11 (జనం సాక్షి) :** కొమరవెల్లి మండల కేంద్రంలో వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు ఆ సంఘం అధ్యక్షులు దేశెట్టి విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఓబన్న 219 జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు, ఉపసర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, మాజి జడ్పీటీసీ సిద్దిప్ప, బిఆర్ఎస్ నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, స్వాములపల్లి కనకచారి, ముత్యం నర్సింలు గౌడ్, మల్లేశం, కాంగ్రెస్ నాయకులు కనకరాజు, బిఆర్ఎస్వీ నాయకులు ఏర్పుల మహేష్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వీరభద్రియ కుల సంఘం సభ్యులు

- పార్టీలోకి ఆహ్వానించిన టీజీఐఐసీ చైర్మన్



**సదాశివపేట, జనవరి 11 (జనం సాక్షి) :** సదాశివపేట మున్సిపాలిటీకి చెందిన వీరభద్రియ (వీర ముష్టి) కుల సంఘం సభ్యులు 80 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం సదాశివపేట పట్టణంలోని 2 వ వార్డులో వార్డు ఇన్చార్జ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని బిఆర్ఎస్ నాయకులకు, వీరభద్రియ కుల సంఘం సభ్యులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల అభివృద్ధి కార్యక్రమాలను చూసి వివిధ కుల సంఘాల సభ్యులు, ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె సూచించారు. పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరిన వారు వీరబద్రియ సంఘం అధ్యక్షుడు సిహెచ్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కుమార్, కోశాధికారి సిహెచ్ నర్సింగ్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ రవి, సిహెచ్ శ్రీనివాస్, కుల సంఘం సభ్యులు చేరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మండల పార్టీ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, నాయకులు పాల్గొన్నారు.

## యం.బి ఒలీవ చర్చి కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్, జనవరి 11 (జనంసాక్షి) :** మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో ఆదివారం నూతన యం.బి ఒలీవ చర్చి కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రతి గ్రామంలో క్రైస్తవ సోదరులు వివాహ వేడుకలు జరుపుకోవడానికి కమ్యూనిటీ హాల్ ను కేటాయించడం జరిగింది.దానికి గ్రామస్తుల సహకారంతో అంగరంగ వైభవంగా కమిటీ హాలు గద్వాల్ లోని ఒక ఫంక్షన్ హాల్ వలే ఎంతో చక్కగా సుందరిమైన నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.నా తరపున నాలుగు ఏసీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.మాజీ జడ్పిటిసి 2 ఏ.సి,సర్పంచ్ 2 ఎ.సిలుకేటాయించారు.జిల్లాలో ఎక్కడ లేనివిధంగా ఎంతో చారిత్రాత్మకమైన విధంగా చర్చి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి,సత్యరెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్,మాజీ ఎంపీపీలు రాజారెడ్డి,విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిమ్మరాజు,చిన్నయ్య, మన్యం,సంఘం పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) :** పేద ప్రజల సంక్షేమం కోసం,కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.ఆదివారం వనపర్తి పట్టణ కేంద్రంలో ని ఆయన నివాసంలో,ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి, సీఎంఆర్ఎఫ్ 86చెక్కులను 21,45 లక్షల రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, క్రమశిక్షణతో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పేద ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని అన్నారు. పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరం సిఎంఆర్ఎఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి ,డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున,వనపర్తి జిల్లా సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ చంద్రశేఖర్ , వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్,వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గడ్డం వినోద్ ,వనపర్తి మండల్ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ



ఇర్ఫాన్,పెద్దమందడి ఎన్, ఎస్ యూ ,ఐ నాయకులు వెంకటేష్ సాగర్ ,పెద్దగూడెం మాజీ సర్పంచ్ జానకమ్మ, కొండన్న, మెంటే పల్లె సర్పంచ్ రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్, సహదేవుడు,అబ్దుల్లా,జానంపేట నాగరాజ్, రాంబాబు, ఎంట్ల రవి , కృపాకర్ రెడ్డి, ఇర్ఫాన్,మన్యం,గోవింద్ ,రాములు, శ్రీనివాసులు, రమేష్, శ్రీధర్ రెడ్డి,గోవర్ధన్, బాల్రాజ్ , చెన్నయ్య,పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలలో రాణించాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి



**ఖిల్లా ఘనపురం, జనవరి 11 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండలంలో పరిధిలోని వెంకటాంపల్లి గ్రామంలో బీజేపీ మండలం ప్రధాన కార్యదర్శి స్థానిక వార్డ్ సభ్యులు చీపుర్ల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మన అయ్యగారి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం నాయకులతో కలసి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పటానికి పాలాభిషేకం చేశారు. అయ్యగారి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ యువకులలో క్రీడ స్ఫూర్తి నిలుపుతూ గ్రామ, పట్టణలలో గల యువకులు క్రీడ ప్రతిభను నిరూపించుకొని వారు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా వారి సత్తా చాటాలని క్రీడాలతో మానసిక దైర్యం పెరుగుతుంది అని ఈ క్రికెట్ పోటీలో తలపడుతున్న చుట్టూ గ్రామాల వారి టీం లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, సీనియర్ నాయకులు విక్రమ్, తదితరులు గ్రామ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**చిన్నంబావి, జనవరి 11 (జనం సాక్షి) :** చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం గ్రామ పంచాయతీకి చెందిన మండ్ల మద్దిలేటి కూతురు మండ్ల అక్షిత ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందగా వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందులను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకుపోగా ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి చెక్కును మంజూరు చేయించారు. ఆ చెక్కును బాధిత కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న అనారోగ్య బాధితులకు మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సీఎం సహాయనిధి రూపంలో సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు తిరుపాలు, రామస్వామి, తూర్పింటి కురుమూర్తి, చిన్నయ్య సాగర్, మందడి మధు, గోవిందు, ఫోటోలశేఖర్, బోయ ఉషాణ్, విమలెంక శివుడు, శివశంకర్, గుండ కిరణ్ కుమార్, జుర్రు కురుమూర్తి, శివ గౌడ్, పుల్లాసి కురుమూర్తి, చాకలి ఈశ్వరయ్య, నరసింహ, బాలకృష్ణ, బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి


**సదాశివపేట, జనవరి 11 (జనం సాక్షి) :** క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సిఐ వెంకటేష్ అన్నారు. ఆదివారం సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పబ్బాతి నరసింహారెడ్డి జ్ఞాపకార్థ క్రికెట్ టోర్నమెంట్ ని సీఐ వెంకటేష్, సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీర దృఢత్వం పెంపొందించడానికి దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని, ఓటమిని అంగీకరించే గుణం ఉండాలని, ఓటమి గెలుపుకు నాంది అని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణతో పాటు సహనం, సమయపాలన వంటి విలువలను నేర్పుతాయన్నారు. యువత తమ సమయాన్ని చదువు, క్రీడలు, మంచి అలవాట్లపై కేటాయిస్తే సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. యువత పెద్దలను తల్లిదండ్రులను గౌరవిస్తూ, తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా నడుచుకోవడం ద్వారానే నిజమైన గౌరవం లభిస్తుందని అన్నారు. చెడు అలవాట్లకు, మత్తు పదార్థాలు, అక్రమ కార్యా కలాపాలకు యువతగా దూరంగా ఉండాలని, ఒక్క తప్పిదం జీవితాన్నే నాశనం చేసే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. స్నేహితుల ప్రభావంతో తప్పుదారిలో వెళ్లకుండా, మంచి స్నేహితులను ఎంచుకొని సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. కష్టపడితేనే విజయం సాధ్యమని, క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని కాపాడాలని తెలిపారు. అనంతరం సిడిసి చైర్మన్ గడిల రాశీరెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, సర్పంచులు ఒగ్గు శ్రీనివాస్,



బలరాం అనిత శ్రీనివాస్, ఆశి రెడ్డి, భారతమ్మ బాబు, మగ్దుమ్ పటేల్, సదాశివపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం,నాయకులు సురేష్, రాజు,చోటు, మాణిక్ రెడ్డి,ప్రభు, శైలేందర్ రెడ్డి, గ్రామ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయకపోతే ఛలో బల్దియా

- అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాల్సిందే
- సంక్రాంతి తర్వాత కార్యాచరణ ప్రకటిస్తాం
- పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి




**అమీన్పూర్, జనవరి 11 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బల్దియా డివిజన్ల ఏర్పాటులో శాస్త్రీయత లోపించిందని.. ఒక లక్ష 20 వేల ఓటర్లు కలిగిన అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం ఇందుకు ఉదాహరణ అని.. ప్రజల ఆకాంక్షలు, అభిప్రాయలను బలపరుస్తూ వెంటనే మరో రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలని.. లేనిపక్షంలో జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో కిష్టారెడ్డిపేట గ్రామంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆదివారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు. వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలో నూతన డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిందని తెలిపారు. ఈ క్రమంలో పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్, అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేయడంతో పాటు ఆరు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు, సర్వేలు నిర్వహించకుండా కేవలం గూగుల్ మ్యాప్స్ ఆధారంగా డివిజన్లను ఏర్పాటు చేయడం అన్యాయమని అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో 1,20,000 ఓటర్లతో పాటు మూడు లక్షల జనాభా ఉండగా కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పరిపాలన వికేంద్రీకరణ, అభివృద్ధి జరగాలంటే 25 వేల నుండి 30 వేల ఓటర్లకు ఒక డివిజన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటికే ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి, బల్దియా కమిషనర్ కు వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు చేయాలని.. లేనిపక్షంతో వేలాది మందితో కలిసి హైదరాబాద్ లోని బల్దియా ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం పునరాలించకపోతే సంక్రాంతి తర్వాత మరో మారు సమావేశమై కార్యాచరణ ప్రకటిద్దామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దేవానందం, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్ష బృందం సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కోహెడ గురుకుల పాఠశాల విద్యార్థులు

**కోహెడ, జనవరి 11 (జనం సాక్షి) :** రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కోహెడ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎం మనోహర్, ఆదిత్య, చరణ్ తేజ లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎన్నికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ వెంకటరామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈనెల 11వ తేదీ నుండి 17 తేదీ వరకు కోరుట్ల పట్టణంలోని జూనియర్ కళాశాలలో వారు శిక్షణ తీసుకోనున్నారని ప్రిన్సిపల్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేటలో ఈనెల 18, 19, 20 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలలో వారు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు పి. డి అరవింద్, పి. ఈ. టి.ప్రవీణ్ అలాగే ఉపాధ్యాయ బృందం అభినందించారు.






## స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘన్ పూర్, జనవరి 11 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీనిఎట్టిపరిస్థితుల్లో గెలవాలని బిఆర్ఎస్ విశ్వప్రయత్నాలు చేస్తోంద ని కానీ 18కి 18వార్డులు గెలిచి ప్రత్యర్థుల చెంప చెల్లుమనిపించి, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపు నిచ్చారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలను ఎవరూ ఆశామాషిగా తీసుకోవద్దని 100శాతం గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని సూచించారు. అభ్యర్థు ల ఎంపికలో ఎలాంటి పైరవీలు ఉండవని గెలిచే వారికే అవకాశం వస్తుందని వెల్లడించారు. ప్రతీ వార్డుకు పది మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని కమిటీలో ఇద్దరు మహిళలు ఉండాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలి టీ పరిధిలోని ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్ యజమానుల సంక్షేమ సంఘం?

- బెల్ట్‌షాప్‌లకు ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మాలని డిమాండ్
- బెల్ట్ షాపుల ద్వారా నెలకు 70లక్షల మేర అమ్మకాలు
- సంఘం ఏర్పాటు కోసం ముందుకు వచ్చిన ఓ స్వచ్ఛంద సంస్థ
- మద్యం షాపు ఓనర్ల ఆటలు ఇక సాగవు




**కాటారం, జనవరి 11 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో బెల్ట్ షాపుల సంక్షేమ సంఘం ఏర్పాటుకు బెల్ట్ నిర్వహకులు రూపకల్పన చేస్తున్నారు. వీరందరిని ఏక తాటిపై తీసుక వచ్చేందుకు జిల్లా లోని ఓ స్వచ్ఛంద సంస్థ, ప్రతీక ప్రముఖులు ముందుకు వచ్చినట్లు వినికిడి. వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాపులకు ఎమ్మార్పీ ధరకే ఇవ్వాలని ఉద్దేశంతో ఈ సంఘం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. తెలంగాణలో మద్యాన్ని బెల్ట్ షాపులలో అమ్మడంతో ప్రభుత్వానికి రికార్డ్ స్థాయిలో ఆదాయం సమకూరుతుంది . రాష్ట్రానికి పన్నుల రూపేనా వచ్చే ఆదాయం కంటే ఎక్కువ మద్యం షాపుల ద్వారా ఖజానా నిండుతుంది. దీనంతటికీ మూల కారణం బెల్ట్ షాపులలో 24/7 మద్యం అందుబాటులో ఉండడంతో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరగడంతో మద్యం వ్యాపారం ఏరులై పారుతుంది. మేము చేపట్టే అమ్మకాల ద్వారానే ప్రభుత్వ ఖజానా నిండుతుందని బెల్ట్ షాప్ ల యజమానులు మండల స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేయడం కోసం తాపత్రయ పడుతున్నట్లు విశ్వాస నియ సమాచారం. కాటారం మండలం 24 గ్రామ పంచాయతీలలో దాబా రెస్టారెంట్ లను కలుపుకొని సుమారుగా 2 వందలకు పైగా బెల్ట్ షాపులు ఉన్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. ఒక్కొక్క షాపులో రోజువారీగా 10 వేల నుండి 30 వేల వరకు మద్యం అమ్మకాలు జరుగుతున్నట్టు బోగొట్టా.

### కాటారం మండలంలో మూడు మద్యం షాపులు

మండలానికి ప్రభుత్వం మూడు బ్రాందీలను కేటాయించగా గారెపల్లి లో రెండు మద్యం షాపులు,ఉండగా, రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ని గంగారం ఎక్స్ రోడ్ వద్ద మరో బ్రాండ్ షాపు ఉంది. ఈ షాప్ ల ద్వారా రోజువారిగా సుమారు కోటి 25 లక్షల రూపాయల మద్యం అమ్ముతుంది. మద్యం షాపులను చేజెక్కించుకున్న వ్యాపారులు సిండికేట్ గా ఏర్పాడి హోల్ సెల్ దందాకు తరలేపి రెండు షాప్ లను రిటైల్ గా, మరో షాప్ ను హోల్ సేల్ గా ఏర్పాటు చేసుకొని బెల్టు షాపులకు సప్లై చేస్తున్నారు. దీని ద్వారా పేరు మోసిన బ్రాండ్లను కేవలం బెల్ట్ షాప్ లకి సప్లై చేస్తూ నాచురకం బ్రాండ్లను రిటైల్ బ్రాండ్ షాప్ లో అమ్మకాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బెల్ట్ షాపులకు సప్లై చేసే బ్రాండ్ సపరేట్, వాటి ధరలు క్రింది విధంగా ఉన్నాయి. ఒరిజినల్ ఛాయిస్ (ఓసి ) క్వాటర్ ఎమ్మార్పీ 190 రూపాయలు, ఉంటే క్వార్టర్ ధర 210, బ్యాక్ పేపర్ (బీపి ), క్వార్టర్ 190 ఉంటే బెల్ట్ షాపులకు 210, ఇంపీరియల్ బ్లూ (ఐ బి) క్వార్టర్ ధర 190 ఉంటే 210 రూపాయలు, రాయల్ స్ట్రాంగ్ (ఆర్ సీ) క్వాటర్కు 250 ఉంటే బెల్ట్ షాపుకు 240 రూపాయలకు అమ్ముతున్నారు. ఒక క్వార్టర్ బాటిల్ కు 20 రూపాయల అదనం, ఆఫ్ బాటిల్ కు 40 రూపాయలు, ఫుల్ బాటిల్ కు 80 రూపాయలు, అలాగే కింగ్ ఫిషర్ లైట్ బీరు బాటిల్ ఎం ఆర్ పి ధర 180 రూపాయలుఉంటే 200 రూపాయలకు, స్ట్రాంగ్ బీర్ ధర 190 రూపాయలుంటే ఎమ్మార్పీ ధరకు అదనంగా 20 రూపాయలు జోడిస్తే 210 అదనంగా ఒక కాటన్ ధర 12 బాటిలగాను 240 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ బెల్ట్ షాప్ యజమానుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు.

### బెల్ట్ షాపులకు కొన్ని విధివిధానాలు

మద్యంలో పేరు మోసిన బ్రాండ్లు కింగ్ ఫిషర్ బీర్లు, ఓసి,ఐబి కంపెనీలకు చెందిన మద్యాన్ని మాత్రమే సప్లై చేస్తారు. బెల్ట్ షాపుల వారు వేరేచోట అనగా వేరే జిల్లా వేరే మండలాల మద్యం కొనుగోలు చేసి అమ్మ రాదు, ఒకవేళ అలా జరిగితే ఎక్సైజ్ అధికారుల ద్వారా తనిఖీలు చేయించి కేసు నమోదు చేయిస్తారు. అంతేకాకుండా వీరికి ఉద్దెర ఇచ్చడం కుదరదు. ఎన్నికల సమయాల్లో బైండోవర్లు, కేసులు నమోదు చేయడం కూడా ఉంటుంది. వీటన్నిటిని ఓర్చుకొని మద్యం అమ్మకాలు జరిపే యజమానులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బెల్ట్ షాపుల దందా నడుస్తున్నట్టు ప్రభుత్వానికి, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు, ప్రజా సంఘాలకు, పత్రికారంగానికి తెలిసిన విషయమే. రాష్ట్రం మొత్తంలో బెల్ట్ షాప్ నిషేధిస్తే మద్యం అమ్మకాలు ఆగిపోయి ప్రభుత్వ ఖజానాకు గండిపడుతున్న విషయం అందరు గమనించవలసింది. పైన తెలిపిన సంస్థలకు, ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే బెల్ట్ షాప్ ల యజమానులకు హక్కులను కల్పిస్తే తప్పేంటని మేధావులు ప్రశ్నిస్తున్నారు. వీటన్ని దృష్టి పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ లోని కాటారంలో బెల్ట్ షాపుల యజమానుల సంక్షేమ సంఘం ఏర్పాటుకు ఒక స్వచ్ఛంద సేవ సంస్థ ముందుకు వచ్చి ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలియ వచ్చినది దీనివలన గ్రామాల్లో మద్య వినియోగదారులకు తక్కువ ధరకు వచ్చే అవకాశాలు ఉంటున్నాయి.

## కోయదొరలు బిజీ బిజీ..



**వరంగల్ బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) :** అంబ పలుకు జగదంబ పలుకు అంటూ జ్యోతిష్యం చెబుతూ పొట్ట పోసుకొనే కోయదొరలు మేడారం జాతరలో బిజీ బిజీ అయ్యారు. జాతర ఇంకా 15 రోజులు ఉండగానే కోయే దొరలు వనమూలికలతో తాయత్తులతో వచ్చి భక్తులను ఆకర్షిస్తూ వారు చెప్పే మాటలు విని సంతృప్తి చెందుతున్న పరిస్థితి ఆదివారం కనిపించింది. మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ క్రమంలో కోయదొరలు కూడా తమ వృత్తిలో భాగంగా జాతర పరిసర ప్రాంతాలలో వనమూలికలతో వచ్చి జాతరకు వచ్చిన భక్తులను ఆకర్షిస్తుండడం కనిపించింది. ఏది ఏమైనా కోయ దొరలు చెప్పేది నిజమా అబద్ధమా అటుంచి జాతరలో ఇలాంటి అనుభవాలు పొందడం భక్తులకు ఒక సరదా అని చెప్పుకోవచ్చు.

## డీఈవో కార్యాలయంలో ఉద్యోగి ఇష్టారాజ్యం

- డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శరీఫ్

**పాలకుర్తి, జనవరి 11(జనంసాక్షి) :** జనగాం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఓ ఉద్యోగి షాడో డీఈవోగా చలామణి అవుతూ ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నాడని, డీటీఎఫ్ జిల్లా కమిటి ఆరోపించింది. ఆదివారం మండల కేంద్రంలోని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి. శరీఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్ప రాంరెడ్డి మీడియాతో మాట్లాడారు. డీఈవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏపీవోగా డిప్యూటేషన్ ఉత్తర్వులు పొడిగించకుండానే ఆరేళ్లుగా కొనసాగుతున్నాడని వెంటనే జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (డీఈవో) సమగ్ర విచారణ జరిపించి అతడిని తిరిగి పాఠశాలకు పంపించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాట్లు ఈ ఏడాది కూడాను కొనసాగిస్తున్నారని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అధికారులు ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రంలో బీఎస్పీని బలోపేతం చేస్తాం

- 2028 అసెంబ్లీ ఎన్నికలే ప్రధాన లక్ష్యం
- బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ దయానంద రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రాష్ట్రంలో బీఎస్పీని బలోపేతం చేస్తామని, 2028 అసెంబ్లీ ఎన్నికలే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ దయానంద రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మురారి సదానందం అధ్యక్షతన ఆదివారం జరిగిన బీఎస్పీ సమావేశానికి రాష్ట్ర కో ఆర్డినేటర్ దయానంద రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బెహంజీ కుమారి మాయావతి నాయకత్వాన్ని బలపరుస్తూ అన్ని జిల్లాల్లో బీఎస్పీ కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 123 మంది వార్డు సభ్యులుగా, 9మంది ఉప సర్పంచ్ లుగా, నలుగురు సర్పంచ్ లుగా తమ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం జరిగిందన్నారు. అదే స్పూర్తితో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తమ పార్టీ తరుపున అభ్యర్థులను డైరెక్టర్లుగా బరిలో దిగనున్నట్లు తెలిపారు. అంచెలంచెలుగా పార్టీని బలోపేతం చేసి, అసెంబ్లీ ఎన్నికల్లోను సత్తా చాటుతామని ఆయన తెలియజేశారు. అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీని దగిళ్ల దయానంద్ రావు ప్రకటించి, వారికి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా అధ్యక్షులు గా మురారి సదానందం, జిల్లా ఇంచార్జీలుగా దూడపాక జిలేందర్, కొయ్యడ దామోదర్ లను నియమించినట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో బీఎస్పీ జోనల్ ఇంచార్జి వైనాల కార్తీక్, జిల్లా నాయకులు బచ్చల రామాస్వామి, వికాస్, కొయ్యడ వంశీ, ఇంజపెల్లి శ్రీకాంత్, కొయ్యడ లక్ష్మణ్, కొయ్యడ రాజు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్ అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు హనుమాన్ నగర్ కాలనీలో రాబోవుతున్న ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని కొత్తగా వేస్తున్న బోరును డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాలనీ వాసుల నీటి కొరత తీర్చేందుకు గాను బోరును వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రేణుక, వార్డు అధ్యక్షులు, వార్డు పెద్దలు ఇస్తారీ (మేస్త్రీ), శేఖర్, అనంతరాజ్, అశోక్, రమేష్, భూక్యా శంకర్, తిరుపతి, జన్న శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా పర్యటించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, జనవరి11 (జనంసాక్షి) :** నిర్మల్ పట్టణంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని నాయుడువాడ, రాంరావ్ బాగ్, బంగల్పేట్ , బంగల్ పేట్, బోయివాడ, వెంకటాద్రిపేట్, బెస్తవార్ పేట్, కాల్వగడ్డ, గాంధీచౌక్, కాలనీ వాసులతో ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేసేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సం,, రాలు గడిచిన ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు జరుగలేదు.కేంద్ర ప్రభుత్వం సహాయం తో నిర్మల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు., ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు, పట్టణ తాజా మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర

- లింగగిరిలో నాలుగు రోజులపాటు జాతర
- మొక్కులు చెల్లించుకోనున్న భక్తులు





**చెన్నారావుపేట, జనవరి 11 (జనంసాక్షి) :** చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తున్నాడు. ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినం సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర అత్యంత వైభోపేతంగా ప్రారంభమవుతుంది. ఈనెల 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా గుట్టపై జాతర జరగనుంది. గ్రామంలోని గుట్టపై జరిగే జాతరకు భక్తులు వేల సంఖ్యలో హాజరు కానున్నారు. సుమారు గత కొన్నేళ్ల క్రితం దక్షిణ దేశ రాజ్యాల నుంచి కీలు గుర్రంపై వచ్చిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి లింగగిరి పెద్దగుట్టలో వెలిశాడని నేటికీ స్వామి వారి పాదాలు, కోనేరు ఉండడం దీనికి బలాన్ని చేకూరుస్తున్నాయి. గుట్ట దగ్గర చాకరికుంట ఉండడంతో నిత్యం మందులో బట్టలు ఉతకడం మూలంగా స్వామి వారు అపరిశుభ్రతను భరించలేక పక్కనే ఉన్న చిన్న గుట్టలోని సొరంగంలో ప్రత్యక్షమయ్యాడని పెద్దలు చెబుతున్నారు. డిసెంబర్ 15 మార్గశిర మాసం నుండి జనవరి 16 కృష్ణ మాసం వరకు ప్రతి ఏడాది స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయని గుడి ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు తెలిపారు. ఈనెల 13న మంగళవారం రోజు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవము, విశ్వక్సేన ఆరాధన పుణ్యా వచనము, స్వామి వారి అభిషేక మహోత్సవము, 14న బుధవారం రోజు ఏకాదశి భోగి పండుగ గోదా రంగనాథ స్వామి కళ్యాణము, 15న గురువారం రోజు ద్వాదశి సంక్రాంతి మహా జాతర, ప్రభ బండ్లు తిరుగుట, నృత్య ప్రదర్శనలు, కోలాటములు, భక్తులు దర్శనములు చేసుకొనుట, 16న శుక్రవారం రోజు కనుమ పండుగ మహా జాతర, సాయంత్రం 6 గంటలకు స్వామివారి శోభాయాత్ర ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ జాతరకు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలే కాకుండా దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ తమ మొక్కులు చెల్లించుకుంటారు.

### నాలుగు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు : సముద్రాల సుదర్శన చార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, లింగగిరి.



ఈనెల 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జాతర జరగనుంది. నాలుగు రోజులపాటు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. 15న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహా జాతర ప్రారంభమవుతుంది. ప్రతి ఏటా అత్యంత వభోపేతంగా జాతర జరుగుతుంది.

### జాతరలో ఏర్పాట్లు పూర్తి : మెడబోయిన రజిత కుమార్, గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్, లింగగిరి.



జాతరలో తగిన ఏర్పాట్లు అన్నింటిని పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ మెడబోయిన రజిత కుమార్ తెలిపారు. గుట్టపై ఉన్న స్వామివారి ఆలయానికి మిరుమిట్లు కొలిపే లైటింగ్స్ తో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే సౌండ్స్, లైటింగ్స్, దుకాణాల కోసం ఏర్పాట్లు, భక్తులకు తాగునీటి సౌకర్యం, విద్యుత్ లాంటి వసతులను కల్పించినట్లు తెలిపారు. అలాగే భక్తులు ఇబ్బందులు పడకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వాలంటీర్లను నియమిస్తున్నామని భక్తులు అన్ని విధాలుగా సహకరించి స్వామివారికి మొక్కులు చెల్లించుకోవాలి.



## ఘనంగా జాతీయస్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం

- క్రీడలు ప్రారంభించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి

**హనుమకొండ ప్రతినిధి జనవరి 11 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా జాతీయస్థాయి సీనియర్ మహిళలు, పురుషుల 58వ ఖోఖో పోటీలు ఉమ్మడి వరంగల్ లోని కాజీపేటలో ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను రాష్ట్ర మంత్రులు రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. క్రీడాకారులను ప్రోత్సాహించేం దుకు క్రీడా మైదానాలు, మినీ స్టేడియంల నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని చెప్పారు. గత ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యము చేసిందని, తమ ప్రభుత్వం క్రీడల బడ్జెట్ ను పెంచేందుకు ప్రయత్నం చేస్తున్న దని చెప్పారు. కాగా ఐదు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ సంఘ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి తెలిపారు. భారత ఖోఖో ఫెడరేషన్ సౌజన్యంతో తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో అట్టహాసంగా 58వ జాతీయస్థాయి ఖో ఖో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి సీనియర్స్ మహిళలు పురుషుల ఖోఖో పోటీలలో దేశంలోని 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, రైల్వే, ఎయిర్ పోర్టు అథరిటీ, ఆల్ ఇండియా పోలీస్, కేంద్ర బెటాలియన్స్ నుంచి 40 పురుషుల జట్లు, 39 మహిళల జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఖోఖో పోటీల ప్రారంభోత్సవాలకు సూచికగా కాజీపేట ఫాతిమా బ్రిడ్జి నుంచి రైల్వేస్టేడియం వరకు 2వేల మంది క్రీడాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ,దొంతి మాధవ్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, జిల్లా గ్రంథలయ సంస్థ అధ్యక్షుడు అజీజ్ ఖాన్, వివిధ రాష్ట్రాల ఖోఖో అసోసియేషన్ ల ప్రతినిధులు, రాష్ట్ర జిల్లా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాలకై దరఖాస్తు చేసుకోవాలి

**• కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 11 (జనంసాక్షి) :** 2026-27 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో ప్రవేశాలకు అర్హులైన ఎస్సీ,ఎస్టీ, బిసి, జనరల్ విద్యార్థులు ఈ నెల 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్షతో పాటు 6,7, 8,9వ తరగతులలో మిగిలిన సీట్లకు కూడా భర్తీకి అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.దరఖాస్తులను సంబంధిత వెబ్ సైట్ లో ఆన్ లైన్ విధానంలో సమర్పించాలని అన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు కులం, ఆదాయం, ఆధార్, బర్త్ సర్టిఫికెట్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో వివరాలు సమర్పించాలని తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## క్రీడలు దేహదారుఢ్యంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి


**• ఏఐసీసీ సభ్యులు, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



**తుంగతుర్తి, జనవరి 11 (జనం సాక్షి) :** క్రీడలు దేహదారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసానికి స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు, ఆదివారం మండల పరిధిలోని రామన్నగూడెం తండాలో గ్రామ సర్పంచ్ గూగులోతు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు, క్రీడలలో గెలుపోటములు సహజమని అన్నారు, క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు, నేటి యువత చదువుతోపాటు క్రీడల పట్ల శ్రద్ధ వహించాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి మరియు గ్రామస్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండి ప్రతిభను చాటాలి

**• టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**




**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 11 (జనంసాక్షి) :** మహిళలు అన్ని రంగాల్లో ముందుండి తమ ప్రతిభను చాటాలని టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఉమ్మడి నల్లగొండ ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ పై సంక్రాంతి పండుగ సందర్భంగా టీఆర్పీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్ తో కలిసి ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని అన్నారు. రాష్ట్రంలో బీసీలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న సారథ్యంలో భవిష్యత్ లో టీఆర్పీ అధికారంలోకి వస్తుందన్నారు.వందలాది మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొనడం అభినందనీయం అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు,లింగస్వామి, సైదులు, ఆవుల అంజయ్య, మంజుల గౌడ్, వర్రె కవిత, నారాయణదాసు కవిత, సేవ్య నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నం సంక్రాంతి పండుగ



**వనపర్తి బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) :** సంస్కృతి,సాంప్రదాయాలకు చిహ్నం సంక్రాంతి పండుగని,ముగ్గులు,గంగిరెద్దులు, పథంగుల పోటీలతో సంక్రాంతి సంబరాలు ఐక్యతను పెంచుతాయని బిఆరెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి ఆధ్వర్యములో వనపర్తి 29వార్డు అమ్మ వారి పార్క్‌లో నిర్వహించిన, ముగ్గుల పోటీలలో మాజీ ఎం.పి,బి.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందించి, నిర్వాహకులను సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నం నిలుస్తుందని ఈరోజు పెద్దఎత్తున ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రస్తుతం సమాజములో ఆవిష్కరింపబడుతున్న అంశాలను మహిళలు చూపారని అభినందించారు.గంగిరెద్దుల విన్యాసాలను వీక్షించి బాలబాలికలకు పతంగులు అందించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. కనుమరుగు అవుతున్న సంప్రదాయాలను వెలుగులోకి తెచ్చిన నిర్వాహకులను సన్మానించి అభినందించారు. మొదటి బహుమతి విజేత శివమ్మ,రెండవ విజేత సిరి,మూడవ విజేత సుజాతలకు నిర్వాహకులు ఇచ్చిన బహుమతులు 10వేలు,5వేలు,2500లతో పాటు రావుల ప్రత్యేకంగా కుంకుమ భరణిలు బహుకరించారు. ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, నిర్వాహకులు కె.రమేష్ చంద్ర,సత్యనారాయణ రెడ్డి, మారం బాలేశ్వరయ్య, రామచంద్రారెడ్డి, పలుస శంకర్ గౌడ్, బైరోజు చంద్రశేఖర్, చీర్ల రాజేందర్ నాయకులు ఎం.డి.గౌస్, నందిమల్ల రమేష్, సయ్యద్ జమీల్, కిషోర్ కుమార్ రెడ్డి, అమరేందర్,బాలు నాయుడు,ఖాదర్,వహీద్,ముద్దుసార్, తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ పేరు గొప్ప.. ఊరు దిబ్బ..!

- **రాజకీయ చదరంగంలో మగ్గిపోతున్న అభివృద్ధి..**
- **రాజకీయ క్రీడలో అభివృద్ధి బలి**
- **హెూదా పెరిగింది.. ఉపాధి పోయింది**
- **విద్యా, వైద్యం, పరిశ్రమల లేమి...**
- **యువతకు అందని రాజకీయ అవకాశం..**




**చండూరు, జనవరి 11 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా హెూదా పెరిగింది. కానీ ప్రజల తలరాత మాత్రం మారలేదు. పాలకవర్గాలు మారాయి, పార్టీ కండువాలు మారాయి.. కానీ పట్టణంలో మౌలిక వసతులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలిపోయాయి. ఇదీ నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ ప్రస్తుత దుస్థితి. రాజకీయ నేతల ఆధిపత్య పోరులో అభివృద్ధి అటకెక్కిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాజకీయ క్రీడలో అభివృద్ధి బలి

2018లో అప్పటి టి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చొరవతో చండూరు మేజర్ గ్రామపంచాయతీ మున్సిపాలిటీగా ఆవిర్భవించింది. ఆ తర్వాత 2019లో జరిగిన తొలి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సత్తా చాటింది. మొత్తం 10 వార్డులకు గాను కాంగ్రెస్ 8, టిఆర్ఎస్ 2 స్థానాలు గెలుచుకోగా.. చైర్మన్ పీఠం కాంగ్రెస్ వశమైంది. అయితే, అనంతరం చోటుచేసుకున్న చిత్ర విచిత్ర రాజకీయ పరిణామాల మధ్య ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ వీడి బి.జె.పి లో చేరడం, ఉప ఎన్నికలు రావడం చకచకా జరిగిపోయాయి. ఈ రాజకీయ చదరంగంలో చైర్మన్ సహా 8 మంది కౌన్సిలర్లు అధికార బి.ఆర్.ఎస్ (నాటి టి.ఆర్ఎస్) గూటికి చేరడంతో మున్సిపాలిటీ గులాబీ వశమైంది. ఇలా ఐదేళ్ల కాలం మొత్తం రాజకీయ ఎత్తుగడలకే సరిపోయింది తప్ప, ప్రజా సమస్యల పరిష్కారానికి నోచుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

హెూదా పెరిగింది.. ఉపాధి పోయింది

మున్సిపాలిటీ గా మారడం వల్ల ప్రజలకు ఒరిగేదేమి లేకపోగా.. ఉన్న ఉపాధి కూడా పోయిందని రైతులు, కూలీలు వాపోతున్నారు.

### ఉపాధి హామీ దూరం

మున్సిపాలిటీ పరిధిలోకి రావడంతో పేదలకు కొండంత అండగా ఉండే '100 రోజుల పని' (ఉపాధి హామీ పథకం) నిలిచిపోయింది.

### పరిశ్రమల లేమి..

మున్సిపాలిటీ అయ్యాక ఎలాంటి కుటీర పరిశ్రమలు గానీ, కర్మాగారాలు గానీ రాలేదు. దీంతో స్థానికులు పని దొరక్క పక్క గ్రామాలకు కూలీలుగా వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.అందని ద్రాక్షగా మౌలిక వసతులు మున్సిపాలిటీగా మారితే విద్యా, వైద్య ప్రమాణాలు పెరుగుతాయని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురైంది.

### విద్య..

పట్టణంలో నేటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కాలేదు. విద్యా ప్రమాణాలు మెరుగుపడలేదు.

### వైద్యం..

మున్సిపల్ ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా.. మారింది. రవాణా ఢ రోడ్లు: సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉన్నాయి. రవాణా సౌకర్యాల్లోనూ ఎటువంటి మార్పు రాలేదు. కానీ ప్రజలపై ఇంటి పనుల భారం తప్పడం లేదు అని మున్సిపల్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

### యువతకు అందని రాజకీయ అవకాశం...

రాజకీయ పార్టీల నేతలు ఆడే రాజకీయ ఆటలో కౌన్సిలర్లు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారనే విమర్శలు ఉన్నాయి. ఇచ్చిన హామీలు (మంచి నీరు, క్రీడా మైదానాలు, ఆసుపత్రులు) నెరవేర్చలేక పాలకవర్గం చేతులెత్తేసింది. ఇక 2026లో జరగబోయే ఎన్నికలు పూర్తిగా ధన ప్రవాహంతో ముడిపడి ఉంటాయని, సేవా దృక్పథం ఉన్న యువత రాజకీయాల్లోకి రాలేని పరిస్థితి నెలకొందని స్థానిక యువత ఆందోళన చెందుతోంది.

ప్రజలే న్యాయనిర్ణేతలు..

పేరుకు మున్సిపాలిటీ బోర్డు తగిలించుకున్నా... లోపల మాత్రం అభివృద్ధి శూన్యం. రాబోయే ఎన్నికల్లోనైనా తమ బతుకులు మారుతాయా? లేక రాజకీయ నాయకుల చదరంగంలో తాము మళ్లీ పావులుగా మారుతామా? అని చండూరు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా తీర్పు ఎలా ఉండబోతోందో వేచి చూడాలి.

## మున్సిపాలిటీ పరిధిలో జోరుగా పందుల పెంపకం

- **పట్టించుకోని అధికార యంత్రాంగం..**
- **శాలిబండ కాలనీలో పందుల షెడ్లు ఏర్పాటు**
- **అధికారులు వెంటనే పందుల నివారణకు చర్యలు చేపట్టాలి**



**దేవరకొండ, జనవరి 11 (జనం సాక్షి) :** దేవరకొండ పట్టణంలోనీ శాలిబండ, ఇస్లాంపుర సంతోషిమాత కాలనీ, పటాన్ వాడి, ఖిల్లా బజార్ కాలనీలలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పందులు పట్టణాలలో తిరగరాదని, పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో పందుల పెంపకం జరగాలని ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ శాలిబండ కాలనీలో పందుల పెంపకం దారులు పందులకు జననివాసాల దగ్గర షెడ్లు ఏర్పాటు చేసి పెంచుతున్నారు. పందుల పెంపకాలు చేపడుతూ పందులను విచ్చలవిడిగా జననివాసాల్లోకి వదిలేస్తూ ప్రజారోగ్యానికి కీడు చేస్తున్నారు. నిత్యం పందులు పంది పిల్లలతో కలిసి రోడ్లపై తిరుగాడుతున్నాయి. ఉదయం నుంచి నుంచి రాత్రి వరకు పందులు రోడ్లపై, జన నివాసాల చుట్టూ సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.మున్సిపాలిటీలో పందులు యథేచ్ఛగా తిరుగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ జనం గగ్గోలు పెడుతున్నారు. ఈ తరుణంలో పందుల సంచారం వల్ల పలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ఆరోగ్య దృష్ట్యా అధికారులు స్పందించి పందులు పెంపకం దారులపై తగిన చర్యలు తీసుకుని పందుల నివారణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### మున్సిపల్ కమిషనర్ వివరణ..

పట్టణంలో పందుల సంచారంపై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, పందుల వలన పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని జనసంచారంలో పందుల పెంపకం నిషేధామని , పట్టణానికి దూరంలో పందుల పెంపకం జరగాలని మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ తెలిపారు. పందుల యజమానులతో సమావేశాన్ని నిర్వహించి పందుల నుండి పట్టణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని భరోసా నిచ్చారు. జనసంచారంలో పందుల పెంపకం చేపడితే కఠిన చర్యలు తీవ్రంగా ఉంటాయని,కమిషనర్ ఆదేశాలను దేఖాతలు చేస్తే, కఠిన చర్యలు తప్పకుండా ఉంటాయని తెలిపారు.

## హుజూర్ నగర్ నియోజక వర్గంలో పోలీసుల రాజ్యం నడుస్తోంది...



**నేరేడుచర్ల, జనవరి 11 (జనంసాక్షి) :** అడుగడుగునా హుజూర్నగర్ నియోజకవర్గంలో పోలీసుల రాజ్యం నడుస్తోందని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి విమర్శించారు. నేరేడుచర్లలో మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ నాయకుల సమావేశం ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి హాజరైనారు. అనంతరం మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి గ్రామపంచాయతీ ఓటమితో భయం పట్టుకుందని,బిఆర్ఎస్ శ్రేణులపై కేసులు పెడుతూ,బిఆర్ఎస్ పార్టీని ఇంకా బలంగా చేస్తున్నారు,ఈసారి ఒక్కరిపై కేసు పెడితే బిఆర్ఎస్ పార్టీ మొత్తం కూడా స్టేషన్ ముందే ఉంటుంది. హెచ్చరించారు. నేరేడుచర్ల,హుజూర్నగర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని,కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తెలంగాణ వేయకపోతే ఆంధ్ర.ఇలా ప్రాంతాల మధ్య కూడా పంచాయతీలు పెడుతూ రాజకీయం చేస్తున్నారని,ప్రశ్నిస్తే కేసులు, పెడుతున్నారని,కాంగ్రెస్ పార్టీనే ప్రజల శత్రువు.గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృధి కనిపిస్తుంది.ప్రస్తుతం అరాచకాలు కనిపిస్తున్నాయి.కాంగ్రెస్ ను ఓడించండి.అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి ,ఇదే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ చేస్తున్న నినాదం.అన్ని వర్గాల ప్రజలని కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది..ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని వివరిస్తే చాలు వారే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారు అన్నారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రజలని ఓటర్ల కంటే ఎక్కువగా పోలీసులుగా నమ్ముకుని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ బాబు,మాజీ డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు,మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, బిఆర్ఎస్ నాయకులు కొణతం లచ్చిరెడ్డి, కడియం వెంకట్ రెడ్డి,రాపోలు నవీన్ కుమార్,గుర్రం మార్కండేయ, ఇంజమూరి రాములు,రాజేష్,పార్టీ కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

**• 16 వాహనాలపై కేసులు నమోదు**



**మక్తల్, జనవరి 11 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణ కేంద్రంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ఎస్సై రేవతి ఆధ్వర్యంలో మక్తల్ పోలీసులు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి నెంబర్ ప్లేట్ లేని 16 వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించి సంబంధిత వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రేవతి మాట్లాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం వల్ల అవి దొంగతనాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉండటమే కాకుండా, ఇతర నేరాలకు ఉపయోగించే ప్రమాదం కూడా ఉన్నట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ఇది రోడ్డు భద్రతకూ, ప్రజా భద్రతకూ ముప్పుగా మారుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా నిబంధనలకు అనుగుణంగా నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులందరూ పోలీసులకు సహకరించి రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై రేవతి కోరారు.

# మట్టి పాత్రలనే వాడండి

**• కుమ్మరి సంఘం మండలం అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేషం**

**భువనగిరి, జనవరి 11(జనం సాక్షి) :** సాయి గణేష్ ఫంక్షన్ హాల్ వలిగొండ టౌన్ యందు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం 37 గ్రామాల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామ కమిటీలను వేసుకోవడం మండల కమిటీని వేయడం జరిగింది. మొదటగా వలిగొండ టౌన్ యందు ఎల్లమ్మ తల్లి దేవాలయం ముందు కుమ్మరులందరూ పూజలు చేసుకొని వలిగొండ టౌన్ బస్టాప్ నుండి ర్యాలీగా కులస్తులు అందరూ కుమ్మరి సంఘం (టి.ఆర్.కె.ఎస్) జండాల ప్రదర్శనతో "మట్టి పాత్రలని వాడాలి, ప్లాస్టిక్ వస్తువులను వాడవద్దు, మట్టి పాత్రలు ముద్దు, ప్లాస్టిక్ వద్దు, మట్టి పాత్రలనే వాడండి ఆరోగ్యంగా ఉండండి మానవాళికి ఆదర్శం కుమ్మరులు అని నినాదాలు ఇస్తూ ప్రదర్శన చేస్తూ ఫంక్షన్ హాల్‌కు చేరుకొని సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది, సభ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం (టి.ఆర్.కె.ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం హాజరై యాదాద్రి భువనగిరి జిల్లాలో త్వరలో జిల్లా బహిరంగ సభ పెడుతున్నామని తెలియపరిచినారు. రాష్ట్ర వృత్తిదారుల విభాగం ప్రధాన కార్యదర్శి గంగాధరి జంగయ్య, జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ఈ జిల్లాలో గ్రామ కమిటీలు పూర్తిగా వేయబడినాయి. మండల సర్వసభ్య సమావేశాలు జరుగుతున్నాయని తెలియపరిచినారు జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారు మా జిల్లాని ఆదర్శం చేసుకొని అన్ని జిల్లాలలో ఇదేవిధంగా గ్రామ కమిటీలు మండల కమిటీలు వేస్తూ రాష్ట్ర బహిరంగ సభ పెట్టి తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల ప్రయోజనాలు వర్తించేలా చూడాలని రాష్ట్ర కమిటీకి విన్నవించుకున్నాడు. జిల్లా కోశాధికారి తాడూరు ఆంజనేయులు, అసోసియేషన్ అధ్యక్షులు తాడూరు వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారుడు పోరండ్ల లింగయ్య, సలహాదారులు గంగాధరి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు దొమ్మాటి మహేష్, కార్యదర్శులు



తాడూరు గణేష్, జివిలికపల్లి విఠల్ స్వామి, సహాయ కార్యదర్శిలు బొడ్డుపల్లి సైదులు, అల్లం దుర్గం రమేష్, శనిగారపు పాండు, గంగాధరి దయాకర్, ప్రచార కార్యదర్శి గుమ్మడిల్లి భాస్కర్, లీగల్ సెల్ తాడూరు బాల మల్లయ్య, వలిగొండ మండలం అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశం,ప్రధాన కార్యదర్శి ఆరూరి వెంకటేశం, కోశాధికారి నానంచర్ల ఆంజనేయులు, గౌరవ సలహాదారులు గంగదారి బిక్షపతి, వలిగొండ టౌన్ అధ్యక్షులు పాలేర్ల మహేష్, ఉపాధ్యక్షులు నానంచెర్ల వెంకటేష్, మండల నాయకులు మాజీ సర్పంచులు బొడ్డుపల్లి కృష్ణ, మాసంపల్లి షెట్టయ్య మరియు నూతన సర్పంచులు తాడూరి లలిత లింగస్వామి, మాసంపల్లి తిరుమలేష్ వార్డు మెంబర్లు హాజరైనారు. వలిగొండ మండల సర్పంచ్ లో వార్డ్ మెంబర్లకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల కుమ్మర కుల బాంధవులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## 2026లో ఊహించని స్థాయికి బంగారం, వెండి!

**న్యూఢిల్లీ:**బంగారం, వెండి ధరలు భారీగా పెరగడం వల్ల సామాన్యులు వీటిని కొనుగోలు చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. అయితే ధైర్యం చేసి కొనుగోలు చేసినవారికి మాత్రం మంచి లాభమొచ్చింది. 2025లో అమాంతం పెరిగిన గోల్డ్, సిల్వర్ రేటు 2026లో కూడా అదే దూకుడును ప్రదర్శిస్తాయా? అనేది ఇప్పుడు ప్రశ్నార్థకం అయింది. నిజానికి 2026 ప్రారంభమై 10 రోజులు పూర్తి కావొచ్చింది. ఈ మధ్యలోనే 10 గ్రాముల గోల్డ్ రేటు భారతదేశంలో రూ.5000 పెరిగింది. దీంతో పసిడి ధర రూ. 1.40 లక్షలు దాటేసింది. ఇదిలాగే కొనసాగితే.. రాబోయే జూన్ నాటికి గోల్డ్ రేటు రూ.2 లక్షలకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు బంగారం ధరలు భారీ మొత్తంలో పెరగడం బహుశా ఇదే మొదటి సారి అని కూడా చెబుతున్నారు. 2023 నుంచి ఇప్పటి వరకు గోల్డ్ రేటు 140 శాతం పెరిగింది. వెండి ధరల విషయానికి వస్తే.. 2025 ప్రారంభంలో దాదాపు రూ. 90వేలు వద్ద ఉన్న సిల్వర్ రేటు.. 2026లో రూ.2.75 లక్షల వద్దకు చేరింది. ఇది త్వరలోనే మూడు లక్షల రూపాయలకు చేరే అవకాశం ఉందని కొందరి అంచనా.



భారతదేశంలో బంగారం ధరలు పెరగడానికి ప్రధాన కారణం.. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొత్త టారిఫ్ ప్లాన్స్. కొత్త టారిఫ్ ప్లాన్స్ వల్ల పెట్టుబడిదారుల్లో కొంత భయం మొదలైంది. దీంతో చాలామంది బంగారం మీద ఇన్వెస్ట్ చేయడానికి ఆసక్తి చూపారు. అమెరికా డాలర్ విలువ కొంత తగ్గడం, అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుదల.. మన దేశంలో కూడా గోల్డ్ రేట్లు పెరగడానికి కారణం అయింది. మన దేశంలో కూడా పెట్టుబడిదారులు రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిలో మాత్రమే కాకుండా.. బంగారం మీద కూడా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఎక్కడైనా కొంత నష్టాలు రావొచ్చు.. కానీ బంగారం మాత్రం ఎప్పుడూ పెరుగుతూ ఉంటుందనే కారణంగానే ఇన్వెస్టర్లు ఇటువైపు తిరుగుతున్నారు. ఇది కూడా బంగారం ధర పెరగడానికి కారణం అవుతోంది. భారతదేశంలో గోల్డ్ రేటు పెరగడానికి మరో కారణం ఏమిటంటే పండుగ సీజన్స్. పండుగల సమయంలో బంగారం కొంటే మంచిదని చాలామంది సెంటిమెంట్‌గా భావిస్తారు. దీంతో బంగారం కొనుగోళ్లు పెరిగే అవకాశం ఉంటుంది, ధరలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. మరోవైపు పెళ్లిళ్ల సీజన్ కూడా బంగారం ధరలకు ఆజ్యం పోసినట్లే అయింది. వెండి.. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి, టెలికాం, వైద్య సాంకేతికత, బయోఫార్మా వంటి పరిశ్రమలలో వివిధ ఉపయోగిస్తున్నారు. అంతే కాకుండా.. సౌర ఫలకాలు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ భాగాలలో కూడా సిల్వర్ కీలకంగా మారింది. ఇవన్నీ వెండి డిమాండును అమాంతం పెంచడంలో దోహం పడ్డాయి. ఇది ధరలను భారీగా పెంచే అవకాశం ఉందని చెబుతున్నారు.

# 'ఏఐ'ఓ లాభాల మూట

### అంతర్జాతీయంగా 25%.. దేశీయంగా 41% వినియోగం

**న్యూఢిల్లీ:**నిత్య జీవితంలోనూ కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత కీలకంగా మారుతోంది. ఐటీ ఉద్యోగాలకు సంబంధించిన సాంకేతికతగా మాత్రమే గతంలో దీనిని పరిగణించేవారు. ఇప్పుడు యువత తాము కొనుగోలు చేయదలచుకున్న కొత్త ఖరీదైన ఉత్పత్తుల సమాచారం కోసమూ ఈ సాంకేతికత సాయాన్ని కోరుకుంటున్నారు. తాము కొనుగోలు చేయదలచిన వస్తువులు, అలంకరణ సామగ్రి వంటి అంతాల్లో, ఏవైతే తమకు అనువైనవి, ఏ బ్రాండ్ బాగుంటుందో ఎంచుకునేందుకు ఏఐని వినియోగించుకోవడంలో భారతీయులు అగ్రస్థానంలో నిలుస్తున్నారని ఓ నివేదిక పేర్కొంది. వినియోగదారులకు నమ్మకమైన సలహాదారుగా ఏఐ పాత్ర ఉంటోందని క్యాప్‌జెమిని రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రూపొందించిన 'వాట్ మ్యాటర్స్ టు టుడేస్ కన్స్యూమర్ 2026' నివేదిక వివరించింది. 12 దేశాల్లోని 12,000 మంది వినియోగదారుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా, రూపొందించిన ఈ నివేదిక ప్రకారం.. తమకు వ్యక్తిగతంగా, ఇంట్లోకి ఏదైనా ఖరీదైన వస్తువు కొనేముందు నలుగురిని ఆరాతీయడం, అధికుల్లో ఉన్న అలవాటు. యువతరమైతే.. స్నేహితులను సంప్రదించకుండా ముందడుగు వేయరు. ఇప్పుడు వీరి సలహాదారుల్లో 'ఏఐ' కూడా చేరింది. సర్వేలో పాల్గొన్న భారతీయ వినియోగదారుల్లో 41% మంది ఏఐ షాపింగ్ టూల్స్ వినియోగిస్తున్నామని తెలిపారు. మరో 40% మంది భవిష్యత్తులో వీటిని వాడాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అంతర్జాతీయంగా చూస్తే, 2025 నాటికే ప్రతి నలుగురిలో ఒకరు జనరేటివ్ ఏఐ సాధనాలను, కొనుగోళ్ల కోసం వినియోగించారు. ప్రపంచంలోని మొత్తం వినియోగదారుల్లో సుమారు 31% మంది తమ కొనుగోలు నిర్ణయాల కోసం ఈ సాంకేతికతను వాడేందుకు సిద్ధంగా ఉన్నారు. హద్దులుండాలి..



షాపింగ్ అసిస్టెంట్లకు కచ్చితమైన హద్దులు ఉండాలని అధికులు భావిస్తున్నారు. భారత్‌లో 79% మంది వినియోగదారులు ఏఐ అసిస్టెంట్లు ఖర్చు పరిమితులు, వస్తువుల విభాగాల వంటి కఠిన నిబంధనలు విధించాలని కోరుకుంటున్నారు. ఏవైనా ఉత్పత్తులు లేదా డీల్స్ సిఫారసు చేసినప్పుడు, దానికి గల కారణాలను వివరిస్తే ఏఐపై నమ్మకం పెరుగుతుందని 80% మంది భారతీయులు అభిప్రాయపడ్డారు. కేవలం ధరపైనే ఆధారపడి వస్తువులను కొనడం లేదు. వివరాల వెల్లడిలో పారదర్శకత, నాణ్యతా ముఖ్యమేనని వినియోగదారులు భావిస్తున్నారు. ప్రకటనలను ఏఐ ద్వారా రూపొందించినప్పుడు, ఆ విషయాన్ని ఆయా బ్రాండ్లు స్పష్టంగా వెల్లడించాలని 74% మంది భారతీయులు కోరారు. వినియోగం పెరుగుతున్న కొద్దీ, డేటా భద్రతపైనా ఆందోళనలు పెరుగుతున్నాయి. 72% మంది భారతీయులకు తమ షాపింగ్ అలవాట్లను ఏఐ ఎలా సేకరిస్తుందన్నదానిపై అవగాహన లేదని నివేదిక స్పష్టం చేసింది. రుసుములు చెల్లించేందుకు వెనకడుగుఏఐ సేవలను వినియోగించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నా, వాటి కోసం ప్రత్యేకంగా రుసుము చెల్లించేందుకు అధికులు ఇష్టపడటం లేదు. ప్రపంచ వ్యాప్తంగా 19% మందే చాట్‌బోట్లు లేదా వర్చువల్ షాపింగ్ అసిస్టెంట్ల కోసం నెలవారీ చందా లేదా ఒకేసారి చెల్లింపు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మనదేశంలో 23% మంది వినియోగదారులు డబ్బు చెల్లించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మరో 23% మంది రాయితీ లేదా ఏదైనా రివార్డులు ఇస్తే ఆలోచి స్తామని తెలిపారు. జెన్ జీ చురుగ్గా

ఏఐ విప్లవానికి జెన్ జీ నాయకత్వం వహిస్తోంది. ప్రతి 10 మంది జెన్ జీలలో ఏడుగురు చురుగ్గా ఏఐ సాధనాలను అన్వేషిస్తున్నారు. వీరిలో 61% మంది ఇప్పటికే ఏఐ సాధనాలను వినియోగిస్తున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు రోజుకు కనీసం గంటపాటు ఏఐ టూల్స్‌తో గడుపుతున్నారు. వీటి వినియోగం 2023తో పోలిస్తే దాదాపు రెట్టింపైంది. ప్రపంచవ్యాప్తంగా స్వీడన్, సింగపూర్ దేశాల్లో గరిష్ఠంగా 66% మంది ఏఐని తమ జీవన శైలిలో భాగం చేసుకున్నారు.

## టెక్నో పెయింట్స్.. రూ.500 కోట్ల ఐపీఓ


హైదరాబాద్: రంగుల తయారీ, పెయింటింగ్ సేవలను అందించే హైదరాబాద్ సంస్థ టెక్నో పెయింట్స్ అండ్ కెమికల్స్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ద్వారా రూ.500 కోట్లు సమీకరించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం 2026-27 తొలి త్రైమాసికంలో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వద్ద ముసాయిదా (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేస్తామని, అనుమతులకు అనుగుణంగా సెప్టెంబరులో ఇష్యూ నిర్వహించాలన్నది కంపెనీ ప్రణాళిక అని సంస్థ వ్యవస్థాపకుడు, సీఎండీ ఆకూరి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. 2024-25 రూ.210 కోట్ల ఆదాయాన్ని ఆర్జించామని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.450 కోట్లు లక్ష్యమని వివరించారు. 2029-30లో రూ.2,000 కోట్ల వార్షికాదాయం సాధించాలనేది తమ ప్రణాళికగా పేర్కొన్నారు. రూ.90,000 కోట్ల స్థాయిలో ఉన్న దేశీయ రంగుల పరిశ్రమ, ఏటా 5-9% వార్షిక వృద్ధి సాధిస్తోందని తెలిపారు. రూ.200 కోట్లతో కొత్త ప్లాంట్లు: ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.200 కోట్లతో హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ప్లాంటు, ఉత్తర, పశ్చిమ భారత్‌లో రెండు ప్లాంట్లు నిర్మించబోతున్నట్లు శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 7 రాష్ట్రాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నామని, డిసెంబరు కల్లా మరో 5 రాష్ట్రాలకు విస్తరిస్తామన్నారు. 2026-27లో ఆగ్నేయాసియా దేశాల్లోకి అడుగు పెడతామని.. అవసరాన్ని బట్టి, అక్కడ ఒక ప్లాంటు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

## నిన్న క్రిస్టా.. నేడు ఫార్చ్యూనర్

### భారీగా పెరిగిన ధరలు!

భారతదేశంలో టయోటా కంపెనీ తన ప్యాసింజర్ వాహనాల ధరలను పెంచింది. దీంతో.. అత్యంత ప్రజాదరణ పొందిన పెద్ద ఎస్‌యూవీలలో ఒకటైన టయోటా ఫార్చ్యూనర్ రేటు గరిష్ఠంగా రూ. 74వేలు వరకు పెరిగింది. ధరల పెరుగుదల.. వేరియంట్లను బట్టి రూ. 51వేలు నుంచి రూ. 74వేలు మధ్య ఉంది. కాగా కంపెనీ లిమిటెడ్-రన్, డీలర్-లెవల్ లీడర్ వేరియంట్‌లను నిలిపివేసింది. ఫార్చ్యూనర్ ఛ లెజెండర్ వరుసగా రూ. 74వేలు రూ. 71,000 వరకు ధర పెరిగాయి. ఎంట్రీ-లెవల్ మాన్యువల్ వేరియంట్ ధర రూ. 51వేలు పెరిగింది. దీంతో ఈ వాహన ధర ఇప్పుడు రూ. 33.65 లక్షల నుంచి రూ. 34.16 లక్షలకు (ఎక్స్-షోరూమ్) చేరింది. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎంపీవీలలో ఒకటైన టయోటా ఇన్నోవా క్రిస్టా లోయర్ స్పెక్ ఉబీ వేరియంట్ ధరలు రూ.33,000 వరకు పెరిగాయి.









# బయో ఆయుధాల సృష్టికి సాంకేతికత దుర్వినియోగం!

**ముంబై:**కృత్రిమమేధ (ఏఐ) సాంకేతికతను ఎలా అభివృద్ధి చేసున్నారనే దగ్గర నుంచి, దేని కోసం వినియోగిస్తున్నారనే విషయం వరకు సంపూర్ణ పరిశీలన అవసరమని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తెలిపారు. సమాజ స్వరూపాన్ని గణనీయంగా మార్చే శక్తిగా ఏఐ అవతరించినా.. ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ప్రమాదంలో పడేసే తీవ్ర ముప్పులకూ ఇది కారణం అయ్యే ప్రమాదముందని తెలిపారు. బయో ఆయుధాల సృష్టికి ఇది ఊతం కావచ్చని, వివిధ రంగాల్లో భారీగా ఉద్యోగ తొలగింపులకు కారణం కావచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తన వార్షిక లేఖలో ఏఐపై ఆయన ఏమని పేర్కొన్నారంటే.. ప్రభుత్వంలో భాగం కాకుండానే రాజకీయ, ఆర్థిక, సామాజిక విధానాలపై ప్రభావం చూపించే కొన్ని రాజ్యాంగేతర శక్తులు (వ్యక్తులు లేదా సంస్థలు) బయోటెర్రరిజం ఆయుధాల సృష్టికి ఏఐ సాంకేతికతను దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. ఓపెన్ సోర్స్ ఏఐ ఉత్పత్తులు మరింతగా అందుబాటులోకి వస్తుండటం ఇందుకు దారితీయొచ్చు. కొత్త మహమ్మారి ప్రబలినప్పుడు, దానిని సమర్థంగా నియంత్రించే స్థితిలో ప్రపంచం లేదని 2015లోనే నేను హెచ్చరించాను. కొవిడ్ మహమ్మారి దీన్ని రుజువు చేసింది. కొత్త వైరస్‌ల పోరుకు ముందస్తుగా సన్నద్ధమయ్యింటే.. ప్రాణ నష్టాన్ని బాగా తగ్గించి ఉండేవాళ్లం. ఇలాంటి మహమ్మారి కంటే కూడా అత్యంత తీవ్రమైన ముప్పు, కృత్రిమ మేధ దుర్వినియోగం రూపంలో ఎదురుకావచ్చు. తీవ్రవాదులు హానికర బయో ఆయుధాల సృష్టికి ఓపెన్ సోర్స్ ఏఐ ఉత్పత్తులను ఉపయోగించుకునే ప్రమాదం ఉంది. ఏఐ సాంకేతికత వల్ల ఉద్యోగాల విపణిలో ఏర్పడుతున్న కుదుపును సమర్థంగా ఎదుర్కోవాలి. తక్కువ కార్మిక శక్తితో మరిన్ని వస్తువుల తయారీ, సేవలను అందించేందుకు ఏఐ ఉపయోగపడుతుంది. ఇప్పటికే సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ లాంటి విభాగాల్లో ఉద్యోగాల గిరాకీపై ప్రతికూల ప్రభావం పడుతోంది. రాబోయే ఐదేళ్లలో ఈ ప్రభావం మరింత పెరిగే అవకాశమూ ఉంది. ఈ మార్పులు చోటుచేసుకోవడం నా అంచనా కంటే ఆలస్యమైతే.. ఈ మార్పులకు తగ్గట్లుగా సన్నద్ధమయ్యేందుకు 2026ను ఉపయోగించుకోవాలన్నది నా సలహా. ఏఐ సామర్థ్యాలను ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కలిగే రీతిలో వాడుకోవడమే కీలకం. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను సృష్టించగలగడమూ ముఖ్యమని గ్రహించాలి.







## బియ్యం ఎగుమతులు భారీగా పెరిగాయ్

### గతేడాదిలో 215.5 లక్షల టన్నులకు చేరిక

ప్రభుత్వం ఆంక్షలు సడలించడంతో, గతేడాదిలో మనదేశం నుంచి బియ్యం ఎగుమతులు మళ్లీ భారీగా పెరిగాయి. 2025లో మనదేశం నుంచి 215.5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి అయినట్లు ఒక ఉన్నతాధికారి తెలిపారు. 2024లో ఎగుమతి అయిన 180.5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంతో పోలిస్తే, ఇవి 19.4% అధికం. బాస్మతీ యేతర బియ్యం ఎగుమతులు 25% వృద్ధితో 151.5 లక్షల మెట్రిక్ టన్నులకు, బాస్మతీ బియ్యం 8% పెరిగి 64 లక్షల మెట్రిక్ టన్నుల తరలి వెళ్లినట్లు వివరించారు. దేశీయంగా దిగుబడులు పెరిగినందునే, బియ్యం ఎగుమతులకు మన ప్రభుత్వం అనుమతించింది. దీంతో థాయిలాండ్, వియత్నాం దేశాల నుంచి బియ్యం ఎగుమతులు తగ్గాయని వెల్లడించారు. 2022లోనూ రికార్డు స్థాయిలో 223 లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసింది. తదుపరి దేశీయంగా ధరలు పెరిగినందున, బియ్యం ఎగుమతులపై ఆంక్షలు విధించినా, గతేడాది తొలగించింది. మనదేశం నుంచి బాస్మతీ యేతర బియ్యం బంగ్లాదేశ్, బెనిన్, కామెరూన్, ఐవరీ కోస్ట్, జిబౌటి, ఇరాన్ దేశాలకు ఎక్కువగా తరలి వెళ్తాయి. ప్రీమియం బాస్మతీ బియ్యాన్ని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్ అధికంగా కొనుగోలు చేశాయని వివరించారు. 'భారత్ ఎగుమతులు మళ్లీ పుంజుకోవడానికి తక్కువ ధరలు సహాయ పడ్డాయని ఇండియా ఇంటర్నేషనల్ రైస్ సమ్మిట్ సందర్భంగా ఓలం అగ్రి ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నితిన్ గుప్తా తెలిపారు.

## సేవా రుసుము వసూలు చేసిన రెస్టారెంట్లపై కొరడా

### సీసీపీఏ చర్యలు

**దిల్లీ:** చట్టాన్ని ఉల్లంఘించి, బిల్లుతో కలిపి సేవా రుసుము వసూలు చేస్తున్న 27 రెస్టారెంట్లపై చర్యలు తీసుకున్నట్లు కేంద్ర వినియోగదార్ల పరిరక్షణ ప్రాధికార సంస్థ (సీసీపీఏ) శనివారం తెలిపింది. ఒక్కో రెస్టారెంట్‌పై రూ.50,000 వరకు జరిమానా విధించినట్లు పేర్కొంది. తప్పనిసరి అని పేర్కొంటూ వినియోగదారుల వద్ద సేవా రుసుము వసూలు చేయడం అనైతిక వాణిజ్య విధానమని స్పష్టం చేసినట్లు వెల్లడించింది. వినియోగదార్ల నుంచి వసూలు చేసిన ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఆదేశించామని, ఆయా రెస్టారెంట్ల బిల్లింగ్ వ్యవస్థను సవరించాలని స్పష్టం చేశామంది. ప్రభుత్వ హెల్ప్‌లైన్ నంబరుకు వచ్చిన వినియోగదార్ల ఫిర్యాదుల ఆధారంగా సీసీపీఏ ఈ చర్యలు తీసుకుంది. కేఫ్ బ్లూ బాటిల్-పట్నా, చైనా గేట్ రెస్టారెంట్ ప్రై.లి. (బోరా బోరా)- ముంబయి వంటి పలు రెస్టారెంట్లు బిల్లులో 10 శాతాన్ని సేవా రుసుముగా ఏకపక్షంగా వసూలు చేస్తున్నాయని విచారణలో బయటపడింది. ఇది 2019 వినియోగదార్ల భద్రతా చట్టం, సీసీపీఏ నిబంధనలను ఉల్లంఘించడమే. జాతీయ వినియోగదార్ల హెల్ప్‌లైన్ (ఎన్‌సీహెచ్)కు వచ్చిన ఫిర్యాదులతో పాటు, సేవా రుసుము కలిపి ఉన్న ఇన్వాయిస్‌ల ఆధారంగా సీసీపీఏ చర్యలు తీసుకుంది.

## ఫోన్, ఇంటర్నెట్ వాడని అజిత్ ఢోబాల్..

### ఆ రెండూ లేకుండా రోజువారీ కార్యకలాపాలు ప్లాన్‌చేసుకుంటానని వెల్లడి

**ముంబై:**భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ ఫోన్, ఇంటర్నెట్ వాడరట. తన రోజువారీ కార్యకలాపాల్లో వాటికి చోటివ్వరట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. "నేను ఇంటర్నెట్ ఉపయోగించననే మాట నిజమే. ఫోన్ కూడా వాడను. కుటుంబ సభ్యులు, ఇతర దేశాల్లోని ప్రజలతో మాట్లాడేందుకు కొన్ని సందర్భాల్లో మాత్రమే ఉపయోగిస్తాను. అది కూడా అవసరం అనుకుంటేనే. నా రెండూ లేకుండా విధులు నిర్వర్తించేలా ప్లాన్ చేసుకుంటాను. కమ్యూనికేషన్‌కు చాలా మార్గాలు ఉన్నాయి. అందులో ప్రజలకు తెలియనివి ఎన్నో ఉన్నాయి. వాటిని కూడా పరిచయం చేయాలి" అని ఢోబాల్ సూచించారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.



**ఈ అలవాటును విడిచిపెట్టొద్దు**

1945లో ఉత్తరాఖండ్‌లో జన్మించిన ఢోబాల్.. 1968లో ఐపీఎస్‌లో చేరారు. విధుల్లో చూపిన ధైర్యసాహసాలకుగానూ కీర్తిచక్ర అందుకున్నారు. ఆ అవార్డు అందుకున్న పిన్నవయస్కుడైన పోలీసు ఆఫీసర్ ఆయనే కావడం విశేషం. మిజోరం, పంజాబ్, ఈశాన్య ప్రాంతాల్లో చోటుచేసుకున్న తిరుగుబాటు వ్యతిరేక ఆపరేషన్లలో కీలకంగా వ్యవహరించారు. కేరళ క్యాడర్‌కు చెందిన ఆయన నిఘా, అంతర్గత భద్రతా విభాగాల్లో ఎక్కువకాలం పనిచేశారు. జాతీయ భద్రతా నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. వాటిల్లో 2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 బాలాకోట్ స్ట్రైక్స్ ఉన్నాయి.

## సిరియాలోని ఐసిస్ స్థావరాలపై అమెరికా దాడులు

సిరియాలోని ఐసిస్ స్థావరాలపై అమెరికా దాడులు చేపట్టింది. ఉగ్రవాదులే లక్ష్యంగా విరుచుకుపడింది. గతనెలలో ఐసిస్ దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులు, పౌరుడు మృతి చెందారు. దీంతో తాజాగా ఆ దేశం ప్రతీకార దాడులు నిర్వహించింది. అమెరికా సైనికులకు హాని తలపెట్టిన వారిని వదిలేది లేదని అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు.



## స్టీల్, ప్రీకాస్ట్ నిర్మాణాలతో కాలుష్యానికి అడ్డుకట్ట! : పీయూష్

**ముంబై:**భవన నిర్మాణ సమయంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రీకాస్ట్, స్టీల్ నిర్మాణ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. నిర్మాణ సమయంలో వెలువడే దుమ్ము కాలుష్యానికి దారితీస్తుందన్నారు. వీటిని నగరం బయటకు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. "ప్రపంచవ్యాప్తంగా ఆర్‌ఎమ్‌సీ మిక్సర్లు కనిపించవు. స్టీల్, ప్రీకాస్ట్ నిర్మాణాలే ఉంటాయి. కానీ, కొంచెం ఖరీదు ఎక్కువ. వీటికి ఏమైనా రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వగలమా అని మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించాలని అనుకుంటున్నా" అని గోయల్ పేర్కొన్నారు. వీటిపై ఆంక్షలు విధించడానికి బదులు.. ఈ పద్ధతులను అవలంబించేందుకు బిల్డర్లను ప్రోత్సహించాలన్నారు. పీయూష్ నార్త్ ముంబయి లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే.

## క్యూబా ఇకపై ఒంటరే..

ఈ దాడిని క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్- కెనల్ ఖండించారు. హవానాలోని అమెరికా రాయబార కార్యాలయం ఎదుట వేలాది మంది పాల్గొన్న ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. క్యూబా చమురు అవసరాల్లో దాదాపు 30 శాతం వెనెజువెలా సరఫరా చేస్తుంది. ఇప్పటికే అస్థిరంగా ఉన్న క్యూబా విద్యుత్ వ్యవస్థ, ఇంధన సరఫరాలకు తాజా పరిణామం పెద్ద దెబ్బ అని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కేరళలోనూ అధికారంలోకి వస్తాం

తమ పార్టీ అమలు చేయబోయే భవిష్యత్తు ప్రణాళికలపై షా ప్రసంగించారు. "ఈ విజయంతో మన లక్ష్య సాధనకు ఓ ముందడుగు పడింది. మన పార్టీకి చెందిన వ్యక్తి ఏదో ఒక రోజు కేరళ సీఎం అవ్వడం ఖాయం. కేరళను పూర్తిగా అభివృద్ధి చేయడంతో పాటు జాతి వ్యతిరేకుల నుంచి రాష్ట్రాన్ని కాపాడటం ఎన్డీయే నేతృత్వంలోనే జరుగుతుంది. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడం ప్రధాని మోదీ ఆశయం. అది కేరళ అభివృద్ధితోనే సాధ్యమవుతుంది" అని అమిత్ షా ఉద్ఘాటించారు. అలానే ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాబల్యం తగ్గుతోందని, మరోవైపు దేశంలో కాంగ్రెస్ కూడా కనుమరుగవుతోందన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో 45 ఏళ్ల అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ఎదురుదెబ్బ తగిలింది. 101 వార్డుల్లో ఎల్డీఎఫ్ 29 గెలవగా, భాజపా నేతృత్వంలోని ఎన్డీయే 50 స్థానాల్లో విజయం సాధించింది.

# టిపిసిసి ఎస్సీ విభాగం చైర్మన్‌గా ఎమ్మెల్యే కవ్వంపల్లి

### కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఘన స్వాగతం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 10 (జనంసాక్షి) :** టిపిసిసి ఎస్.సి.విభాగం చైర్మన్ గా నియమితులై మొదటిసారి కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన మానకొండూర్ ఎమ్మెల్యే, డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణకి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం తెలియజేశారు. జిల్లా సరిహద్దు బెజ్జంకి నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల భారీ ర్యాలీతో నగరానికి చేరుకున్న కవ్వంపల్లి సత్యనారాయణని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ తదితర నేతలతో కలిసి శాలువాతో సత్కరించి గజమాలతో ఘన స్వాగతం తెలియజేశారు. అనంతరం ర్యాలీ ద్వారా కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకున్న కవ్వంపల్లి సత్యనారాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ క్యాబినెట్ లో ఒకే ఒక్క దళిత మంత్రి ఉండేవాడని, కానీ నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వంలో నలుగురు క్యాబినెట్ మంత్రులతో పాటు ఒక డిప్యూటీ సీఎం ఈ ప్రభుత్వంలో భాగస్వాములను చేసినట్టు తెలిపారు. మానకొండూరు ఎమ్మెల్యే, పిసిసి ఎస్.సి.సెల్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు మాట్లాడుతూ... నాపై విశ్వాసంతో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్ సి సెల్ చైర్మన్ గా నన్ను నియమి ంచిన జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ కి, రాహుల్ గాంధీకి, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. దళితులంతా ఏకమై 2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని, కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, నాయకులు ఎండి తాజ్, కొర్వి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, పులి ఆంజనేయులు గౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కర్రసత్య ప్రసన్న రెడ్డి, పురం రాజేశం, ఎస్ ఎల్ గౌడ్, గోపు మల్లారెడ్డి, కర్ర రాజశేఖర్ తో పాటు బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# ధర్మ స్వేచ్ఛకు అక్షర రూపమైన త్యాగమూర్తి గురు తెగ్ బహదూర్ జీ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) :** భారతదేశ ధర్మ రక్షకుడు. ధర్మ స్వేచ్ఛకు అక్షర రూపమైన త్యాగమూర్తి, మొగల్స్ నిరంకుశత్వంపై అలుపెరగని పోరాటాలు చేసిన వీరుడు. గురు తెగ్ బహదూర్ జీ" అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. 350 షాహిద్ దివాస్ శ్రీ గురు తేజ్ బహదూర్ మహారాజ్ విశాల్ కీర్తన దివాస్‌లో భాగంగా కరీంనగర్ లో జరిగిన ర్యాలీలో బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం మీడియా కు ఒక ప్రకటన విడుదల చేశారు. తేజ్ బహుదూర్ అసలు పేరు త్యాగమల్. మొగల్స్ కు వ్యతిరేకంగా జరిగిన యుద్దాల్లో ఆయన చూపిన ధైర్యసాహసాలు, తెగువకు నిదర్శనంగా ప్రజలంతా 'గురు తెగ్ బహుదూర్ జీ' (ఖడ్గ వీరుడు)గా పిలుచుకున్నారు. ఈ రోజు మనం ఒక మనిషిని గుర్తుచేసుకోడం లేదు. ఒక చరిత్రనొ ఒక త్యాగాన్నొ ఒక ధర్మ శిఖరాన్ని స్మరిస్తున్నాం. ఈ భూమ్మీద తన మతం కోసం కాదొ ఇతరుల మత స్వేచ్ఛ కోసం తల నరికి ఇచ్చిన ఒక్కే ఒక్కడు -- గురు తెగ్ బహదూర్ 1660ల కాలంలో దేశం భయంతో వణికిపోయింది. బలవంతపు మత మార్పిడులొ హింసొ అణచివేతొ కశ్మీర్ పండితులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ఆనంద్‌పూర్ సాహిబ్‌కు వచ్చి తెగ్ బహుదూర్ జీని కలిసి మత మార్పిళ్ల పేరుతో ఔరంగజేబు చేస్తున్న అరాచకాలను వివరిస్తూ కన్నీళ్లు చూసి వారి వేదనను విని అడిగాడొ "మీ మతాన్ని కాపాడటానికి త్యాగానికి సిద్ధమా?" "సిద్ధం!" అప్పుడు గురు తెగ్ బహదూర్ జీ అన్నారొ"ఒకవేళ నేను ఇస్లాం మతాన్ని అంగీకరిస్తే... మేమంతా మతం మారతాం" చెప్పండి."అని అన్నారట. అప్పుడు కశ్మీరీ పండిట్లంతా అదే మాట చెప్పడంతో ఔరంగజేబు గురుతెగ్ బహుదూర్ జీని ఢిల్లీకి పిలిపించి మతం మర్చుకోవాలని బలవంతం చేశాడటం. కానీ గురు తెగ్ బహదూర్ జీ ఏమన్నాడో తెలుసా? "ధర్మం మారదొ తల తెగినడ్డా సరే అని, ఒక్క క్షణం అంతా షాకొ ఔరంగజేబు ఎంత భయపెట్టినా తన మాట మార్చలేదు! ఆ రోజు గురువు తల నరికేశారొ కానీ ఏమి జరిగింది? ఒక తల పడిందొ కానీ లక్షల తలలు ఎత్తయ్యాయి! ఒక శరీరం పడిందొ కానీ దేశం నిలబడ్డది! అందుకే భారతదేశం ఆయనను పిలిచిం దొ"హింద్ కి చాదరు (భారతదేశానికి రక్షాకవచం) గురు తెగ్ బహూదర్ జీ త్యాగం వృథ కాలేదు... అదే త్యాగం గురు గోబింద్ సింగ్ జీ చేతుల్లో ఖడ్గమైంది. అదే త్యాగం. ఖాల్సా పంత్‌కు పునాది అయింది. అదే త్యాగం భారతదేశానికి ధర్మ స్వేచ్ఛను ఇచ్చింది. ఈ రోజుల్లో మనం ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయం వచ్చింది. మనం నిజానికి ఎంత ధైర్యంగా ఉన్నాం? అన్యాయం జరిగితే నిలబడుతున్నామా? ధర్మం కోసం త్యాగానికి సిద్ధమా? గురు తెగ్ బహదూర్ జీ మనకు చెప్పిన సందేశం ఒక్కటో "భయం ముందు లొంగొద్దు. "అన్యాయం ముందు మౌనం పాటించొద్ద."ధర్మం కోసం నిలబడు - ఒంటరిగా అయినా!" అని. చివరిగా నేను ఒకటే చెబుతానొ ఈ దేశం నిలబడింది. కత్తుల మీద కాదొ సింహాసనాల మీద కాదొగురు తెగ్ బహదూర్ లాంటి త్యాగమూర్తుల రక్తంపై! వారి బాటలో నడుస్తూ ధర్మ రక్షణకు పాటుపడతూ, న్యాయాన్ని, భారతీయతను కాపాడటమే అలాంటి మహానుభావుడికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది.

# మేడారం వనదేవతలను దర్శించుకున్న

## మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** మేడారం సమ్మక్క సారక్క వనదేవతలను ఆదివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు..ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కొండ సురేఖ లతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సమ్మక్క సారక్క దీవెనలతో సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# తెలంగాణ పల్లెల సంప్రదాయాలను మైమరిపించిన సంక్రాంతి వేడుకలు

### ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ



**కరీంనగర్, జనవరి 11 (జనంసాక్షి) :** తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను తలపించేలా ఐఎంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలు కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా సాగాయి. తెలంగాణ ఆచారాల ప్రకారం పిల్లలకు భోగిపండ్ల రువోత్సవం, సంప్రదాయ వంటకాలతో ఆడంబరంగా భోజన కార్యక్రమం నిర్వహించామని ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంక్రాంతి వేడుకలు కేవలం పండుగ పరిమితంగా కాకుండా మన సంస్కృతి, విలువలను భావితరాలకు పరిచయం చేసే వేదికలుగా నిలుస్తాయన్నారు. వైద్యులు తమ బిజీ వృత్తి జీవితంలో నుంచి కొంత విరామం తీసుకొని ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం మానసిక ప్రశాంతతనూ, సామాజిక అనుబంధాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు, సంప్రదాయ వస్త్రధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బొమ్మల కొలువు, భోగిమంటలు, గంగిరెద్దులు, హరిదాసు వేషధారణలతో పల్లె వాతావరణాన్ని సజీవంగా ప్రతిబిం బించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. ఈ వేడుకలకు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.కిషన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవడంలో ఇటువంటి సంఘాల పాత్ర కీలకమని ప్రశంసించారు. ఉమెన్స్ డాక్టర్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ స్వీటీ అనూప్, మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.ఎన్. రావు, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ శోభ, డాక్టర్ అలీమ్, డాక్టర్ ఎం.ఎల్.ఎన్. రెడ్డి ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

# ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం ప్రమాణ స్వీకారం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, 11 (జనంసాక్షి) :** ఐఎంఏ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా వైద్య శిబిరాలు నిర్వహించి మహిళల్లో ఎక్కువగా విస్తరిస్తున్న క్యాన్సర్ పరీక్షలు చేసి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి. కిషన్ మహిళ వైద్యులకు పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ లోని ఐఎంఏ హాల్లో ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళల్లో ఈ మధ్యకాలంలో క్యాన్సరైన బ్రెస్ట్, సర్వైకల్ పరీక్షలు నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే మహిళ వైద్యులు వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షురాలు సైతం మహిళలు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. ఇలాంటి పరిణామాలు జరగడం హర్షనీయమన్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బి. ఎన్.రావు మాట్లాడుతూ... కరీంనగర్లో రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయడం అభినందనీయమన్నారు. మహిళల్లో వస్తున్న వ్యాధులపై శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలకు బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ విభాగం రాష్ట్ర చైర్పర్సన్ గా ఎంపికైన డాక్టర్ వై. స్వీతిఅనుప్, కో చైర్ పర్సన్ గా డాక్టర్ పి. శోభారాణి, కన్వీనర్ గా డాక్టర్ ఝాన్సీ, అడ్వైజర్ గా డాక్టర్ పి. శ్రీలత రెడ్డి, మెంబర్గా డాక్టర్ ఎన్ కీర్తన యాదవులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎడవల్లి విజయేంద్ర రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఆకుల శైలజ, నాగసముద్రం మహేష్, కోశాధికారి నీలిమ, సీనియర్ వైద్యులు, హరికిషన్, విజయ మోహన్ రెడ్డి ,ఎంఎల్ఎన్ రెడ్డి, ఆలీం, సూర్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, సాయిని నరేందర్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# మంథని పట్టణ అభివృద్ధికి రూ. 45 కోట్ల నిధులు మంజూరు

### అభివృద్ధి పనులకు నేడు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపనలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి మంథని మున్సిపల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు అయ్యాయి. మంథని పట్టణ అభివృద్ధికి ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంథని పట్టణ అభివృద్ధి కొరకు సుమారు 45 కోట్ల వరకు నిధులను మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. సోమవారం వివిధ అభివృద్ధి పనులకు మంజూరు అయిన వాటికి మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నారు. అందులో కూచిరాజుపల్లి స్కూల్ వద్ద 4 కోట్ల 50 లక్షలతో నిర్మించబోతున్న ఆర్ అండ్ బీ అతిథి గృహానికి శంకుస్థాపన చేయనున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు కూచిరాజుపల్లి స్కూల్ వద్ద 60 లక్షలతో నిర్మించబోతున్న మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేయనున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు కూచిరాజుపల్లి స్కూల్ వద్ద 10 లక్షలతో నిర్మించబోతున్న కూచిరాజుపల్లి బస్టాండ్ శంకుస్థాపన, 10 లక్షలతో నిర్మించబోతున్న శ్రీరామ్ నగర్ బస్టాండ్ శంకుస్థాపన (భూమి పూజ) చేయనున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు కూచిరాజుపల్లి వద్ద 30 లక్షలతో నిర్మించబోతున్న ఈద్గా నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. బోయినపేట నుండి గంగపురి మీదికి 9 కోట్ల 30 లక్షలతో (6.00+3.30) నిర్మించబోతున్న బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఆర్ అండ్ బి పెద్దపల్లి రోడ్డు వద్ద నూతన కమ్యూనిటీ హాల్ వద్ద 20 లక్షలతో నిర్మించబోతున్న గంగాపురిలోని గౌతమి మేషన్ సంఘం (తాపి మేస్త్రి సంఘం) నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఓడేడు రోడ్డు గంగాపురి వద్ద 10 లక్షలతో నిర్మించబోతున్న బస్ స్టాండ్ కు భూమి పూజ చేయనున్నారు. ఓడేడు రోడ్డు గంగాపురిలో 20 లక్షలతో నిర్మించబోతున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్, ఎంపీపీఎస్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు శంకుస్థాపన, 45 కోట్ల 15 లక్షలతో నిర్మించ బోతున్న ఏటీసీ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్) ల్యాండ్ విసిటింగ్ చేయనున్నారు. వివిధ కుల సంఘాల కమ్యూనిటీ హాల్‌తో ఎల్ 1 మం జూరు అయిన రామగిరి, ముత్తారం, మంథని, కమాన్ పూర్ మండ లాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, కల్యాణలక్ష్మి చెక్కులు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. అదే విధంగా పట్టణంలో వివిధ పను లకు మంజూరైన నిధులు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపనలు చేయ నున్నారు. పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు మంథని పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ఈ రోడ్డు వెయ్యండి మహాప్రభో..!



**జిల్లెడ్ చౌదరిగూడ (జనంసాక్షి):** జిల్లెడ్ చౌదరిగూడ మండలో గ్రామాలకు ఎమ్మెల్యే నిధుల వర్షం కురుపిస్తున్నారు కాస్త ఈ రోడ్డు వైపు చుస్తే బాగుండు వీరన్నపేట్ గ్రామం నుంచి చేగిరెడ్డి ఘనపూర్ గ్రామం వరకు ఈ రోడ్డుగుంట పోవాలంటే కత్తిమీదా సాము చేయాలిసిందే గర్భిణి బలంతలు ఈ రహదారి గుంట పోవాలంటే నరకమే అని బిఆర్ఎస్ నాయకుడు సలీమ్ పేర్కొన్నారు. ఈ రహదారి మరమ్మతులు నిర్మాణం పనులు వెంటనే చెప్పటలని సలీమ్ పేర్కొన్నారు.

# యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

### యువ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 11 (జనంసాక్షి):** వేములవాడలో చలి తీవ్రతకు తట్టుకోలేక దేవాలయం సమీపంలో వున్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు గొడిశెల తిరుపతి దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,పోలీస్,ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు మరియు ఉద్యోగంలో చేరిన యువతీ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవ చేస్తున్న యువతను అభినందించారు. అనంతరం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ చలి తీవ్రత అధికంగా వున్న క్రమంలో అన్ని సౌకర్యాలు వున్న మనమే చలికి తట్టుకోలేక పోతున్నమని, రాత్రి వేళలో ఆలయ ఆవరణలో తిరుగుతూ ఎవరికైతే దుప్పటి లేదో వారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువ అవుతుంది కాబట్టి మీ మీ ఏరియాలలో ఎవరైనా అభాగ్యులు ఉంటే వారికి కప్పుకోడానికి దుప్పట్లు లేనట్టు అయితే దుప్పట్లు దానం చేసి మానవత్వం చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మధు మహేష్,యువ ఫౌండేషన్ ఉద్యోగులు రాజు, అరవింద్, అభ్యర్థులు మనోజ్, వినయ్,రామ్ కుమార్, మోహన్, రాహుల్, హేమంత్, రాకేష్, ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, చిన్నారులు సింధూజ,సిరి చందన, చరణ్ పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సహకారంతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు ఫయాజుద్దీన్



**బోధన్, జనవరి 11 (జనంసాక్షి) :** విద్యార్థులను ప్రోత్సహించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నతంగా ఎదగాలని ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఫయాజుద్దీన్ అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని ఓ ఫంక్షన్హాల్లో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఉర్దూమీడియంకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ఆప్షన్ వన్ గైడ్లను పంపిణీ చేశారు. ఇదే విధంగా పలువురు అందిస్తున్న వివిధ రకాల సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యకే ప్రాధాన్యత ఉందని, ఈ విషయాన్ని విద్యార్థులు గుర్తించాలని, అదే విధంగా విద్యార్థుల తల్లి దండ్రులు కూడా గుర్తించాలని ఆయన అన్నారు. ఇందులో భాగంగా 8 ప్రభుత్వ పాఠశాలలు, 5 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఈ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కర్యాక్రమంలో ఫయాజుద్దీన్, నిజామాబాద్ పట్టణ అధ్యక్షుడు షకీల్ అహ్మద్ ఫాజిల్, స్థానిక పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాజ్ అలీతో పాటు అహ్మద్ బిన్ మోసీన్, హాజీ, సమీర్, అఖీల్, వలీయుద్దీన్, ఉమర్, రాశేద్, అబ్దుల్ రషీద్ అలీం, అల్తాఫ్, ఆయూబ్, సమీ, పలువురు విద్యార్థులు, వారి తండ్రులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సీరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 11 (జనంసాక్షి):** పేద ప్రజల ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ అర్బన్ మండలం పరిధిలో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు రూ 7 లక్షల 95 వేలు,వేములవాడ రూరల్ మండల పరిధి లోని 30 మంది లబ్ధిదారులకు రూ 8 లక్షల 91 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పేద ప్రజలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

**శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సేవలో ప్రభుత్వ విప్**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోదా దేవి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అయన వెంట అర్బన్ మండల కాంగ్రెస్ సర్పంచ్లు,నాయకులు పాల్గొన్నారు.

# పేదవారికి సేవ చేస్తే దేవునికి పూజ చేసినట్టు

### రాష్ట్ర నీఫా సెక్రెటరీ, మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్




**కరీంనగర్, జనవరి 11 (జనంసాక్షి) :** యువతకు ప్రేరణ భార త దేశ సాంస్కృతి సాంప్రదాయాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయ గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద 163వ జయంతి జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమాన్ని తీగలగుట్టపల్లి 2వ డివిజన్, నీఫా రాష్ట్ర సెక్రెటరీ, మాజీ కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇందులో రాష్ట్ర బాధ్యులు ఎన్వైపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి, ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు యాదవ రాజు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి అదేవిధంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... మానవ సేవయే మాధవ సేవగా దేవుని చూడాలనుకుంటే పేదవాని హృదయంలోనే పేదవానికి సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్టే అని ప్రతి ఒక్కరూ భావించుకోవాలని గుడిమెట్లో ముందు అడుక్కుంటున్నటువంటి పేదవారికి దానం చేయాలి కానీ గుళ్లో ఉన్నటువంటి ఆ భగవంతుడు ఏ రూపంలో ఉంటదో తెలియదు వారికి పూజలు మాత్రమే కానీ సేవ పేదవారికి చేయాలి అందుకని గత 25 సంవత్సరాల నుండి ఈ దేశంలో అనేక రాష్ట్రాల యందు నా వంతుగా నేను జాతి సమైక్యత మతసామరస్యం శాంతి సద్భావన అనేక ప్రభుత్వ కార్యక్రమాలు మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణ అనేక స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రకృతి వైపరీత్యాలలో కూడా నా వంతుగా నేను సేవ చేస్తూ ఈ మధ్యకాలంలో కామారెడ్డిలో జరిగినటువంటి వరద బీభత్సానికి విలువలు అయినటువంటి పట్టణ ప్రజలకు చేయూతనివ్వడం జరిగినది అదియే స్వామి వివేకానంద చెప్పినటువంటి మాట బాట ప్రేరణ కాబట్టి ప్రతి ఒక్కరు ఈ సమాజం మనది ఈ దేశం మనది బాధ్యత గల పౌరులం మనం కాబట్టి సమసమాజ నిర్మాణం కోసం మన మంతా కలిసి కట్టుగా శాంతియుత సమాజం కోసం కృషి చేయ వలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని వారు సందేశం ఇచ్చారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ... అనేక సంద ర్భాల్లో కొంతమంది పేదవారు సమస్యలను గుర్తించి ఈ మధ్య కాలంలో నీకు ఆధ్వర్యంలోనే రక్తదాన శిబిరాలను నిర్వహిం చడం జరిగినది. నా ఆధ్వర్యంలోని వారు తెలియజే యండి ఇదంతా స్ఫూర్తి వివేకానందులు మహనీయులు ఇచ్చిన టువం టి స్ఫూర్తి తోటి సమాజం అంకితమై పనిచేస్తున్నామని తెలిపారు.

# సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలి

### ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ చైర్మన్, పాలకవర్గం కృషి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచించారు. తన వంతు సహకారం ప్రభుత్వపరంగా ఎప్పుడూ ఉంటుందని మంత్రి వారికి హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిళ్ల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి 3 జీఎం లలిత్ కుమార్, ఆలయ ఈవో రాజ్ కుమార్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, సుందిళ్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ జనగామ సదానందం, ఆలయ అర్చకులు జయంత్ శర్మ , కాంగ్రెస్ పార్టీ సుందిళ్ల గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ కృష్ణతో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి**

**గద్వాల నడిగడ్డ ,జనవరి 11(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడో మహాసభకు ముఖ్య అతిథులుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు నిజాయితీతో కృషి చేయాలని ఆయన కోరారు. ఆదివారం గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జోగులాంబ గద్వాల జిల్లా మూడో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను బయట పెట్టి సమాజ హితం కోసం పాటు పడాలని అన్నారు. తన పరిధిలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

**జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్**

వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య.జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చి రెండేండ్లు అవుతున్నా జర్నలిస్టులకు ఇప్పటి వరకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండేండ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అక్రెడిటేషన్ల జీవో 239కి బదులు ఇటీవల 252 జీవో జారీ చేసిందని,కొత్త రూల్స్‌తో జర్నలిస్టులను అయోమయానికి, ఆందోళనకు గురి చేసిందని అన్నారు. తప్పుల తడకగా ఉన్న ఈ జీవోను వెంటనే సవరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, ఈ సంఘం జర్నలిస్టులకు అండగా ఉంటుందని మామిడి సోమయ్య అన్నారు. సంఘాన్ని బలోపేతం చేసి సమస్యలపై పోరాడేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు ప్రసంగించారు. జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ గిరిబాబు అధ్యక్షతన జరిగిన మహాసభలో ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు అక్బర్ బాష,వనపర్తి జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) జోగులాంబ గద్వాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికయింది. జిల్లా అధ్యక్షుడిగా బి. గిరిబాబు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు,సురేష్, కె.వెంకటేష్,కేబీ తిమ్మప్ప, మహబూబ్,కార్యదర్శిగా జి.నాగరాజు, సంయుక్త కార్యదర్శులుగా మోయిజ్,రవిప్రకాష్, సిరిగిరి కృష్ణ, కోశాధికారిగా బీసన్న,కార్యవర్గ సభ్యులుగా ఇబ్రహీం, ఎం.నర్సింహులు, రాఘవేందర్, నర్సింహ్మా, నరేష్, దేవేందర్ రెడ్డి,బి.వెంకటేష్, భీముడు, గిడ్డారెడ్డి, ప్రభాకర్, కిష్టన్న, రామకృష్ణ, దేవరాజు, విష్ణువర్ధన్ గౌడ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అక్బర్ బాష, వెంకట్రావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎం.నర్సింహులు ఎన్నికయ్యారు.ఎమ్మెల్యే తో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ పచ్చర్ల శ్రీధర్ గౌడ్. పటేల్ ప్రభాకర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి. బిజ్జారం సర్పంచ్ భర్త శ్రీనివాస్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి సత్య రెడ్డి నాయకులు వివిధ ప్రాంతాల వచ్చిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై కేంద్రం భారీ కుట్ర

- **పేద ప్రజల జీవితాల్లో వలసలు ఆపి వెలుగులు నింపిన 100 రోజుల పని**
- **ప్రజలకు అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదు.**

**వికారాబాద్ జనవరి 11, (జనంసాక్షి):** దేశంలో బడాకంపెనీలకు మేలు చేసి, పేద ప్రజలు బతుకుదెరువుకు కన్నం వేసి మళ్ళీ వలసలు వెళ్లే రోజులు తిరిగి తీసుకొచ్చేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వికారాబాద్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యూబ్ అన్సారీ ఆందోళన వ్యక్తం చేశారు, ఆదివారం నాడు ఆయన జనంసాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ... పేదలపై కక్షతోనే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మారుస్తున్నారని నిబంధనల మార్పు పేరుతో ఈ పథకాన్ని శాశ్వతంగా కనుమరుగు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని, అధికారం ఉందని, మెజారిటీ ఉందని చట్టసభలను ఉపయోగించుకుని పేదలను అణచివేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ పథకం ఎందరో పేదల జీవితాల్లో మార్పు తెచ్చిందని గుర్తుచేశారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్నే మార్చేయాలని బిజెపి భావించిందని, కానీ ప్రజలు అప్రమత్తమై వారిని 240 సీట్ల వద్దే నిలువరించారన్నారు. తద్వారా కార్పొరేట్లకు దేశాన్ని కట్టబెట్టే ప్రయత్నం తాత్కాలికంగా ఆగిపోయిందని తెలిపారు. దేశంలో ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో బతుకుదెరువు లేక వలసలు వెళ్లేవారని నాటి యూపీఏ ప్రభుత్వం 100 రోజుల పని దినాలు వంద రూపాయల కూలి డబ్బులు నేరుగా లబ్ధిదారులకు చెల్లించేవిధంగా వేసవి కాలంలో ప్రజలకు పని కల్పించి ఆదుకునే సంకల్పం విజయవంతంగా సాగిందని, గ్రామీణ స్థాయిలో గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ పేరు చిరస్థాయిగా నిలిచిపోయిన విషయాన్ని జీర్ణించుకోలేని బిజెపి కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసే ప్రక్రియకు పూనుకోవడం సరికాదని, దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే ప్రజలు క్షేమంగా ఉన్నారని, ప్రజలకు అన్యాయం జరుగుతుంది అంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పై కేంద్రం తీసుకునే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# ఇబ్రహీంపట్నం మండలంలో విద్యుత్ కష్టాలు

ఇబ్బందులు పడుతున్న రైతులు

**ఇబ్రహీంపట్నం, జనవరి 11 (జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం మండలంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల యాసింగ్ పంటలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇబ్రహీంపట్నంలో స్థానికంగా ఉన్న ఒక రైతు స్తంభాల కోసం డీడీలు కట్టి నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు స్తంభాలు ఏర్పాటు చేయలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు స్తంభాల ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏ ఈ విద్యుత్ కాంట్రాక్టర్ ఆశు బాయ్ ని ఆదేశించిన సదరు కాంట్రాక్టర్ ఇప్పటికీ స్తంభాలు ఏర్పాటు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి స్తంభాలు ఏర్పాటు చేయాలని రైతు వేడుకుంటున్నాడు



# నేడు, రేపు మెగా ఈ-వేస్ట్ సానిటేషన్ డ్రైవ్

**జీహెచ్ఎంసీ కమిషనర్**




**హైదరాబాద్, 11 జనవరి (జనంసాక్షి) :** స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా మెగా ఈ-వేస్ట్ శానిటేషన్ డ్రైవ్ ను జనవరి 12, 13 తేదీల్లో నగరవ్యాప్తంగా 300 వార్డుల్లో నిర్వహించనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. ఈ డ్రైవ్ ద్వారా ప్రజల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడంతో పాటు, నివాస, వాణిజ్య, ప్రజా ప్రాంతాల నుంచి ఈ-వేస్ట్‌ను సేకరించి శాస్త్రీయంగా ప్రాసెస్ చేస్తారు. ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, టీవీలు, బ్యాటరీలు, యూపీఎస్‌లు, పవర్ బ్యాంకులు వంటి వివిధ రకాల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఈ డ్రైవ్ లో సేకరించనున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది, ఆర్‌డబ్ల్యూఏలు, ఎన్‌జీవోలు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడు తున్నారు. ప్రతి వార్డులో తాత్కాలిక ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలను గుర్తించారు. ఈ డ్రైవ్ ను విజయవంతం చేయాలని జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, పారిశుద్ధ్య అధికారులకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు.

**నగరవ్యాప్తంగా విస్తృత ప్రచారం**

కమిషనర్ ఆదేశాల మేరకు మెగా ఈ-వేస్ట్ సానిటేషన్ డ్రైవ్ ను సక్సెస్ చేసేందుకు నగర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అన్ని జోన్లు, సర్కిల్‌లలో క్షేత్ర స్థాయిలో మైకల డ్రైవ్ ప్రాధాన్యత ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహి స్తున్నారు.

# కిష్టారెడ్డిపేట్‌ను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాల్సిందే

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్**




**సంగారెడ్డిప్రతినిధి, జనవరి 11(జనంసాక్షి):** కిష్టారెడ్డి పేట్ మరియు మండలంలోని అన్ని గ్రామాలు కలుపుతూ ప్రత్యేక డివిజన్ గా ప్రకటించాల్సిదే నని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పటానచెరు నియోజకవర్గం ఇంచార్జి అదెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. కిష్టారెడ్డి పేట్ డివిజన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలనీ డిమాండ్ తో రెండవ రోజు దీక్ష కార్యక్రమం సందర్శించి సంగీభావం ప్రకటించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఇష్టరీట్టిన డివిజన్లు ప్రకటించి చేతులు దులుపు కున్నారని ఎప్రతిపదికన డివిజన్ ప్రకటించారో ప్రభుత్వానికి కూడా అవగాహనా లేకు ండ అధికారుల ఇష్టరీట్టిన డివిజన్లు ప్రకటించారాని, ఈవిషయం పై బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 120000 ఓట్లు ఉన్న అమీన్ పూర్ ను కేవలం రెండు డివిజన్లు ప్రకటించడం దారుణమని తెలిపారు. తక్షణమే ప్రజల డిమాన్డ్ మేరకు కిష్టారెడ్డి పేట్ డివిజన్‌గా ప్రకటించాపోతే ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. దీక్షలో బీజేపీ నాయకులు ఎడ్ల రమేష్ ఈర్ల రాజు సహదేవ అఖిల పక్షం నాయకులు దేవానంద్ ప్రశాంత్‌రెడ్డీ తులసిరెడ్డి మొదలగు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కొడంగల్ విద్యార్థి



**కొడంగల్ ,జనవరి11(జనంసాక్షి):** ఈ నెల 13న కర్ణాటక లోని మంగళూరు వద్ద గల అల్వాస్ కళాశాలలో జరిగే ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో బి ఎస్సీ ఎం.పి. సిఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అల్వాల సాయికిరణ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియ జేశారు. సాయికిరణ్ పాలమూరు విశ్వ విద్యాలయం నుండి అథ్లెటిక్స్ విభాగంలో షాట్ పుట్ పోటీల్లో పాల్గొంటాడని, బెంగళూరు లోని రాజీవ్ గాంధీ విశ్వ విద్యాలయం ఈ క్రీడల్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా సాయికిరణ్ ను ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# వరి నారు.. చలికి బేజారు



- **ఎదగని పైరును చూసి రైతు దిగాలు**
- **వాతావరణ మార్పులే కారణమంటున్న అధికారులు**

**వెల్దుర్తి జనవరి 11 (జనంసాక్షి):** యాసంగి సీజన్ ప్రారంభమై నెల గడుస్తున్నా వేసిన వరినారు మాత్రం ఏ మాత్రమూ ఎదగడం లేదు. ఎన్నిమార్లు మందులు పిచికారీ చేసినా ఫలితం శూన్యమే. ప్రస్తుత పరిస్థితి రైతన్నలకు అగ్నిపరీక్షగా మారింది. సంక్రాంతిలోపే వరి నాట్లు వేయాల్సి ఉండగా.. సుమారు 40 రోజులు గడుస్తున్నా వరినారుమడ్లు ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మారాయి. వాతావరణంలో వచ్చిన పలు మార్పులేనని అధికారులు సూచిస్తుండగా.. అన్నదాతలు మాత్రం దిగాలు ఉండిపోతున్నారు. వర్షాకాలంలో అకాల వర్షాలకు పంట దిగుబడి తగ్గిన రైతులు.. యాసం గిపై ఆశలు పెట్టుకోగా చలితీవ్రత పెనుప్రభావమే చూపుతోంది. ఎన్నో ఆశలతో వరి నార్లు విత్తుకుందామని ఎదురుచూస్తున్న క్రమంలో ప్రకృతిలో మార్పులు రైతులను కుదేలు చేస్తున్నాయి. నెల దాటిపోయినా వరినార్లు పెరగకపోవడంతో వెల్దుర్తి మండలంలోని ఆయా గ్రామాల రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి రైతులకు మేలు చేసే చర్యలు చేపట్టాలని పలువురు విన్నవిస్తున్నారు.



# కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

**కుత్బుల్లాపూర్ జనవరి 11 (జనంసాక్షి) :** కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అభివృద్ధికి బాసటగా నిలవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. ఆదివారం గాజుల రామారం డివిజన్ పరిధిలోని చేన్న కేశవ నగర్ లో నూతనంగా ఏర్పాటు అయిన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రజలకు, నాయకులకు మధ్య వారధలుగా ఉంటూ కాలనీలను అభివృద్ధి పరుచుకోవాలని సూచించారు. రాజకీయాల కతీతంగా కాలనీలో అభివృద్ధికి తాను తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ గాజులరామారం డివిజన్ అధ్యక్షులు విజయ రామిరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, చెన్నకేశవ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, పురుషోత్తం, సంయుక్త కార్యదర్శి బాలాజీ, భూపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు రాంభూపాల్ చౌదరి, కిషోర్ కుమార్, వేణుమాధవ్ పాల్గొన్నారు.



## వీకెండ్ డ్రైవ్‌లో షరా మామూలే...

# ఏ మాత్రం అదరని మందుబాబులు

### సైబరాబాద్‌లో పోలీసుల వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో... 137మంది కేసు నమోదు





**శేరిలింగంపల్లి, జనవరి 11(జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యధావిధిగా శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ను సైబరాబాద్ కమిషనరేట్ పరిధి ట్రాఫిక్ విభాగం పోలీస్ అధికారులు నిర్వహించారు. ప్రతివారం నిరాటంకంగా డ్రంకెన్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కొనసాగుతున్నా మందు బాబులు షరా మామూలే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మొత్తం 137 మందిపై కేసు నమోదు కావడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తూ శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విభాగం పోలీసుల వీకెండ్ స్పెషల్ డ్రైవ్ ను విస్తృతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాల నడుపుతున్న వ్యక్తులు మొత్తం 137 మంది వాహనదారులు, వ్యక్తులు మోతాదుకు మించి మద్యాన్ని సేవించి పట్టుబడగా ఇందులో 99 మంది ద్విచక్ర వాహనాల డ్రైవర్లు, 05 మంది ఆటో రిక్షా డ్రైవర్లు, త్రీ వీలర్ వాహనదారులు కాగా 39 మంది కార్లను, ఇతర ఫోర్ వీలర్ లను నడుపుతున్న డ్రైవర్లు అలాగే ఓ వ్యక్తి హెవీ వెహికల్ ను నడిపిస్తున్న డ్రైవరు ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఇందులో 108 మంది బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ తో పట్టుబడడం జరిగిందని, దీనిని కనిష్ఠంగా 35 ఎంజి/100 ఎంఎల్ నుండి 200 ఎంజి/100 ఎమ్మెల్ వరకు, 16 మంది 201 ఎంజి/100 ఎమ్ఎల్ నుండి 300 ఎంజి/100 ఎం ఎల్ మద్యం సేవించడం జరిగిందని, అలాగే 13 మంది 301 ఎంజి/100 ఎమ్మెల్ నుండి 500 ఎంజి/100 ఎమ్మెల్ వరకు మద్యాన్ని సేవించి పట్టుబడడంపట్ల ట్రాఫిక్ విభాగం పోలీస్ అధికారులు ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పట్టుబడిన వారందరినీ హైకోర్టు లో ప్రవేశపెట్టగా 23 మందికి నగదు పెనాల్టీ ని విధించగా 33 మందికి జరిమానా, సామాజిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.

# క్రీడల్లో యువత రాణించాలి



**షాద్ నగర్ (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో గ్రామా సర్పంచ్ చిల్కమర్రి రాజగోపాల్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి బూర్గుల గ్రామం నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. టోర్నమెంట్ ప్రారంభ వేడుకలో గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, స్నేహభావం, ఐక్యతను పెంపొందిస్తాయన్నరు. ఈ పోటీల ద్వారా గ్రామ యువతలో ప్రతిభ వెలుగులోకి వస్తుందని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతి మ్యాచ్ ఉత్సాహంగా సాగుతూ ప్రేక్షకులను అలరిస్తోంది. గ్రామంలో ఈ తరహా క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని గ్రామస్తులు, క్రీడాకారులు అభిప్రాయపడ్డారూ మొదటి బహుమతి గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి రెండవ బహుమతి వార్డ్ మెంబర్ లింగారం సంతోష్ కుమార్ గౌడ్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాచారం హరికృష్ణ గౌడ్, బ్యాట్స్, బాల్స్, టీ షర్ట్స్ అందించిన వారిలో కాశిరెడ్డిగూడ గ్రామా సర్పంచ్ లింగారం రామలింగంగౌడ్, పుల్లని జంగయ్య, చక్కటి ప్రభాకర్, పుల్లని జగన్, ఎన్.పవన్ కుమార్, జంగయ్య, ఎల్ శేఖర్, హరిశ్వర్, జి రమేష్, పి శివకుమార్, ఆర్గనైజర్స్, పవన్, జగన్, బహుమతులు అందించారు.

# ఓసీ సింహగర్జనలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి (జనంసాక్షి) :** ఓసీల డిమాండ్లను, కోర్కెల ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఓసి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన సింహ గర్జన సభకు హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలు, అన్ని కమ్యూనిటీల సమావేశాలకు హాజరవు తున్నామని, అదే విధంగా ఓసీల సమస్యలు, కోరికలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ సభలో మాజీ శాసనసభ్యులు టి.రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎవ రు దేశవ్యాప్తం గా కోరుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఈబిసి ప్రవేశపెట్టి దేశ వ్యాప్తంగా ఓసీలకు కొంత ఊరట కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ కన్వీనర్ గోపు జైపాల్ రెడ్డి, గంగు ఉపేంద్ర శర్మ, జిల్లాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కి రూ.2 లక్షలు కోల్పోయిన మహిళ

**2025లో జరిగిన ఘటన**

**ఆలస్యంగా వెలుగులోకి**

**రామకృష్ణాపూర్, జనవరి 11(జనంసాక్షి):** రామకృష్ణాపూర్ పట్టణ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ సైబర్ నేరగాళ్ల మోసానికి గురై సుమారు రూ.2 లక్షలు కోల్పోయిన ఘటన గత సంవత్సరం 2025లో జరగగా, తాజాగా వెలుగులోకి వచ్చింది. పిర్యాదురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రామకృష్ణాపూర్ ఎస్.ఐ. భూమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వివరాల ప్రకారం గత సంవత్సరం పిర్యాదురాలి మొబైల్ వాట్సాప్ నంబర్‌కు గుర్తుతెలియని నంబర్ నుంచి మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్‌లో రెస్టారెంట్లకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇవ్వడం ద్వారా డబ్బులు సంపాదించవచ్చని నమ్మించారు. అనంతరం టెలిగ్రామ్ లింక్ పంపి, అందులో వివిధ టాస్కులు ఇవ్వడం ప్రారంభించారు. మొదట చిన్న మొత్తాలు జమ చేయించి, ఆ తర్వాత ఎక్కువ మొత్తంలో డిపాజిట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించారు. వారి మాటలు నమ్మిన మహిళ తొమ్మిది దఫాలుగా సుమారు రూ.2 లక్షల వరకు వారు పంపిన లింక్ ద్వారా డబ్బులు బదిలీ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు తిరిగి రాకపోవడంతో టెలిగ్రామ్ ద్వారా సంప్రదించగా, నిందితులు ఆమె వాట్స్ యాప్ నంబర్‌ను బ్లాక్ చేయడంతో తాను మోసపోయినట్లు గ్రహించినట్లు తెలిపింది. వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా, సైబర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. భూమేష్ మాట్లాడుతూ.. రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలు గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దని హెచ్చరించారు. అలాగే గుర్తుతెలియని యాప్‌లు, ఆన్‌లైన్ లింకులు, మోసపూరిత కాల్స్‌కు స్పందించరాదన్నారు. అటువంటి లింకులపై క్లిక్ చేస్తే సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారం సేకరించి, బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను దోచుకునే ప్రమాదం ఉందని తెలిపారు. అంతేకాకుండా ఫొటోలు మార్ఫింగ్ చేసి, కాంటాక్ట్ నంబర్లకు అసభ్యకరమైన ఫొటోలు, వీడియోలు పంపి బెదిరింపులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మొబైల్ వినియోగదారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.



జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
12 జనవరి 2026

# తలసేమియా రహిత తెలంగాణ సాధిద్దాం

- అందరం కలిసి పనిచేసి, 2035 నాటికి లక్ష్యాన్ని చేరుకుందాం
- ఏసియన్ తలసేమియా కాన్‌క్లేవ్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ
- పేషెంట్లకు చికిత్స అందించేందుకు మరో 3 సెంటర్ల ఏర్పాటు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణను దేశంలోనే మొట్టమొదటి తలసేమియా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. తలసేమియా అండ్ సికిల్‌సెల్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కమల హాస్పిటల్‌లో నిర్వహిస్తున్న ఏసియన్ తలసేమియా కాన్‌క్లేవ్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేషెంట్లు, దేశ, విదేశాల నుంచి వచ్చిన డాక్టర్లు, ఇతర నిపుణులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా, హీమోఫీలియా వంటి వ్యాధులు కేవలం వైద్యపరమైన నిర్ధారణలు మాత్రమే కావని, అవి బాధిత కుటుంబాలను, సమాజాన్ని జీవితకాలం వెంటాడే తీవ్రమైన సవాళ్లు అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రక్తసంబంధీకుల మధ్య వివాహాలు (మేనరికం) చేసుకోవడం వల్ల తల్లిదండ్రుల నుంచి పిల్లలకు ఈ జన్యుపరమైన వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. దీనిని నివారించడానికి ముందస్తు స్క్రీనింగ్, కౌన్సిలింగ్, సామాజిక అవగాహన కల్పించడమే సరైన మార్గమని, నివారణే అత్యుత్తమ చికిత్స అని ఆయన పేర్కొన్నారు.

### త్వరలో మరో 3 సెంటర్ల ఏర్పాటు

తెలంగాణ ప్రభుత్వం ఈ వ్యాధుల నియంత్రణకు, బాధితుల సంక్షేమానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్స అందిస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తలసేమియా, సికిల్‌సెల్ సొసైటీ సహకారంతో మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో విజయవంతంగా ప్రతి గర్భిణీకి పరీక్షలు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తలసేమియా బాధితులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు ఇప్పటికే ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో డే కేర్ సెంటర్లను నిర్వహిస్తున్నామని, త్వరలో ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్‌లలో అదనపు కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి వెల్లడించారు.

### 11 లక్షల మందికి స్క్రీనింగ్

రాష్ట్రంలో సికిల్‌సెల్ వ్యాధిని గుర్తించేందుకు ఇప్పటివరకు 11 లక్షల మందికి పైగా స్క్రీనింగ్ పూర్తి చేశామని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందిస్తున్నామని మంత్రి తెలిపారు. నిమ్స్ హాస్పిటల్‌లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి అత్యాధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

### టెస్టులన్నీ ఫ్రీగా చేయిస్తాం

తెలంగాణ హెల్త్ విజన్ 2047లో భాగంగా అందరికీ అందుబాటులో మెరుగైన వైద్యాన్ని అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందిస్తూ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని గుర్తుచేశారు. టీ---డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచిత పరీక్షలు చేయిస్తున్నామన్నారు. తలసేమియా, సికిల్‌సెల్, హిమోఫీలియా పేషెంట్లకు అవసరమైన అన్ని రకాల పరీక్షలను డయాగ్నస్టిక్స్ సెంటర్లలో ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ఇంకా ఏవైనా టెస్టులు అవసరమైనా ఉచితంగా చేసేందుకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

### ప్రతి పేషెంట్‌కూ పెన్షన్ అందిస్తాం

నివారించగలిగే వ్యాధులతో ఏ చిన్నారి పుట్టకూడదని, అనారోగ్యం కారణంగా ఏ కుటుంబం పేదరికంలోకి వెళ్లకూడదన్నదే తమ ఆశయమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం, వైద్య నిపుణులు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా పనిచేసి మిషన్ తలసేమియా ఫ్రీ తెలంగాణ లక్ష్యాన్ని సాకారం చేసుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. దేశంలోనే తలసేమియా పేషెంట్లు లేని తొలి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుదామన్నారు. తలసేమియా, సికిల్ సెల్ పేషెంట్లు అందరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.




# వార్డుల విభజన పేరిట రాజ్యాంగ విద్రోహం

- సికింద్రాబాద్ అస్తిత్వాన్ని చెరిపేయడమే రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యం
- ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు ధ్వజం



**హైదరాబాద్, జనవరి 11 (జనంసాక్షి) :** సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో సికింద్రాబాద్‌లోని బాలంరాయ్ లీ ప్యాలెస్‌లో మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు కీలకమైన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. జీహెచ్ఎంసీ వార్డుల విభజన, మున్సిపాలిటీల విలీనం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆత్మపై, రాజ్యాంగంపై దాడి చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు మండిపడ్డారు. ఆదివారం ఆయన విడుదల చేసిన 45 స్లైడ్ల సమగ్ర పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రభుత్వ నిరంకుశ పోకడలను ఆధారాలతో సహా ఎండగట్టారు. వార్డుల విభజన అనేది అత్యంత కీలకమైన రాజ్యాంగ ప్రక్రియ అని, కానీ రేవంత్ ప్రభుత్వం 74వ రాజ్యాంగ సవరణను తుంగలో తొక్కిందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కాదని, ఏఎస్‌సీఐ, సీజీజీ వంటి ప్రైవేట్ సంస్థలకు ఈ బాధ్యతలను అప్పగించడం అంటే ప్రజాస్వామ్యాన్ని అవుట్‌సోర్సింగ్ చేయడమేనని విమర్శించారు. మేఘరాజ్ కొఠారి వర్సెస్ డెలిమిటేషన్ కమిషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను బేఖాతరు చేస్తూ, ప్రజాప్రతినిధులను చీకట్లో ఉంచి ఏకపక్షంగా మ్యాపులు సిద్ధం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# విద్యుత్ వినియోగదారులకు డిప్యూటీ సీఎం భట్టి లేఖలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్రంలోని సుమారు 83 లక్షల మంది విద్యుత్ వినియోగదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలు రాశారు. వాటిని విద్యుత్ అధికారులు స్వయంగా వెళ్లి వినియోగదారులకు అందజేస్తున్నారు. భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు.. విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. అందులో భాగంగా నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు, డిప్యూటీ సీఎం సందేశంతో కూడిన లేఖలను గృహజ్యోతి లబ్ధిదారులు, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు అందజేస్తున్నారు. వినియోగదారుడి పేరు, సర్వీస్ కనెక్షన్ నంబర్‌తో వ్యక్తిగతంగా ప్రస్తావిస్తూ రాసిన ఈ లేఖలను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు స్వయంగా వినియోగదారుల ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 52,82,498 మంది గృహజ్యోతి లబ్ధిదారులు, 30,03,813 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఈ లేఖలు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతర తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

- ప్రపంచానికి జాతరను పరిచయం చేస్తాం
- జాతర కోసం 260 కోట్లు వేచిస్తున్నాం
- 15కల్లా జాతర పనులు పూర్తి
- మేడారం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**ములుగు (జనంసాక్షి) :** సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదు ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జాతర ఏర్పాట్ల పై సమీక్షించి తదుపరి మీడియా తో మాట్లాడారు. ఆతరువాత అమ్మవారులను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 260 కోట్లు ఖర్చు చేస్తుందని ఇందులో జాతర నిర్వహణ కోసం 150 కోట్లు శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను 110 కోట్లు విచ్చిస్తున్నట్టు వివరించారు. నిధుల ఖర్చు చేయాల్సిన పనులు అన్ని విషయాలను మేడారంలో సమీక్షించి ఇక్కడికి ఇక్కడే నిర్ణయాలు చేసినట్టు డిప్యూటీ సీఎం మీడియాకు వివరించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి కాబోతున్నాయని తెలిపారు. ఇప్పటికీ జాతర పనులు సగటున 85శాతం పూర్తి చేశారు, మిగిలిన పనులు 15వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. జాతర సందర్భంగా అవసరమైన నిధులు విడుదల చేశాం, పూర్తి చేసిన పనులకు 24గంటల్లో బిల్లులు మంజూరు చేస్తున్నామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. గతం లో జాతర నిర్వహణకు 75 కోట్లు, 100 కోట్లు ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం 260 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ప్రధానంగా ఆరోగ్య, విద్యుత్ శాఖ అధికారులు జాతర పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని వీరితో పాటు యావత్ శాఖల సిబ్బంది అధికారులు జాతర ను సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు.

# మాంజా వల్ల మరో వ్యక్తి మెడకు గాయం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం మెట్రో స్టేషన్ సమీపంలో మాంజా మరో ప్రమాదానికి కారణమైంది. ద్విచక్రవాహనంపై వెళ్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సాయివర్ధన్ రెడ్డి మెడకు మాంజా తగిలి లోతైన గాయం అయింది. దీన్ని గమనించిన స్థానికులు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మాంజా వల్ల వరుస ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జర్నలిజంలో ఆయన గ్రామీణ లక్ష్మణ్

- లక్ష్మణ్ పేరున గ్రామీణ జర్నలిస్టులకు అవార్డులు
- జర్నలిస్టులతో పోటెత్తిన లక్ష్మణ్ సంస్కరణ సభ








**హైదరాబాద్ (జనంసాక్షి) :** మానవీయ కోణంలో వార్త రచనను కొనసాగించి గుండెలకు హత్తుకునే విధంగా వార్తలను మలచిన జర్నలిస్ట్ లక్ష్మణ్ తెలుగు జర్నలిజంలో చిరస్థాయిగా నిలిచిపోతారని పలువురు పూర్వ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు పేర్కొన్నారు. గ్రామీణ వార్తలకు ప్రాణం పోసిన వ్యక్తిగా తెలుగు పత్రిక రచనలో గ్రామీణ లక్ష్మణ్ గా ఆయన చిరకాలం ఉండిపోతారని తెలిపారు. గ్రామీణ డెస్క్ విలేకరులకు, రిపోర్టర్లకు ప్రతి ఏటా జర్నలిస్టు లక్ష్మణ్ పేరున అవార్డులు ఇవ్వాలని ఆ బాధ్యతను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ తీసుకోవాలని కోరారు. సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్ సంస్కరణ సభ ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సీనియర్ జర్నలిస్టు కె. రామచంద్రమూర్తి మాట్లాడుతూ గ్రామీణ జర్నలిస్టులకు, మఫిసెల్ డెస్క్ జర్నలిస్టులకు ప్రతి ఏడాది లక్ష్మణ్ పేరున అవార్డులు ఇవ్వాలని కోరారు. సహచర మిత్రులు, గ్రామీణ జర్నలిస్టుల సమస్యలకు లక్ష్మణ్ అండగా నిలిచి ఎడిటర్లు యాజమాన్యాలతో మాట్లాడేవారని గుర్తు చేశారు. సీనియర్ జర్నలిస్ట్ సతీష్ చందర్ మాట్లాడుతూ లక్ష్మణుకు మాట భూషణం అని, అని తెలిపారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ అన్యాయాలు జరిగితే తీవ్రంగా నిరసిస్తూ జర్నలిజంలో ఘాటైన బ్యానర్లు పెట్టే వారిని చెప్పారు. కల్లూరి భాస్కరశీ మాట్లాడుతూ ఎంతోమంది జర్నలిస్టుల ఎదుగుదల కు లక్ష్మణ్ వార్తలను తీర్చిదిద్ది జన హృదయాల్లోకి తీసుకుపోయే నేర్పరి అని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు జర్నలిజం చరిత్రలో లక్ష్మణ్ ఒక అధ్యాయం అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ లక్ష్మణ్ మానవీయ కోణంలో వార్తలు రాయడంలో దిట్ట దోహదపడ్డారన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ జర్నలిస్టులకు అండగా నిలబడి వారి కోసం ఎడిటర్లు యాజమాన్యాలతో మాట్లాడగలిగిన ఖ్యాతి లక్ష్మణ్ కె దక్కుతుందన్నారు. ఈ సభలో కేంద్ర సమాచార మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, జర్నలిస్టులు వసంత లక్ష్మి, సురేంద్ర రాజు, పిన్న కృష్ణమూర్తి, సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్ సోదరుడు వేణు, శివాజీ ,అమరయ్య, ధోర్భల శర్మ, కొండయ్య, కే సుబ్రహ్మణ్య శాస్త్రి, కె .రామదాసు, రహిమాన్,, బోడపాటి శ్రీనివాస్, అత్తలూరి అరుణ, సైదా రెడ్డి, గంధం బంగారు, తరనీ, ఎం సాగర్ కుమార్, ప్రొఫెసర్ ఏడుకొండలు ప్రసంగించారు.

# జాతీయ స్థాయిలో పారా త్రోబాల్‌కు ఎంపికైన నెక్కొండ ఆణిముత్యం

- బాల్యం నుంచే పోలియో.. అయినా ఆటల్లో ఆత్మవిశ్వాసపు దూకుడు
- కాలుకు రాడ్లు.. చేతుల్లో మెడల్స్
- వికలాంగుడిగా కాదు.. విజేతగా నిలిచాడు
- పరాజయాన్ని పాదాలకింద తొక్కిన పారా అథ్లెట్
- శ్రీలంకలో పారా త్రోబాల్ పోటీల్లో సిల్వర్ మెడల్
- ఫిబ్రవరి 14 నుండి 18 వరకు ఇండోనేషియా ప్రయాణానికి ఆర్థిక భారం
- దాతల సహాయం కోసం ఎదురుచూపు




**నెక్కొండ, డిసెంబర్ 10 (జనం సాక్షి):** నెక్కొండ మండలం కేంద్రంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన వికలాంగ క్రీడాకారుడు మంకాల రాజశేఖర్ పట్టుదల, ఆత్మవిశ్వాసం, అద్భుతమైన సంకల్పశక్తికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నారు. అనేక అవరోధాలను అధిగమిస్తూ జాతీయ స్థాయిలో పారా త్రోబాల్‌కు ఎంపికై తన గ్రామానికే కాదూ యావత్ తెలంగాణకే గర్వకారణంగా మారారు.

అయితే, భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఇండోనేషియాలో జరగనున్న అంతర్జాతీయ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనాల్సిన ఈ సమయంలో, ఆర్థిక సహాయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ దాతల కోసం ఎదురుచూస్తున్నారు. చదువుతోపాటు ఆటలంటే ప్రాణంగా భావించిన రాజశేఖర్ 2015 నుంచి 2018 వరకు జరిగిన వివిధ వికలాంగుల క్రీడా పోటీల్లో పాల్గొని అనేక పతకాలు సాధించారు. జాతీయ స్థాయిలో ఆడాలన్న కలతో ముందుకు సాగుతున్న సమయంలో, 2019లో జరిగిన భయంకరమైన ట్రాక్టర్ ప్రమాదం అతని జీవితాన్నే తలకిందులు చేసింది. ఇప్పటికే పోలియోతో బాధపడుతున్న అతనికి అదే కాలుకు మళ్లీ తీవ్ర గాయాలు కావడంతో రెండు చోట్ల ఎముకలు విరిగి రాడ్లు వేయాల్సి వచ్చింది. ఇంతటితో నా ఆట ముగిసిందా? అనే ఆవేదన అతని మనసును కలిచివేసింది.కానీ, ఓటమిని ఒప్పుకోని మనసుతో, నొప్పిని దిగమింగుకుంటూ, మళ్లీ తిరిగి లేచాడు. 2023లో తిరిగి మైదానంలో అడుగుపెట్టిన రాజశేఖర్‌కు మొదట్లో పరాజయాలే ఎదురయ్యాయి. అయినా వెనుతిరగలేదు. కఠినమైన సాధనతో, అచంచలమైన ఆత్మవిశ్వాసంతో 2024లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పారా త్రోబాల్ పోటీల్లో పతకాలు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. పడిలేచిన కిరీటంలా అతని ప్రయాణం మారింది.తమిళనాడులో జరిగిన నాలుగో పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్లో అద్భుత ప్రదర్శన చేయడంతో, శ్రీలంకలో జరిగిన సౌత్ ఏషియన్ పారా త్రోబాల్ కప్కు భారత జట్టు తరపున ఎంపికయ్యాడు. అక్కడ కూడా తన సత్తా చాటి, దేశానికి సిల్వర్ మెడల్ సాధించి భారత గౌరవాన్ని పెంచాడు. ఈ విజయాలతో ప్రోత్సాహం పొందిన సెలెక్టర్లు, ఇండోనేషియాలో జరగనున్న అంతర్జాతీయ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు మంకాల రాజశేఖర్‌ను ఎంపిక చేశారు. అయితే, విదేశీ ప్రయాణం, వసతి, శిక్షణ వంటి ఖర్చులకు అవసరమైన నిధులు లేక తీవ్ర ఆర్థిక భారం మోస్తున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, దాతలు ముందుకొచ్చి సహాయం చేస్తే, నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన ఈ ఆణిముత్యం అంతర్జాతీయ వేదికపై భారత జెండాను మరింత ఎత్తుగా ఎగరవేసి, ఎందరో వికలాంగ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తాడని స్థానికులు, క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370